RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 51 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, జూన్, 7, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## బీఆర్ఎస్ అంటే 'దెయ్యాల రాజ్య సమితి'



పార్టీలో దెయ్యాలు చేరారని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు: ముఖ్యమంత్రి

ఆలేరులో రూ.1500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్

**ఆలేరు,జూన్,6, తెలంగాణ పత్రిక :** నన్ను జైలుకు పంపిన వారిని గద్దె దించుతానని శపథం చేశానని, ఆ విధంగా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆలేరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, "నాకు ఇతర కోరికలేమీ లేవు. నన్ను జైలుకు పంపిన వ్యక్తిని పదవి నుంచి తొలగించాలనుకున్నాను. పట్టుదలతో వారిని గద్దె దించడమే కాకుండా, ఆ కుర్చీలో కూడా కూర్చున్నాను. నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నాను. ఇకపై మీ (ప్రజలు) లక్ష్యాలను నెరవేర్చడానికే ఒక సోదరుడిగా కష్టపడతాను. నన్ను జైల్లో పెట్టిన వ్యక్తిని పడగొడతానని జైలు నుంచి బయటకు వచ్చిన రోజే తొడగొట్టి చెప్పాను" అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో పర్యటించి, సుమారు రూ.1500 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణను అభివృద్ధి పథం లో నడిపిస్తున్నామని తెలిపారు. కొండపై భక్తులు స్వేచ్ఛగా నిద్రించేలా, ఆటోలు యథావిధిగా నడిచేలా చర్యలు తీసుకుంటాం. ఆలయ గోపురం నిర్మాణానికి 60 కిలోల బంగారం కేటాయించాలని నిర్ణయించాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను విశ్వవిద్యాలయ స్థాయికి అభివృద్ధి చేస్తాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

## న్యూజిలాండ్‌లో కోవిడ్-19..

ఇతర శ్వాసకోశ వ్యాధులు తీవ్రం



**న్యూఢిల్లీ,జూన్,6:** న్యూజిలాండ్‌లో ప్రస్తుతం కోవిడ్-19 మహమ్మారితో పాటు ఇతర శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు తీవ్ర స్థాయిలో విజృంభిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగినట్లు తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఈ వ్యాధుల వ్యాప్తి ఆందోళనకరంగా మారింది. జాతీయ వైద్య సలహా సేవా సంస్థ 'హెల్త్‌లైన్'కు ఫ్లూ వంటి లక్షణాలతో బాధపడుతున్న వారి నుంచి వస్తున్న ఫోన్ కాల్స్ సంఖ్య పెరిగిందని రేడియో న్యూజిలాండ్ (ఆర్ఎన్ జడ్) వెల్లడించింది. అయితే, గత ఏడాదితో పోలిస్తే ఈ కాల్స్ సంఖ్య కొంత తక్కువగానే ఉందని పేర్కొంది. దేశంలో ఈ ఏడాది అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సున్నాడిగ్రీల కంటే తక్కువకు పడిపోగా, దక్షిణ ద్వీపంలోని కొన్ని ప్రాంతాలు మంచుతో కప్పుకుపోయాయి. దేశంలో అత్యధిక జనసాంద్రత కలిగిన ఆక్లాండ్ ప్రాం తంలో, జూన్ 1తో ముగిసిన వారంలో తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో ఆసుపత్రుల్లో చేరిన వారి సంఖ్య 50 శాతానికి పైగా పెరిగింది.



## జీ-7 సమ్మిట్ కు ప్రధాని మోడీకి ఆహ్వానం..

**న్యూఢిల్లీ,జూన్, 06:**కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జరగనున్న జీ7 సమ్మిట్ కు భారతదేశానికి ఆహ్వానం అందింది. పధాన మంత్రి నరేంద్ర మోడీకి కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సు లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోడీ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు.

## మరో మావోయిస్టు అగ్రనేత మృతి

ఛత్తీస్ గఢ్‌లో మళ్ళీ కాల్పుల మోత...

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు


తెలంగాణ మావోయిస్టు నేత మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్ మృతి - భాస్కర్ తలపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్టు ప్రకటన..



బీజాపూర్: గత కొన్ని రోజులుగా మావోయిస్టులకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల కాలంలో జరిగిన ఎన్ కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు మృతి చెందడం తెలిసిందే. తాజాగా మరో మావోయిస్టు అగ్రనేత హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య తీవ్రస్థాయిలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టుపార్టీకి చెందిన కీలక నేత, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్ (45) మృతి చెందినట్లు అధికారులు ధృవీకరించారు. మృతుడు భాస్కర్ స్వస్థలం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా,బోథ్ మండలం పరిధిలోని పొచరా గ్రామంగా గుర్తించారు. వివరాల్లోకి వెళితే,బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), దళాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి.

## మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై కారులో అగ్నిప్రమాదం

ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు సకాలంలో స్పందించి మంటలార్పిన ఫైర్ సిబ్బంది..



**హైదరాబాద్, జూన్,6,తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై శుక్రవారం సాయంత్రం ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకు న్నారు. అయితే, ఈ ఘటన కారణంగా కేబుల్ బ్రిడ్జి మీదుగా రోడ్డు నెంబర్ 45 వైపు వెళ్లే మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కేబుల్ బ్రిడ్జిపై ప్రయాణిస్తున్న ఒక కారులో శుక్రవారం సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. డ్రైవర్ వెంటనే అప్రమత్తమై కారును నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.అప్పటికే కారు చాలా వరకు కాలిపో యింది. ఈ ఘటన కారణంగాకేబుల్ బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు నెమ్మదించాయి.



## చంపేస్తామంటూ.. ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు బెదిరింపులు..

**న్యూఢిల్లీ,జూన్,06:** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. దాంతో,అధికారులు అప్రమత్తమయ్యారు. ఆమె భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ నగర పోలీసు కంట్రోల్ రూమ్‌కు (పీసీఆర్) గు రువారం రాత్రి ఓఆగంతకుడు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు ఓఅధికారి వెల్లడించారు. ఘజియాబాద్ నగర డిప్యూటీ కమిషనర్ ఆఫ్‌పోలీస్ (సిటీ) తెలి పిన వివరాల ప్రకారం, గురువారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి పీసీఆర్‌కు ఫోన్ చేసి,ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపుతామని బెదిరించాడు. ఆ తర్వాత వెంటనే తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన ఘజియాబాద్ పోలీసులు, తమ అంతరాష్ట్రసమన్వయ విభాగం ద్వారాఢిల్లీ పోలీసులకు సమాచారం అందించారు.

## ఇరిగేషన్ శాఖ అంటే జేబులు నింపు కోవడంకాదు: ఉత్తమ్



**హైదరాబాద్, జూన్,6,తెలంగాణ పత్రిక:** ఇరిగేషన్ శాఖ అంటే జేబులో నింపుకోవడం కాదని, గత ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని, ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టు, డిండి, మూసీ, కృష్ణ లెఫ్ట్ కెనాల్ పనులు అలాగే ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. భూనాదిగాని, పిల్లాయపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలను పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతి రైతు మూసీ సుందరికీకరణకు మద్దతు పలకాలన్నారు.

## ఉత్తమ్ ఏం చెప్పినా అబద్ధమే.. హరీష్ ఆగ్రహం



**హైదరాబాద్, జూన్,6,తెలంగాణ పత్రిక:** రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఆరు గ్యారెం టీలను ప్రభుత్వం మరిచిపోయిం దన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు.

## కేబినెట్ నిర్ణయాల మేరకే నిధులు విడుదల చేశా..

- కాళేశ్వరం కమిషన్ ఎదుట ఈటల



**హైదరాబాద్, జూన్,6,తెలంగాణ పత్రిక:** కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో అవకతవకలపై కాళేశ్వరం కమిషన్ న్యాయ విచారణ ముగిసింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఇవాళ ఉదయం జస్టిస్ పీసీ చంద్రఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. అయితే, విచారణ భాగంగా ఆర్థిక అంశాలపై ఆయనను క్రాస్ ఎగ్జామిన్ చేసినట్లుగా తెలుస్తోంది.

## రాజన్న కొడెలపై రాజకీయం వద్దు: మంత్రి కొండా

**హైదరాబాద్, జూన్,6,తెలంగాణ పత్రిక:** దండుపాళ్యం బ్యాచ్‌లా ఇష్టారీతిలో పదేళ్లు రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుందని, కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుంటే విష పురుగులై అడ్డుపడుతున్నారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బిఆర్ఎస్ నాయకులపై నిప్పులు చెరిగారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి కొండా సురేఖ ఓ ప్రకటన విడుదల చేశారు. రాజన్న కోడెలపై రాజకీయం చేయవద్దని, గడిచిన పదేళ్లలో వేములవాడ ఆలయానికి సంబంధించి ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. ఘటనపై స్పందించి బాధ్యతాయుతంగా చర్యలు తీసుకున్నామని అయినా బురద రాజకీయాలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు దిగజారుతున్నారని ఆమె మండిపడ్డారు.



## పంజాబ్ లో మరోసారి.. ఖలిస్థానీ నినాదాల కలకలం



పంజాబ్‌లో మరోసారి ఖలిస్థానీ నినాదాలు కలకలం రేపాయి. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంలో పాగా వేసిన తీవ్రవాదుల ఏరివేతకు ఉద్దేశించిన ఆపరేషన్ బ్లూస్టార్‌కు నేటితో 41 ఏళ్లు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇదేరోజున జర్నైల్ సింగ్ భింద్రాన్ వాలే చనిపోయాడు. ఈసందర్భంగా అమృత్‌సర్ స్వర్ణదేవాలయంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కొందరు ఖలిస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేయడం కలకలం సృష్టించింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిమ్రన్ సింగ్ ఆయన అనుచరులు, అకాల్ తఖ్త్ మాజీ జతేదార్ జస్బీర్ సింగ్ రోడ్ పాల్గొన్నారు. జస్బీర్ సింగ్ రోడ్ మాట్లాడుతూ.. "ఈ నినాదాలు ఇక్కడే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ఎల్లప్పుడూ వినిపిస్తూనే ఉన్నాయి. ఇందులో కొత్తగా ఏమీ లేదు.

## ఫిజియోథెరపీ పేరుతో ఇంట్లోకి చొరబడి.. వృద్ధ దంపతుల దారుణ హత్య

గొంతు కోసి, కత్తితో పొడిచి కిరాతకంగా హతమార్చిన వైనం


40 రోజుల క్రితమే కొత్త ఇంట్లోకి మారిన దంపతులు

దోపిడీ లేదా ఆస్తి తగాదాల కోణంలో పోలీసుల దర్యాప్తు

నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు



**హైదరాబాద్, జూన్,6,తెలంగాణ పత్రిక:** మానవత్వం మంటగలిసిపోతున్న ఘటనలకు హైదరాబాద్ నగరం మరోసారి సాక్ష్యంగా నిలిచింది. ఫిజియోథెరపీ పేరుతో ఇంట్లోకి చొరబడిన దుండగులు, వృద్ధ దంపతులను అత్యంత కిరాతకంగా గొంతు కోసి హతమార్చిన ఉదంతం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం సృష్టించింది. జనచైతన్య కాలనీ ఫేజ్-2లో శుక్రవారం ఉదయం వెలుగుచూసిన ఈ దారుణం, నగరవాసులను ఉలిక్కిపడేలా చేసింది. కేవలం 40 రోజుల క్రితమే కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన ఆ విశ్రాంత దంపతులకు ఇంతలోనే ఘోరం జరగడం స్థానికంగా విషాదాన్ని నింపింది. రాజేంద్రనగర్ జనచైతన్య కాలనీ ఫేజ్-2లో నివాసముంటున్న షేక్ అబ్దుల్లా (70), ఆయన సతీమణి రిజ్వానా (65) దారుణ హత్యకు గురయ్యారు.



## దేశంలో కొత్తగా మరో 500 కేసులు..!

**న్యూఢిల్లీ,జూన్,6:** దేశంలో కరోనా కేసులు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. గడిచిన 24గంటల్లో దాదాపు 500 కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. దీంతో, యాక్టివ్ కేసుల సంఖ్య 5 వేలకు పైగా పెరిగినట్లయ్యి ంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ డేటా ప్రకారం.. జూన్ 6న ఉదయం 8 గంటల వరకు దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 5,364లకు చేరింది.

# ప్రభుత్వ ఆసుపత్రులలోనే సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిబీ రాహుల్



చర్ల జూన్ 06 (తెలంగాణ పత్రిక) పీ హెచ్ సీల పరిధిలో పనిచేసే సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమన్వయంతో ఉంటూ పి హెచ్ సి కి వచ్చే గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోనే సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. ఆశా డే సందర్భంగా చర్ల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో శుక్రవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం మార్పుల వలన సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, అందుకు హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు కోఆర్డినేషన్తో వారి పరిధిలోని గ్రామాలలోని ఆదివాసి గిరిజన గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని వెంటనే పీహెచ్సీలకు తీసుకువచ్చి వైద్య పరీక్షలు చేస్తుండాలని, పొరపాటున కూడా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే విధంగా డాక్టర్లు వైద్య సిబ్బంది ఎవరు వారిని ప్రోత్సహించకూడదని, తప్పనిసరిగా పీహెచ్సీలోనే నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలన్నారు. సబ్ సెంటర్లలో నెలలు నిండిన గర్భిణీ స్త్రీల వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. మీరు తిరిగే గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా గిరిజనులకు అవగాహన కల్పించాలని, రోడ్లపై చెత్తా, చెదారం, డ్రైనేజీలలో మురికి నీరు ఉండకుండా చూసే విధంగా గిరిజనులకు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునేలా ఇంటింటికి తిరిగి తెలియజేయాలన్నారు. చెత్తాచెదారం, మురికి నీరు పేరుకుపోవడం వలన దోమలు ప్రబలి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందని, ఎప్పటికప్పుడు గిరిజన కుటుంబాలకు జాగ్రత్తలు చెప్పుతూ ఉండాలన్నారు. పీ హెచ్ సీ లలో అన్ని రకాల జబ్బులకు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, పనిచేసే డాక్టర్లు సిబ్బంది అందరూ స్థానికంగా ఉంటూ గిరిజనులకు ఎల్లవేళలా సేవలు అందిస్తూ ఉండాలన్నారు. అనంతరం పీ హెచ్ సీలోని రికార్డులను పరిశీలించి ఓపి రిజిస్టర్ నుండి మందుల స్టాక్, గర్భిణీ స్త్రీల నమోదు, రక్త పరీక్షల నమోదు, పీహెచ్చి లో జరిగే అన్ని రకాల టెస్టులకు సంబంధించిన అంశాలు రిజిస్టరులో తప్పనిసరిగా నమోదు చేయాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీ ఎం హెచ్ వో డాక్టర్ చైతన్య, డాక్టర్లు హారిక, స్పందన, సచిన్ సూపర్వైజర్లు ప్రసాద్, దుర్గ ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల కలలను సహకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి....



వీణవంక ప్రతినిధి, జూన్ 6( తెలంగాణ పత్రిక) వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ... పేదల కలలను సహకారం చేస్తూ పేద ప్రజలకు ఇండ్లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేదల పక్షాన ఉంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ప్రజా ప్రభుత్వం అంటే ఎలా ఉంటుందో ప్రజలకు తెలిసే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఏ ఒక్కనాడు,ఒక రేషన్ కార్డు గాని ఇల్లు లేని నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసిన దాఖలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తానని మాట ఇచ్చిన విధంగానే ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నిజం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు పెద్దపీట వేస్తా అని ఏ విధంగా అయితే మాట ఇచ్చారో ఆ విధంగానే అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చి మాట ఇచ్చిన విధంగానే ప్రతి రంగంలో మహిళలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని వారికి ప్రజలే బుద్ధి చెప్తారని భగవాన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజయ్య, గాజుల సమ్మయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేవునికి సేవ చేయడంలో మనసుకు ప్రశాంతత

### టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



సదాశివపేట, జూన్ 6, (తెలంగాణ పత్రిక) సదాశివపేట లోని లోపలి కోట హనుమాన్ మందిరం నూతన అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ మరియు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ%శీ%లో భాగంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ దేవునికి సేవ చేయడంలో మనసుకే ప్రశాంతత కలిగిస్తుందన్నారు. దైవ సేవ చేయాలంటే కూడా అదృష్టం ఉండాలన్నారు. ఆలయాభివృద్ధికై తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ దేవునికి సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నా అని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసమై టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆమెను కోరారు. అంతకుముందు నిర్మల రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎండోమెంట్ ఆఫీసర్ రంగారావు, శివ రుద్రప్ప ఆధ్వర్యంలో అధ్యక్షుడు మరియు కమిటీ మెంబర్స్ పోల నిర్మల మనోహర్, గాజుల అశోక్, జయరాం మనోహర్, బాలరాజు, పోల సంగమేశ్వర్ లకు ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సిద్ధన్న, మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, నాగరాజు గౌడ్, గుండు రవి, అరుణ్ కుమార్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, లోపలి కోట పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు చిరు,కోడూరు శరత్, వీరన్న, శంకర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, బిట్ల ప్రేమ్ కుమార్, సత్యనారాయణ,లడ్డు, తుకారం, లోపలి కోట వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే బడిబాట లక్ష్యం



మెదక్ జిల్లా చేగుంట మండలం జూన్ 6 (తెలంగాణ పత్రిక):చేగుంటమండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలసి ఈ సందర్భంగా నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమనే విద్యార్థుల సంఖ్య పెంపే లక్షంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించేవిధంగా కృషి చేస్తున్నామన్నారు ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాల గురించి పాఠశా ల మౌలిక వసతు లు విద్యార్థిని విద్యార్థులకు యూని ఫామ్స్ టెక్స్ట్ అండ్ నోటుబుక్కు అందించుట కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగు పరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని విద్యార్థిని తల్లిదండ్రులకు అవగాహన కనిపించడం జరిగిందన్నారు గ్రామ సభలో సూచనలు వాటిని పరిష్కరించడానికి ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలని దీని విద్య యొక్క ప్రాముఖ్యతను పెంచడం లక్ష్యంగా ముందుకు పోతున్నాము అన్నారు ఇట్టి ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ కార్యదర్శి అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సైనికులకు మద్దతుగా క్రికెట్ పోటీలు

### - జవాన్ కప్ క్రికెట్ టోర్నీ ఏర్పాటు అభినందనీయం - జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు,ఇమంది ఉదయ్ కుమార్, వేల్పుల సుధాకర్



కొత్తగూడెం ఆర్ సి జూన్ 6 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. క్రీడాస్ఫూర్తితో భారత జవాన్లకు సంఘీభావం తెలిపిన మీడియా లెవెన్ జట్టు,ఇండియన్ ఆర్మీకి మద్దతుగా క్రీడాస్ఫూర్తితో సంఘీభావం తెలిపేందుకు జవాన్ కప్ ఏర్పాటు చేయడం అభినందనీయమని టి.యూ డబ్ల్యూ.జే ( ఐ.జే.యూ ) యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం నుండి నాలుగు రోజులపాటు ప్రకాశం స్టేడియంలో మీడియా లెవెన్ జట్టు ఆధ్వర్యంలో నిర్వహించే జవాన్ క్రికెట్ టోర్నీలో పాల్గొని మీడియా లెవెన్ జట్టు సభ్యులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనకోసం , రేపటి తరాల మన భవిష్యత్తు కోసం వారి ప్రాణాలు లెక్కచేయకుండా మన భారతదేశాన్ని కాపలా కాస్తూ విధులు నిర్వహిస్తున్న భారత జవాన్లకు పాదాభివందనాలని అన్నారు. జమ్మూకాశ్మీర్ పహల్గామ్ లోని పర్యాటకుల పై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడులకు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో మన సైన్యం పాకిస్తాన్ ను కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయం సాధించిన సందర్భంగా భారత జవాన్లకు మద్దతుగా కొత్తగూడెం మీడియా లెవెన్ జట్టు క్రీడాస్ఫూర్తితో సంఘీభావం ప్రకటించడం అభినందనీయమన్నారు. భారత జవాన్లను గుర్తు చేస్తూ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీలో గెలుపొందిన ప్రైజ్ మనీ సైతం జవాన్లకు అంకితం చేయాలన్న ఆలోచన చాలా మంచిదన్నారు. ఇదేవిధంగా మన ఇండియన్ క్రికెట్ లీగ్ ఐ.పి.ఎల్ కూడా ఇండియన్ ఆర్మీ కి అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరారు. అదేవిధంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. ముందుగా పహల్గామ్ లో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు. మీడియా 11 జట్టు ఆధ్వర్యంలో భారత జవాన్ల కు మద్దతుగా సహాయ నిధిని ఏర్పాటు చేసిన క్రమంలో సహాయ నిధిని ప్రారంభించారు.

# ఫిట్ నెస్ లేని వాహనాలను సిజ్ చేస్తాం

### - జగిత్యాల డీటీఓ భద్రు నాయక్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 6:డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడితే చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా రవాణా శాఖాధికారి భద్రు నాయక్ అన్నారు.శుక్రవారం డీటీఓ భద్రునాయక్ విలేకరులతో మాట్లాడుతూ మరో వారం రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రయివేట్ స్కూల్ బస్సుల ఫిట్ నెస్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు.పాఠశాలలు ప్రారంభం కాకముందే గడువులోగా ప్రయివేట్ పాఠశాలల బస్సులను విధిగా ఫిట్ నెస్ చేయించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. నేటి వరకు ఇంకా 170 బస్సులు ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోవాల్సి ఉందన్నారు. ఫిట్ నెస్ ఉంటేనే బస్సులను రోడ్లపై తిప్పాలని లేనట్లయితే వాటిని సీజ్ చేస్తామని డీటీఓ హెచ్చరించారు. 15 ఏళ్ళు దాటినా బస్సులకు ఫిట్ నెస్ నిరాకరిస్తున్నామని భద్రు నాయక్ తెలిపారు.ప్రతి స్కూల్ బస్సుల్లో అటెండర్ తప్పనిసరని పేర్కొన్నారు.స్కూల్ బస్సులు రూట్లలోకి వెళ్తే డ్రైవర్ కేవలం డ్రైవింగ్ మాత్రమే చేయాలనీ పేరెంట్స్ కు స్కూల్ సమాచారం బస్సు అటెండరే మాట్లాడాలని,పిల్లల విషయంలో బాధ్యత అటెండర్ దే అని స్పష్టం చేశారు.డ్రైవర్లు ప్రతి ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని, వాహనం నడిపేటప్పుడు డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడకూడదని,ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్ ప్రతి స్కూల్ బస్సులో ఉండాలని డీటీఓ సూచించారు.డ్రైవర్ల వయస్సు 60 ఏళ్ల లోపు ఉండి,హెవీ వాహన లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు ఫుట్ బోర్డుకు హ్యాండ్ రేయిలింగ్ ఉండాలన్నారు నిబంధనలు అతిక్రమించిన వాహనాలపై కొరడా ఝులిపిస్తామని భద్రునాయక్ హెచ్చరించారు.త్వరలో పేరెంట్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు, సూచనలు చేస్తామని డీటీఓ తెలిపారు.

# రైతుల సమస్యలను పరిష్కరించండి..!

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 6 (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో నెలకొన్న రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని బిజెపి ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ చిన్నమలై అంజి రెడ్డి ప్రభుత్వ కార్యక్రమానికి హాజరై, రైతుల సమస్యలను పరిష్కరించాలని, మంత్రి కి వినతిపత్రం అందజేశారు రుణామాఫీ, రైతు భరోసా పూర్తి స్థాయిలో రైతులకు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ను ఎమ్మెల్సీ అంజిరెడ్డి సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ 11 సంవత్సారాల సుపరిపాలన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోల్లపెల్లి వీరాచారి, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, పట్టణ అధికార ప్రతినిధి నారోజు నరేష్, అక్కన్నపేట మండల కార్యదర్శి బానోతు అనిల్ నాయక్, నాయకులు న్యాలం సందీప్, అశాడపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎస్సీ వర్గీకరణ తోనే అమలుపరచాలి

### - సుజాతనగర్ ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతి పత్రాలు అందజేసిన- మాదిగ ఐక్యవేదిక నాయకులు. వేల్పుల భాస్కర్ మాదిగ



కొత్తగూడెం ఆర్ సి జూన్ 6 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సుజాతనగర్ మండల ఎమ్మార్వో గా నూతన బాధ్యతలు చేపట్టిన కృష్ణ ప్రసాద్ ను మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల నాయకులు శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు, పూల బొకే అందించి శాలువాతో స్వాగత శుభాకాంక్షలు తెలిపారు ,మండలంలో రెవిన్యూ విషయమై రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లారు, ఎంపీడీవో ఆఫీస్ ఇంచార్జ్ శ్రీనివాస్ కు పలు సమస్యల వినతి పత్రం అందజేశారు ,ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, కార్పొరేషన్ రుణాలు ఎస్సీ వర్గీకరణ తో మంజూరు చేయాలని అందులో వికలాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేయాలని, అలాగే సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, బస్ షెల్టర్ లేక ప్రయాణికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, సెంటర్లో బస్టాండ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, ఈ సందర్భంగా నాయకులు స్పందిస్తూ ఇదివరకే టాయిలెట్స్ బస్టాండ్ సమస్య విషయమై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, మంజూరు అయ్యాయని కట్టిస్తామని అంటున్నారే తప్ప ఆచరణలో అది కనిపించటం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేకపోతే మండల కేంద్రంలో దీక్షలు చేపడతామని ఐక్యవేదిక నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, ఉపాధ్యక్షులు అంకి శెట్టి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు, సహాయ కార్యదర్శి తడిక మల్ల దిలీప్, ప్రత్యేక ఆహ్వానితులు మంద రాజు, మురిపిటి నాగేష్ ,గుండేటి రాములు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న,,కత్తి కృష్ణ ,మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు, గార్ల రవి ,మురిపిటి నాగయ్య, కొండ్రు ప్రవీణ్ ,గంగపురి వెంకటేశ్వర్లు, కాకటి రాము, దంసలపూడి పవన్ ,తగరం రమేష్ దితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం



మందమర్రి టౌన్ జూన్0 6 (తెలంగాణ పత్రిక)మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ సింగరేణి ఏరియాలోని ఏరియా ఆసుపత్రులలో మరియు కొన్ని డిస్పెన్సరీలలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ప్రతి నెల ఇచ్చే బీపీ ,షుగర్ ,గుండె మరియు లివర్ తదితర వ్యాధులకు సంబంధించి మందులను సకాలంలో ఆసుపత్రి సిబ్బంది ఇయ్యాక పోవడం మూలాన సింగరేణి విశ్రాంత కార్మికులు చాన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అతి తక్కువ పెన్షన్ పొందుతున్న వారు ప్రతి నెల బయట మెడికల్ షాపులలో వందలాది రూపాయలు ఖర్చు చేసి మందులు కొనలేక చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. ఇకనైనా గౌరవ సింగరేణి సీ అండ్ ఎండీ మరియు సింగరేణి సీఎంఓ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఆసుపత్రిలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం కోరుతున్నది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, నాయకులు పి.రాంరెడ్డి, అడిచర్ల రాజేశం,చారి ,పర్వతాల యాదవ్ ,రామస్వామి ,తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## విద్వేష రాజకీయాలకు 'నో' చెబుదాం!

ప్రస్తుతం మధ్యప్రదేశ్ బిజెపి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా క్యాబినెట్ హెూదాలో ఉన్న సీనియర్ బిజెపి నాయకుడు విజరు షా మీడియాలో పతాక శీర్షికలకెక్కారు. అదేదో గొప్ప పని చేసినందుకు కాదు, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న కల్నల్ సోఫియా ఖురేషీ గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు. ఆ వ్యాఖ్యలపై దేశమంతటా దుమారం రేగింది. విజరుషా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేసి అతడిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ కూడా వచ్చింది. చివరికి హైకోర్టు, సుప్రీం కోర్టు కూడా స్పందించాయి. కాని బిజెపి ప్రభుత్వం మాత్రం విజరుషాను వెనకేసుకొస్తూనే వుంది. అంటే రాజ్యాంగ వ్యవస్థల్ని సైతం ధిక్కరించి తమ విద్వేష రాజకీయాలను ప్రచారం చేయడానికి తయారౌతున్నారు! రాజ్యాంగ బద్ధంగా నిర్వహించవలసిన పదవుల్ని సైతం దుర్వినియోగ పరుస్తున్నారు. ఈ విజరు షా ఈ విధంగా అసభ్యకర, విద్వేషపూరిత వ్యాఖ్యలు బహిరంగంగా చేయడం ఇదేమీ మొదటిసారి కాదు. బహుశా పత్రికల్లో తన పేరు రావాలంటే ఇటువంటి అసహ్యకరమైన పనులను మళ్ళీ మళ్ళీ చేయడమే మార్గం అని అతగాడు భావిస్తున్నట్టుంది. దాదాపు పదేళ్ళ క్రితం, విజరు షా రాష్ట్ర మంత్రివర్గంలో సభ్యుడుగా ఉన్నాడు. అప్పటి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భార్యపై ఒక బహిరంగ వేదిక పైనుండి అతడి సమక్షం లోనే అసభ్యకరంగా వ్యాఖ్యలు చేశాడీ విజరు షా. దానిని ప్రజానీకం తీవ్రంగా విమర్శించింది. ఆ తర్వాత తాను అలాంటి వ్యాఖ్య చేసినందుకు "పది సార్లు" క్షమాపణ కోరినట్టు విజరు షా ప్రకటించుకున్నారు. చివరికి అతడు మంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఐతే నాలుగు నెలలు తిరగకుండానే అతడిని మళ్ళీ క్యాబినెట్ మంత్రిగా నియమించారు! 2020లో విజరు షా అటవీశాఖ మంత్రిగా ఉన్నప్పుడు "షేరిని" అనే హిందీ సినిమా చిత్రీకరణ బాల్‌ఘాట్ వద్ద జరుగుతున్నప్పుడు అందులో నటిస్తున్న విద్యా బాలన్‌ను డిన్నర్‌కు ఆహ్వానించాడు. ఆమె ఆ ఆహ్వానాన్ని తిరస్కరించింది. దాంతో ఆ సినిమా షూటింగ్ ని ఆపేయించాడీ షా. ఇంకొక సందర్భంలో రాట్లం అనే ఊరులో ఒక స్కూలులో జరుగుతున్న కార్యక్రమానికి ఇతడిని ముఖ్య అతిథిగా పిలిచారు. ఆ కార్యక్రమంలో ఆడపిల్లలకు టి-షర్ట్‌లను పంపిణీ చేస్తున్నారు. ఆ సందర్భంలో షా చాలా అనుచితమైన రీతిలో "వాళ్ళకి రెండేసి టి-షర్టులివ్వండి. వాళ్ళు లోదుస్తులేం వేసుకుంటారో ఎవరికి తెలుసు?" అంటూ వ్యాఖ్యానించాడు! అతడి అసభ్యకర వ్యాఖ్యలను చివరికి స్కూలు పిల్లలు కూడా లక్ష్యం అయ్యారు. 2018లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ఏవో నాలుగు మంచి మాటలు చెప్పి పోకుండా, "ఇప్పుడు గనుక మీరు చప్పట్లు కొట్టకపోతే వచ్చే జన్మలో మీరు ఇంటింటికీ చప్పట్లు కొట్టుకుంటూ తిరిగే వారిగా పుడతారు" అంటూ మాట్లాడారు. ఉపాధ్యాయులను అవమానపరచడమే కాదు, ట్రాన్స్‌జెండర్లను కూడా అవహేళన చేసే విధంగా మాట్లాడారు. 2022లో ఒక ఉపన్యాసంలో రాహుల్ గాంధీ గురించి ప్రస్తావిస్తూ అతడు బ్రహ్మచారిగా ఉండడానికి కారణం అతడికి 'మగతనం' లేకపోవడమే అంటూ చాలా నీచంగా మాట్లాడాడు. ఇప్పుడు తాజాగా కల్నల్ ఖురేషీ గురించి మాట్లాడుతూ ఆమె పాకిస్తాన్‌లో ప్రవేశించి ఉగ్రవాదులను "బట్టలూడదీసి నిలబెట్టిందంటూ" మాట్లాడాడు. అతగాడి వ్యాఖ్యల్లో అంతర్లీనంగా పదే పదే వ్యక్తమైన 'సెక్సిస్ట్' ధోరణి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఐనప్పటికీ, అతడితోపాటు ఆ బహిరంగ వేదికపై ఉన్న బిజెపి ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి ఉషా ఠాకూర్‌కు మాత్రం అతడి మాటల్లో అభ్యంతరకరమైనవేవీ తోచినట్టు లేదు. ఆమె ఆ వ్యాఖ్యలకు స్టేజి పైనే పగలబడి నవ్వారు. ఇంతవరకూ పేర్కొన్న సందర్భాలను చూస్తే వాటిలో మదం, విద్వేషం, అధికార దుర్వినియోగం వ్యక్తం అవుతున్నాయి. ఇదొక ఆందోళనకరమైన ధోరణి. పదే పదే విజరు షా ఈ విధంగా వ్యవహరించడం, అతడి సిగ్గుమాలిన ధోరణిని అతడి పార్టీ ప్రశ్నించకపోవడం దీర్ఘ కాలంగా కొనసాగుతోంది. ఆర్మీ ఆఫీసర్‌పై చేసిన వ్యాఖ్యలను తప్పకుండా అందరూ ఖండించి తీరాల్సిందే. కాని అంతటితోటే ఆగిపోతే మనకు బిజెపిలో లోతుగా వేళ్ళూనుకుని వున్న మనువాద, మహిళా-వ్యతిరేక ధోరణి కనిపించదు. విజరు షా ఒక్కడిలోనే ఈ ధోరణి కనిపిస్తోందనుకోకూడదు. అతడు బిజెపి వాస్తవ స్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. అందుకే ఒక్క ఉమాభారతి తప్ప బిజెపి లోని ఏ ఇతర మహిళా నేతా అతడి వ్యాఖ్యలను ఖండించలేదు. నిజానికి ఉషా ఠాకూర్‌తో సహా చాలా మంది మహిళా నేతలు, మంత్రులు విజరు షా ను సమర్థిస్తూ మాట్లాడారు. వారికెవరికీ అతడి వ్యాఖ్యలు అభ్యంతరకరంగా తోచలేదట! ఉమా భారతి కూడా సాటి మహిళ అయిన సోఫియా ఖురేషీపై వ్యాఖ్యానించినందుకు ఖండించలేదు. సైన్యం గురించి అలా వ్యాఖ్యానించడం తప్పు అని ఆమె భావించారు. ఆమెకున్న అతి జాతీయవాద ధోరణి ప్రకారం సైన్యం అన్ని ఇతర వ్యవస్థలకూ అతీతం. కనుక అటువంటి సైన్యం గురించి తప్పుగా, అవహేళనగా మాట్లాడడం అంటే దేశద్రోహం అవుతుంది. అందుకోసం ఆమె విజరు షా ను ఖండించవలసి వచ్చింది. మానభంగం కేసులో శిక్ష పడిన నేరస్తుడు ఆశారాం బాపు ను వెనకేసుకు వచ్చినవారిలో మొదటి వ్యక్తి ఉమాభారతి అన్న వాస్తవాన్ని మనం మరిచిపోకూడదు. మధ్యప్రదేశ్ బిజెపి శాఖలో మహిళల పరిస్థితి ఏమిటి? సాత్నా జిల్లా బిజెపి అధ్యక్షుడు తనకు అసభ్యకరంగా మెసేజ్‌లు పంపుతున్నాడంటూ ఒక మహిళా నేత ఆరోపించారు. పార్టీ ఆఫీసులో అడుగు పెట్టాలంటేనే భయంగా ఉందంటూ ఆమె వాపోయారు. సింగ్రౌలీ జిల్లా బిజెపి అధ్యక్షుడు బార్ డాన్సర్లతో అసభ్యకర నృత్యాలు చేస్తున్న వీడియో వైరల్ అయ్యింది. మోహన్ యాదవ్ ముఖ్యమంత్రి అయిన కొద్ది రోజుల్లోనే అతడు తన ఎదురుగా ఉన్న వ్యక్తి తల్లినీ, అక్కచెల్లెళ్ళనీ ఉద్దేశించి బూతులు తిడుతున్న వీడియో ఒకటి, కాంగ్రెస్ వర్కర్ల చేత "ఆంబోతు పాలు" (ఆవు పాలు కాదు సుమా) తాగిస్తానంటూ సవాలు చేసిన వీడియో మరొకటి వెలుగులోకి వచ్చాయి. ఇదీ బిజెపి సంస్కృతి. తమది సాంస్కృతిక సంస్థ అని ప్రకటించుకునే ఆరెస్సెస్ నుంచి ఎటువంటి సంస్కృతి పుట్టుకొస్తోందో దీనిని బట్టితేటతెల్లం ఔతోంది. అందుకే ప్రధానమంత్రితో సహా ఏ బిజెపి నాయకులూ విజరు షా వ్యాఖ్యలను ఖండించలేదు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి గాని, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడికి గాని ఆ వ్యాఖ్యల్లో అభ్యంతరకరమైనవేవీ కనిపించనేలేదు. ఆ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోనేలేదు. "మురికి గుంటల్లో దొర్లేవాడు" అంటూ హైకోర్టు అతడి గురించి అన్నది. అంతేకాక అటువంటి వ్యక్తులు సైన్యానికే గాక దేశ ఐక్యతకు, మత సామరస్యానికి ప్రమాదకారులు అని కూడా అన్నది. అతడిపై దేశద్రోహ నేరం కింద చార్జిషీటు దాఖలు చేయమని పోలీసులను ఆదేశించింది. అది కూడా నాలుగు గంటల్లోపుగా అది జరగాలని ఆ న్యాయమూర్తి ఆదేశించారు. చెప్పిన గడువు లోగా ఎఫ్ఐఆర్ దాఖలు కాకుంటే డిజిపి కోర్టు ధిక్కరణకు పాల్పడినట్టు పరిగణిస్తామని కూడా హెచ్చరించారు. అయినా సరే రాత్రి 11 గంటల తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదైంది. తీరా ఆ ఎఫ్ఐఆర్ లో ఎక్కడా వాస్తవ సంఘటనను పేర్కొననే లేదు. పైగా విజరు షా పేరు వచ్చిన ప్రతీసారీ దానికి ముందు శ్రీ అని చాలా గౌరవంగా సంబోధించారు. ఈ వైఖరి పట్ల కోర్టు తీవ్రంగా స్పందించింది.

# ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి

## బక్రీద్ పర్వదినాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 6)బక్రీద్ పండుగ పర్వదినాలను కులమతాలకు అతితంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ,విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘనటలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు, పోలీసుల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థను అప్రమత్తం చేశామని,అదేవిధంగా మసీదు, దేవాలయం,చర్చి ల వద్ద సీసీ కెమెరాలు పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పశువులు అక్రమ రవాణా నివారించడానికి, చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్ట్ పాయింట్స్ లు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగా దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు వుంటాయని అన్నారు. మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, తదితర సామజిక మాధ్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100ను, స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి హింసకు తావులేకుండా పోలీసు అధికారులు తీసుకునే చర్యలకు పూర్తి సహాయ సహకారం అందిస్తారని అకాంక్షించారు. ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోడ్ల మీద





ట్రాఫిక్ జామ్ లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# కంప్యూటర్ లేక చింతన పడుతున్న ప్రభుత్వ ఉద్యోగులు- పరిష్కారం కానీ ప్రజా సమస్యలు

### గోరు బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు. బానోతు దుర్గాప్రసాద్



కొత్తగూడెం ఆర్ సి జూన్ 6 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలో ఉన్నటువంటి తాసిల్దార్ ఆఫీస్ లో కంప్యూటర్ లేక చింతన పడుతున్న ఉద్యోగులు ఉద్యోగుల కొరతతో పేద ప్రజలు సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వస్తున్నారు ఈ సమస్య పరిష్కరించకుంటే పేద ప్రజలు వారి సమస్యలు పరిష్కారం కాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వస్తారు అదేవిధంగా మండలంలో అభివృద్ధి కూడా చాలావరకు ఆగిపోయినట్టేనని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ అన్నారు,మండల వ్యాప్తంగా మారుమూల గ్రామాల్లో నివసించే గిరిజన గిరిజనేతర ప్రజలు వారి ఇన్కమ్ సర్టిఫికెట్ కోసం, క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం, ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం, భూ సమస్యల కోసం, రేషన్ కార్డు సమస్యల కోసం, తదితర సంబంధిత సమస్యల కోసం చెప్పులు అరిగేలాగా తహసిల్దార్ ఆఫీస్ చుట్టూ తిరిగిన సరైన స్టాఫ్ లేరు అనే సమాధానమే తప్ప సమస్యకు పరిష్కారం చూపనటువంటి పరిస్థితులు జూలూరుపాడు తాసిల్దార్ కార్యాలయంలో కనబడుతున్నాయని ఆయన అన్నారు,కనుక తక్షణమే ఖాళీగా ఉన్నటువంటి, డిప్యూటీ, తాసిల్దార్, ఆర్ఐ టు, సర్వేర్ టు, రికార్డ్ అసిస్టెంట్, టైపిస్ట్, అదేవిధంగా ఆఫీసులో లేనటువంటి కంప్యూటర్లను సంబంధిత అధికారులను తక్షణమే నియమించి మండల వ్యాప్తంగా ఉన్న పేద ప్రజల సమస్యలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ - మాజీ ఎంపీ నామ




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 6):ఖమ్మం: భక్తి భావం, త్యాగం, సహనం వంటి మానవ విలువలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ ప్రజల్లో దయ, కరుణ, సేవా గుణాలను పెంపొందించాలని సందేశం ఇస్తుందన్నారు. ఈ పర్వదినం మానవత్వం, సమానత్వం, దాతృత్వం వంటి విశిష్టతలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిర్వర్తించాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బక్రీద్ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సమాజంలో శాంతి, సేవాభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని నామ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మోడీ ప్రభుత్వం

### - ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోదీ ప్రభుత్వం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది - బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్

గజ్వేల్ టౌన్, జూన్ 7,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అధ్యక్షతన బిజెపి పట్టణ పదాధికారుల సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ పదకొండు సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృడ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలను గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది అని, దానికి అనుగుణంగా మున్సిపల్ లో ప్రతి బూతు స్థాయి వరకు మోడీ కార్యక్రమాలను పథకాలను తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్ధవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. వికసిద్భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు. ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది అని, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం గౌరవ ప్రధానమంత్రి అభినందనలు తెలుపుతుంది అని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సీందూర్ చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశం చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు. ఆపరేషన్ సిందూర్లో మన బలగాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం, మన బలగాలు సరిహద్దు



అవతల ఉన్న ఉగ్రవాద శిబిరాలను అత్యంత ఖచ్చితత్వంతో ధ్వంసం చేయడం అద్భుతం, ఉగ్రవాదంపై పోరుకు ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త ఒరవడిని సృష్టించింది అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి , పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, మోదీ పదకొండు సంవత్సరాల పాలన అభివృద్ధి కార్యక్రమల కన్వీనర్ మంద వెంకటేష్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మైస విజయ్, వడ్డేపల్లి ప్రసాద్, చేన్నోజి నీరజ, బిజెపి పట్టణ కార్యదర్శి చిక్కుడు ప్రసాద్ ముదిరాజ్, పంజాల శివకుమార్ గౌడ్, బిజెపి పట్టణ కోశాధికారి లింగంపల్లి హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఈ డి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజన్న బదిలీ



మందమర్రి టౌన్ జూన్0 6 (తెలంగాణ పత్రిక)మందమర్రి ఏరియా జిఎం కార్యాలయం నుండి శ్రీరాంపూర్ జిఎం కార్యాలయం కు ఒదిలి పై వెళ్తున్న ఐ ఈ డి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజన్న ని టీబీజీకేస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ యూనియన్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు ఓ.రాజేశేఖర్, సిహెచ్, వెంకటరమణ, ఏరియా నాయకులు, కొండల్ రావు, కుడాల తిరుపతి, భూపెల్లి కనకయ్య, బైరి శంకర్,వై శ్రీనివాస్, పెద్దపల్లి రాజయ్య పాల్గొన్నారులి

# అసలైన సిసలైన అర్హులకు అన్యాయం

### - ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన బిఆర్ఎస్ నాయకులు.-అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాస్ మంజూరు చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..



చిగురుమామిడి,జూన్ 6(తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పట్టాల విషయంలో కొంతమంది నాయకులు, అధికారులతో కుమ్మక్కయ్యి పేదల జీవితాలతో ఆడుకుంటున్నారని చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యాయ్యి స్థానిక ఎంపిడివో కార్యాలయానికి ముట్టడించారు. అనంతరం కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజయ్య తో కలిసి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు కాకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం,దానికి అధికారులు వంత పాడడం సరియైన పద్ధతి కాదని అన్నారు. ఎంతో పారదర్శకంగా ఎంపిక చేయాల్సిన అధికారులే ఇలా కాంగ్రెస్ నాయకుల మాటలు విని తప్పిదాలు చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. అలాగే రాజీవ్ యువ వికాస్ విషయం లో కూడా చాలా తప్పిదాలు చేశారు అన్నారు. ఇప్పటికైనా అనర్హులుగా ఉన్నటివంటి వాళ్ళని గుర్తించి నిజమైన అర్హులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులని అధికారులని ఎక్కడిక్కడ ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య,మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి,వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షులు జక్కుల రవీందర్,సర్పంచ్లు సన్నీళ్ల వెంకటేశం,బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్,ఎంపిటిసి ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం,గ్రామశాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి,గీట్ల తిరుపతి రెడ్డి,బుర్ర తిరుపతి, తోడేటి శ్రీనివాస్,కత్తుల రమేష్,నాగెల్లి రాజిరెడ్డి, రావుల ఎంకన్న,నారాయణ, పిల్లి వేణు,బిల్లా వెంకట్ రెడ్డి,సన్నీళ్ల మల్లేశం,బోయిని రమేష్,నాయకులు మహంకాళి కొమురయ్య, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం- ఎమ్మెల్యే మట్టా దంపతులు,

కల్లూరు, జూన్ 06 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఈ దేశానికే ఆదర్శం అని, కాంగ్రెస్ ప్రభుత్వం పేద వాడి ఇంటి కల నెరవేరుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్లూరు మండలం, పుల్లయ్య బంజర్ గ్రామం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, బడుగు బలహీన దళిత గిరిజన బహుజన వర్గాల ఆశాదీపం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భూమి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ప్రజలు తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టికి, పొంగులేటికి, తుమ్మల కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తహశీల్ధార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, హౌసింగ్ ఆఫీసర్ పవన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కు కృష్ణయ్య, ప్రభుత్వ అధికారులు, పుల్లయ్య బంజర్ పంచాయతీ ఇందిరమ్మ కమిటీ, కల్లూరు మండల, కల్లూరు పట్టణం, పుల్లయ్య బంజర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## వికసిత భారత్ అమృత కాలం సేవ సుపరిపాలన



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 06:కథలాపూర్ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో పేదల సంక్షేమానికి కేంద్రంలో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం 11 ఏళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు జిల్లా అధ్యక్షుల వారి సూచన ప్రకారం భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ జిల్లా కో–కన్వీనర్ నంద్యాడపు వెంకటేష్ హాజరయ్యి నరేంద్ర మోడీ పాలన జరిగిన విధానం మనం సాధించిన విజయాలను వివరించి రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడి కార్యక్రమ సరలిని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,గడ్డం జీవన్ రెడ్డి,కాసోజీ ప్రతాప్,తెడ్డు మహేష్,మామిడిపెల్లి ప్రవీణ్,శ్రీకర్,నవీన్,రాజేష్,కమలాకర్,మహేష్, వినోద్,శాంతారం,శ్రీకాంత్. మరిపెల్లిగణేష్, సాయిరెడ్డి,రాజారెడ్డి, మహేష్ పాల్గొన్నారు

# రానున్న మున్సిపల్ ఎలక్షన్ లో ఎగరబోయేది కాషాయ జెండా..

### - మోడీ పరిపాలనలో దేశం సురక్షితం - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు

హుజురాబాద్ జూన్ 06 (తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్పంతో హుజురాబాద్ శిశుమందిర్ లో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు పాల్గొన్నారు. వికషిత్ భారత్ అమృతకాలం సేవా,సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో మన బలగాల శౌర్య పరాక్రమాలను ప్రశంసిస్తూ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తీర్మానం ప్రవేశపెట్టారు.ఏప్రిల్ 22 జమ్మూ కాశ్మీర్ పహాల్గంలోని మారణ హోమం ఉగ్ర దాడికి గురై 26 మంది అమాయక ప్రజల ఆడబిడ్డల సింధూరాన్ని కోల్పోయి దేశం మొత్తం అగ్రజ్వాల లు ఏర్పడిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోయేలా కేవలం 23 నిమిషాలలోనే మన జవాన్లకు నష్టం వాటిల్లకుండా పాకిస్తాన్ లోని 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసి జవాన్ల వీరత్వం ఈ దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటినందుకు ధన్యవాదాలు తెలిపారు. పాకిస్తానీ ఆర్థికంగా దెబ్బతీసి సిందూ జలాల ఒప్పందాన్ని రద్దుచేసారన్నారు. భారత దేశంలో తయారైన సైనిక సంపత్తి సాంకేతిక నిపుణులు ప్రపంచానికి గొప్పతనాన్ని చాటి చెప్పారని తీర్మానించారు. పౌరుల ప్రాణాలను కాపాడడానికి వీరోచితంగా పోరాటం చేసిన జవాన్ ను చూసి ప్రతి భారతీయుడు గర్వంగా తలెత్తుకునేలా చేసినందుకు గర్విస్తున్నామన్నారు. నరేంద్ర మోడీ ప్రధానిగా 11 సంవత్సరాల కాలంలో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి సాధించిందన్నారు. హుజురాబాద్ మునిసిపాలిటీలో భవిష్యత్ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలపడం జరిగింది. ప్రస్తుత కాంగ్రెస్ గత బిఆర్ఎస్ నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. హుజురాబాద్ మున్సిపాలిటీలోని అనేక సమస్యలు ముఖ్యంగా మిషన్ భగీరథ వల్ల పైపులైన్లు లీకేజీ రోడ్ల మరమ్మత్తుల నిర్లక్ష్యం అనేక సమస్యల పట్టణ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. హుజురాబాద్ డివైడర్లపై కోనోకార్పస్ చెట్లను సగం వరకే తీసేసి ఉంచడం వల్ల మళ్లీ కొమ్మలు పెరిగాయని ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని కోనో కార్పస్ చెట్లను పూర్తిగా తొలగించాలని కోరారు. కార్యకర్తలు నాయకులు పార్టీ సూచన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలను సమాయత్తం చేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమాలని ప్రజల దృష్టికి తీసుకెళ్లి చైతన్యం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రేషన్ బియ్యం పేద ప్రజలకు అందుతున్నాయి అన్నారు. మోడీ ఫోటో ఖచ్చితంగా ఉండాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తే ఖచ్చితంగా రానున్న మున్సిపల్ ఎలక్షన్లో కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్



జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టిప్రభాకర్, తూములశ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, పట్టణ మాజీ అధ్యక్షులు గంగి శెట్టి రాజు ,పట్టణ తాజామాజీ కౌన్సిలర్ పైల వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, కో కన్వీనర్ బొరగల సారయ్య, కొలిపాక వెంకటేష్, సీనియర్ నాయకులు యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, సబ్బని రమేష్, తిప్పబతిని రాజు, పదారి కొమురయ్య, భాస్కర్ యాదవ్, కుసుమ సమ్మయ్య, యాల రాజిరెడ్డి ,చల్ మోహన్, తాళ్ళపల్లి దేవేంద్ర, సబ్బని మాధవి ,ఆవుల సదయ్య, క్యాసా వెంకటేశ్ ,అయిత సందీప్, గరిగే శివకృష్ణ ,నీలం రవీందర్, కాపర్తి అనిల్, కొలుగూరి అనిల్ ,మల్లెల సరిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాబినెట్ సమావేశం అనంతరం సెక్రటేరియట్లో మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 6)ఉద్యోగులకు రెండు డిఏలు .. ఒక వెంటనే అమలు చేస్తాం, మరో డీఏ ను 6 నెలల తర్వాత అమలు చేస్తాం హెల్త్ కార్డులు ప్రతినెల ఉద్యోగులు 500 చొప్పున జమ చేస్తారు అంతే మొత్తాన్ని ప్రభుత్వం జమ చేస్తుంది. చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్టులో అధికారులు సభ్యులుగా ఉంటారుఉద్యోగుల పెండింగ్ బిల్స్ ప్రతినెల 700 కోట్లకు తగ్గకుండా చెల్లించాలి అని నిర్ణయం సెక్రటేరియట్లో 12.5% కోట ఉండాలన్న ఉద్యోగ సంఘాల డిమాండ్ కు ఆమోదం మెడికల్ ఇన్ వాలిడేషన్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖం రిటైర్ అయిన ఉద్యోగుల సేవలు తిరిగి వినియోగించుకోవద్దని నిర్ణయం గ్రామపంచాయతీలో పనిచేసే ఉద్యోగులకు పంచాయతీని అనుసరించి గ్రేడింగ్ ఉద్యోగుల ప్రమోషన్స్ కు సంబంధించి %ఙూజ% ఏర్పాటు ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన ఉద్యోగులు అధికారులను వెనక్కి పంపాలని నిర్ణయం నర్సింగ్ డైరెక్టర్ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకారం అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలకు పెంపు అధికారులు వినియోగించే అద్దె వాహనాల పెండింగ్ బిల్లుల క్లియర్ తో పాటు వాహనాల హద్దులు పెంచాలని నిర్ణయం %+ూ% 317 ఎగ్జామిన్ చేస్తాం ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీ వేశారు. క్యాబినెట్ సబ్ కమిటీని నా అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఉద్యోగులను మా కుటుంబ సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేర్చడంలో ఉద్యోగుల పాత్ర కీలకమైనది. వారి సంక్షేమానికి సంబంధించి ఈరోజు క్యాబినెట్లో లోతుగా చర్చించాం. అధికారులు నివేదించిన అంశాలు, క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ఉద్యోగ సంఘాలు పెట్టిన డిమాండ్లను ఈరోజు క్యాబినెట్లో సబ్ కమిటీ చైర్మన్గా వివరించాను. ఉద్యోగుల డిమాండ్లను క్యాబినెట్ సహచరులు పెద్ద మనసుతో అర్థం చేసుకొని ఆమోదం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ సహచరులందరికీ ఉద్యోగుల సబ్ కమిటీ చైర్మన్ గా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## నిరుపేదలకు ప్రజా ప్రభుత్వంలో

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు..

హుజురాబాద్ జూన్ 06 (తెలంగాణ పత్రిక):శుక్రవారం రోజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి మరియు ధర్మారం ఏరియాలలో పలువురు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి భూమి చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. దేశిని కోటి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరం నుండి సొంత ఇల్లు లేక కిరాయి ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదల కళలను సహకారం చేస్తూ వాళ్ళ పెదాలపై చిరునవ్వును చూడాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ్ బాబు కి ఈ ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్,



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి, తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,మారేపల్లి బిక్షపతి,పిట్టల శ్వేతా రమేష్, దేశిని రాధా సదానందం, కాంగ్రెస్ నాయకులు ముద్దు మల్ల రవి, పోతుల శ్రీనివాస్, వినయ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎన్ హెచ్ ఆర్ సి

### రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

కొడిమ్యాల జూన్ 06.తెలంగాణ పత్రిక.జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి కోల రాజేశంగౌడ్–మల్లీశ్వరి దంపతుల ప్రథమ పుత్రుడు సాయిచందన్ గౌడ్– నర్మద వివాహం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ ఎచ్ ఆర్ సి) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై నూతన వధూవరులను దీర్ఘ సుమంగళీ భవః, శతాభవనం భవతి అని అక్షింతలు వేసి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్ రాచర్ల వేణు, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్, ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎనగందుల గణేష్, జిల్లా ప్రచార కార్యదర్శి సామల లక్ష్మీనారాయణ, జగిత్యాల పట్టణ అధ్యక్షులు



గుగ్గిళ్ళ సత్యనారాయణ, జగిత్యాల మండల ప్రధాన కార్యదర్శి మ్యాన మధు, జగిత్యాల టౌన్ ఉపాధ్యక్షులు భోగ రాము,జగిత్యాల టౌన్ ప్రధాన కార్యదర్శి టి అరవింద కుమార్,కొడిమ్యాల మండల అధ్యక్షులు చెన్న దేవేందర్, మండల ఉపాధ్యక్షులు కట్టెకోల రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పు ఐలయ్య, కరీంనగర్ పట్టణ నాయకులు అసద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10న బీసీ సదస్సుకు మల్లన్న రాక



ఖమ్మం తెలంగాణ పత్రిక: ఖానాపురం హవేలీ, పూలే అంబేడ్కర్ అధ్యయన వేదికలో పొడకంటి రాంబాబు అధ్యక్షతన 42% బీసీల రిజర్వేషన్ అమలు కొరకు జూన్ 10న ఖమ్మంలో ఎంబి గార్డెన్ లో జరుగు సదస్సు జయప్రదం కోరుతూ కరపత్ర ఆవిష్కరణ జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అటువంటి పాల్వంచ రామారావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న ఈ సదస్సుకు హాజరు కావడం హర్షించదగ్గ విషయమని బీసీలు గనుక ఈ 42 శాతం రిజర్వేషన్ను దక్కించుకోకపోతే అంతకంటే పేదరికం అంతకంటే అవమానము ఏముండదని ఇకనైనా రాజకీయాలకు అతీతంగా బీసీ సమాజం ఐక్యం కావాల్సిన సందర్భం ఉంది కనుక దానిలో భాగంగా జరిగే ఈ సదస్సును బహుజన ప్రజానీకం అందరూ జయప్రదం చేయాలి అని అన్నారు . ఆకుల గాంధీ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని భయంకరమైన కుల వ్యవస్థ కొనసాగుతుందని ఒకటి రెండు కులాల మధ్యనే రాజ్యం బందీ అయిపోయిందని వాపోయారు మనం ఐక్యమయ్యేందుకు జరుగు బహుజన సదస్సులను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి బీసీ బిడ్డపై ఉంది అని అన్నారు . ముదిరాజ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు మాట్లాడుతూ బీసీలు తక్షణమే కమ్మారెడ్లు యలమలు పార్టీలను విడకపోతే మన జాతులకు మనము ద్రోహం చేసిన వాళ్లమవుతామని తక్షణమే ఆ పార్టీలను వీడాలని సూచించారు . రేపు జరగబోయే ఈ సదస్సును ముదిరాజ్ సోదరులు జయప్రదం చేయాలని కోరారు . తీన్మార్ మల్లన్న టీం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దప్రోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గారితో పాటు రిటైర్ జస్టిస్ చంద్ర కుమార్ కూడా బీసీ రిజర్వేషన్ సదస్కు రావటం ఆశించదగ్గ విషయమని ఈ సదస్సు ద్వారా ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఖమ్మం జిల్లా బహుజన ప్రజానీకం ఒక సంకేతం ఇవ్వబోతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం టౌన్ అధ్యక్షులు చేమలదారి విశ్వనాథం గౌడ్, జిల్లా నాయకులు మల్లన్న టీం కొండేటి శ్రీనివాస్ ,పి ఆర్ దేవి , టీవీ రాజు , సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు స్వర్ణకుమార్ , పసుపులేటి నాసరయ్య , పెరుగు వెంకటరమణ యాదవ్ , మట్టి ప్రసాద్ , దక్కలి సురేష్ తదిరులు పాల్గొన్నారు.

## మూడ్. సోటి మృతదేహానికి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూలై 6) ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా పరిధిలోని సాయి ప్రభాత్ నగర్ కాలనీ కి చెందిన మూడ్. సోటి (60),ఈ రోజు తెల్లవారుజామున అనారోగ్య కారణాలతో ఖమ్మం లోని గవర్నమెంట్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ మృతిచెందింది. కాగా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం సాయి ప్రభాత్ నగర్ కాలనీ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని



భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.హరినాథ్,సామా, శివ,విజయ్,కళ్లెం.శేష్ రెడ్డి,అర్షద్,వెంకటేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పేద ప్రజల ప్రభుత్వం..!

### హుస్నాబాద్ సింగిల్ విండో డైరెక్టర్ భుక్య తిరుపతి నాయక్

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 6 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని పేదల పక్షపాతి అని కాంగ్రెస్ గిరిజన నాయకులు హుస్నాబాద్ సింగిల్ విండో డైరెక్టర్ భుక్య తిరుపతి నాయక్ అన్నారు శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని వంగరామయ్యపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని అర్హులైన పేదలకు మాత్రమే అధికారులు గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదలైన ఎంతోమంది పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వరంగా ఇళ్లను ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ చొరవతో గ్రామాల అభివృద్ధి మరింత శరవేగంగా జరుగుతుందని తండాలలో రోడ్డు సౌకర్యం



మెరుగుపడిందని ఇవన్నీ ఒక కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బందెల హరీష్, భుక్య రమేష్ నాయక్, గుగులోతు రవి నాయక్, గ్రామ కార్యదర్శి శారద, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకి ఫీజు మినహాయించాలి

### - టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు.

### - జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతి

హుజురాబాద్ జూన్ 06 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... జర్నలిస్టులు సరైన వేతనాలు లేక కనీస ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది జర్నలిస్టులు విద్యార్థుల ఫీజులు చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. జిల్లాలో అనేకమంది విలేకరులు జర్నలిజంలో నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజు మినహాయింపు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేసి జర్నలిస్టులకు అండగా నిలవాలని డిఈవో కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై డిఈవో సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లలకు



ఫీజు రాయితీ కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు..



కొండపాక, జూన్ 06,(తెలంగాణ పత్రిక):ప్రయివేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని కొండపాక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం బడి బాటలో భాగంగా జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖా ముఖి నిర్వహించారు. మొదటి రోజు బడిబాట కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వద్ద గ్రామసభ కార్యక్రమంలో పాల్గొని ఎన్రోల్మెంట్ గురించి, ప్రయివేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి కలిసి వారికి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను వసతులను ప్రభుత్వం ఇచ్చే పథకాల గురించి వివరించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అశోక్, బాలకృష్ణ, తిరుపతి, రవీంద్ర రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్ నారాయణ, సాబిర్ హుస్సేన్ , మహిళ ఉపాధ్యాయులు శ్రీలత, శోభారాణి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు సిఆర్పి బాల కిషన్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వేంపల్లి లో ఘనంగా గంగమ్మ బోనాలు



మల్లాపూర్ జూన్ 6 (2025) తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలోబిష్మ గంగపుత్ర సంఘము వారి ఆధ్వర్యం లో గంగమ్మ కు భక్తి శ్రదలతో జల పందిరి వేసి గంగమ్మకు బోనాలు సమర్పించినరు. సంఘ సభ్యులు మహిళలు పాలుగోన్నారు.గుమ్మల నరేష్, లక్ష్మినర్సయ్య, జగన్, లింగారెడ్డి, గంగాధర్. అవినాష్ నరేందర్. గణేష్ తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నంగునూరు, జూన్ 6 (తెలంగాణ పత్రిక):సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజు పల్లి గ్రామంలో మృతి చెందిన నిరుపేద కుటంబానికి చెందిన లగిశెట్టి ఎల్లవ్వ(85) అంత్య క్రియల నిమిత్తం మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. గురువారం రాత్రి ఎల్లవ్వ మృతి చెందింది. నాగరాజు పల్లి గ్రామ బీ ఆర్ ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్ రావు తక్షణ ఆర్థిక సహాయం కింద రూ. ఐదు వేలు పంపించారు. శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. కష్ట సమయంలో ఆదుకున్న హరీశ్ రావుకు మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాకాల బాబు, దుబ్బుడు శ్రీకాంత్ రెడ్డి, ముక్కెర మల్లేశం, పాకాల భరత్, శనిగరం అయిలయ్య, జెల్ల శ్రీనివాస్ రెడ్డి, అనిల్ రెడ్డి, ఆడెపు రమేశ్, చిన్న అయిలయ్య, ఆడెపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గజగట్లపల్లిలో బడిబాట - గ్రామస్తులతో ప్రతిజ్ఞ



చిన్నశంకరంపేట: జూన్ 6 (తెలంగాణ పత్రిక )ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జయశంకర్ బడిబాట ర్యాలీ చిన్న శంకరంపేట మండల కేంద్రంతో పాటు జంగరాయి,గజగట్లపల్లి ,మిర్జాపల్లి,ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. మండల విద్యాధికారి పుష్పవేని ఆధ్వర్యంలో, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.. జి.ఉ.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీప్లా రాథోడ్, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే పోచయ్యులు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా బోధన తోపాటు డిజిటల్ క్లాసులు మౌలిక సదుపాయాలు ఉన్నాయని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఆవుల గోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గాలయ్య, ఎన్జీవో యాదగిరి,పాఠశాలలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, కిషన్ ,వినయ్, మల్లారెడ్డి, సునీత,పాఠశాల ఎఎంసిల చైర్మెన్లు లు,ఈవో ప్రదీప్, పంచాయతీ కార్యదర్శులుఅంగన్వాడి టీచర్లు నాగరాణి, జ్యోతి, మాలతి, రేణుక, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

## అటవీ ప్రాంతము లో బడి బాట కార్యక్రమం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 6:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పెట్ మండలం గోరంటాల గ్రామంలో గ్రామ ప్రజలు వనంలోకి జనం జనంలోకి మనం. ఆ జనం తో మనం మన ఊరు మనబడి బడి బాట కార్యక్రమం అటవీ ప్రాంతము లోనే ఏర్పటు చేశారు ప్రాథమిక పాఠశాల. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం. ఏఏపిసి చైర్మన్లు. పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి గ్రామ అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి గ్రామ ప్రజలందరినీ కలిసి గ్రామంలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థి మన ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని మన గోరంటాల గ్రామ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని గ్రామ ప్రజలకు యువకులకు వివిధ కుల సంఘాల పెద్దలను కోరారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీ ఎర్రం రవీందర్ రెడ్డి ఏఏపిసి చైర్మన్లు. బి.సుమ, జి .అనిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే. మనోహర్ రెడ్డి ఉపాధ్యాయులు శ్రీ పొన్నాల బాల్ రెడ్డి,శ్రీమతి సంధ్య భాగ్యలక్ష్మి ఇందిర తోపాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భవాని, శ్రీశైలం మమతా లత.నవ్య .జోత్స్న. ఉపాధ్యాయ బృందం.. మరియు గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.



# పిండిప్రోలు గ్రామంలో బడిబాట-మీ పిల్లలను మా బడికి పంపించండి

### - మీ పిల్లలను విజయబాటలో మేము నడిపిస్తాము- లక్షలు ఖర్చుపెట్టి ప్రైవేటు పాఠశాలల ముసుగులో పడకండి: హై స్కూల్ హెచ్ఎం ఎంబిఎన్ జ్యోతి

తిరుమలాయపాలెం (తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 6):పల్లెల్లో మొదలైన బడిబాట కార్యక్రమం వివరాలలోకి వెళితే... ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న బడిబాట కార్యక్రమం జూన్ ఆరో తారీకు నుండి ప్రారంబించవలసి ఉన్నా కానీ మేము గత వారం రోజుల నుండి ఈ బడిబాట కార్యక్రమంలో పిండిప్రోలు హై స్కూలు మరియు ప్రైమరీ స్కూల్ నుండి ముందస్తుగానే మొదలుపెట్టి చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ మీ పిల్లలను మా బడికి పంపించండి అని ప్రతిరోజు ఒక గ్రామంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, అదే క్రమంలో ఈరోజు పిండిప్రోలు గ్రామంలో ఈ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి హై స్కూల్ హెడ్ మాస్టర్ ఎం బి ఎం జ్యోతి మాట్లాడుతూ మీ పిల్లలను దయచేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి ,ప్రభుత్వం నుండి మీ పిల్లలకి ఇచ్చే రాయితీలను కూడా పొందండి ప్రైవేటు పాఠశాలల వలలో పడి లక్షల రూపాయలు ఖర్చు పెట్టకండి ,మీ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలలో అన్నీ ఉచితంగా ఇస్తున్నారు. దానితోపాటు ఉచిత విద్యను కూడా తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం లో కూడా చాలా ప్రతిష్టాత్మకంగా ఇప్పుడు అందిస్తున్నాము .మేము మా పాఠశాలలో మీ పిల్లలను ఎందుకు చేర్పించాలో కూడా కొన్ని విషయాలు మీ ముందు ఉంచుతున్నాము .ఉదాహరణకి 2024 మరియు 2025 వ సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పిండిప్రోలు ప్రభుత్వ పాఠశాల నుండి 35 మంది పిల్లలు పరీక్షలు రాయగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 86...84% రిజల్ట్ ను సాధించారు. పాఠశాలలలో అత్యధికంగా 500 మార్కులు సాధించిన వారు ఎనిమిది మంది పిల్లలు ఉన్నారు, 450 మార్కులకు పైగా ఐదు మంది విద్యార్థులు ,400కు పైగా 15 మంది విద్యార్థిని విద్యార్థులు సాధించి ఉన్నారు .మండలంలో సెకండ్ ర్యాంకుతో కూడా మన ప్రభుత్వ పాఠశాల నుండి సాధించి ఉన్నారు .అయితే ఈ అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు పిల్లలను ప్రైవేటు కాలేజీ వాళ్ళు తమ కాలేజీలో ఇంటర్మీడియట్లో జాయిన్ చేసుకోవడం జరిగింది అయితే వారికి ఫీజు కూడా సంవత్సరానికి రెండున్నర లక్షలు అవుతుందని తెలియజేయడం జరిగింది. వీటితోపాటు ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం వారంలో మూడుసార్లు పౌష్టికాహారం కింద కోడిగుడ్లు వీరికి అందించడం జరుగుతుంది. వీటితోపాటు రాగి జావా ఇవ్వటం జరుగుతుందని, మంచి నాణ్యమైన విద్యను అందించడానికి అన్ని అర్హతలతో కూడినటువంటి ఉత్తమ ఉపాధ్యాయులసే విద్యాబోధన ఉంటుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గత సంవత్సరము నుండి ప్రభుత్వ పాఠశాలలో మేమేమి తక్కువ కాదు అంటూ మెరుగైన విద్యను బోధించడం జరుగుతుందని, ప్రతిష్టమైన విద్యతోపాటు యోగా, కరాటే ,స్పోకెన్ ఇంగ్లీష్, వీటితోపాటు పిల్లలకు సాయంత్రం వేళలో అదనపు క్లాసులు నిర్వహించడం జరుగుతుంది. వీటితోపాటు మండల స్థాయి గేమ్స్ ని కూడా నిర్వహిస్తూ గతంలో మండల స్థాయికి క్రీడలలో తీసుకెళ్లడం జరిగిందని, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి వారికి కూడా క్రీడలలో పిల్లలకు ఉన్నత స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ,ఇంగ్లీష్ పరిజ్ఞానంలో జిల్లా స్థాయి నుంచి, స్థాయి వరకు కూడా మన స్కూల్ నుంచి పిల్లలను తీసుకెళ్లడం జరిగిందని, కూడా ప్రభుత్వ పాఠశాలల యొక్క మెరుగైన విద్యను అందించే తీరు అని మేము సగర్వంగా మీ ముందు చెబుతున్నామని. ఇవి కాకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం స్కూల్ ని చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని. అనుభవం అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయ బృందం మా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నదని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మా ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకమైన విద్యను మేము అందిస్తున్నామని, ప్రతి రోజు కూడా గవర్నమెంట్ పాఠశాలలలో డిజిటల్ క్లాసులు నిర్వహిస్తున్నామని. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించుటతోపాటు పాటలు, పాటలు స్పోకెన్, ఇంగ్లీష్ ,స్పెషల్ క్లాసులు నిర్వహిస్తూ స్పెషల్, యాక్టివిటీస్ మరియు రవాణా సౌకర్యాలు అన్నీ కూడా ఏర్పాట చేయడం జరుగుతుందని , దూర ప్రాంతాల నుంచి వచ్చే పిల్లలకు గతంలో సైకిల్ అందించడం జరిగిందని ,మరో విడతగా రోటరీ క్లబ్ వారు అందించుటకు





ముందుకు వచ్చారని ,నిరంతరం మీ పిల్లల గురించి ఆలోచిస్తూ మెరుగైన విద్యను అందించాలని తపన పడుతున్నామని, దానికనుగుణంగా మీ గ్రామాల నుండి పిల్లలను మా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మెరుగైన విద్యను పొందే లాగా తల్లిదండ్రులు మాకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ ఎం బి ఎన్ జ్యోతి ,బి ఎఫ్ వాలి ,పి .లతా కుమారి, ఎస్ సుజాత, లక్ష్మణ్ ,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ వసంత, లీలమ్మ, కవిత, సైదమ్మ ,ప్రసాద్ ,ప్రేమ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు

## లలిత కంగన్ హాల్ నందు అన్ని రకముల స్కూల్ బ్యాగ్స్, హ్యాండ్ బ్యాగ్స్,లగేజ్ బ్యాగ్స్,మంచి నాణ్యత కలిగి ఉంటాయి


### డబ్బులు ముఖ్యం కాదు నాణ్యత ముఖ్యం అంటున్న యజమాని-మంచి చౌక ధరలకు బ్యాగ్స్ లభించును






కొత్తగూడెం ఆర్ సి జూన్ 6 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సూపర్ బజార్ సెంటర్ నందు,లలిత కంగన్ హాల్, నందు అన్ని రకముల స్కూల్ బ్యాగ్స్ చిన్న పిల్లల దగ్గర నుండి బిటెక్ చేసే పిల్లల వరకు అన్ని రకాల బ్యాగ్స్ మంచి నాణ్యత కలిగిన బ్యాగ్స్ మా షాప్ నందు లభించును అదే విధంగా మహిళల హ్యాండ్ బ్యాగ్స్,లగేజ్ బ్యాగ్స్ కస్టమర్లకు అనుకూలమైన ధరలకు నాణ్యత తో కూడిన అత్యాన్యాయత కలిగిన రాయల్టీ,క్రియేషన్,స్కై,హాట్ షాట్,నివ్య,ఇలా అనేకమైన బ్రాండెడ్ బ్యాగ్స్ లభించును,అదేవిధంగా చిన్న పిల్లల దగ్గర నుండి పెద్ద వారివరకు బెల్టులు,పర్సులు లభించును స్కూల్స్,కాలేజీలు ప్రారంభం అవుతున్న వేల విద్యార్థులు మా షాపు ను ఆదరించాలని మీకు నచ్చిన అనుకున్న ధరలకు బ్యాగ్స్ లభించును మాకు డబ్బులు ముఖ్యం కాదు కస్టమర్ దగ్గర మంచి నాణ్యత కలిగినా బ్యాగ్స్ ఇవ్వడం ముఖ్యం అంటున్న యజమాని. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలందరూ. సద్వినియోగం చేసుకోవాలని. కోరుకుంటున్నాము.

## ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ సంఘం నాయకులు. సత్తి నాగేశ్వరరావు యాదవ్



కొత్తగూడెం ఆర్ సి జూన్ 6 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన, ఇంజం సతీష్ అపర్ణ దంపతుల కుమార్తె సాహితి ఓణీల అలంకరణ వేడుకలు జూలూరుపాడు మండలం గుండె పుడి యల్లంకి గార్డెన్ లొ పాల్గొని చిన్నారిని ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలియజేసిన, చంద్రుగొండ మండల బి ఆర్ ఎస్ నాయకులు గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ,గానుగపాడు సొసైటీ డైరెక్టర్ మండల ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, జిల్లా నాయకులు మేడా మోహనరావు,మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరావు, మద్దిరాల చిన్న పిచ్చయ్య,మండల నాయకులు నరుకుల్ల వాసు, వంకాయలపాటి బాబురావు,పోచం హనుమంతురావు, ఇంజం మహేష్, చౌదరి పుచ్చకాయల నడిపి క్రిష్ణ, కడియాల హుస్సేన్, తెలంగాణ కేసరి రిపోర్టర్ జాఫర్, ఆంధ్రజ్యోతి జిల్లా రిపోర్టర్ దుద్దుకూరి రామారావు,పారుపల్లి మధు,యండపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారూ.

## మెరుగైన విద్యా సౌకర్యాలు వినియోగించుకోండి




నంగునూరు, జూన్ 6 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య సౌకర్యాలు ఉన్నాయని ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోరారు. మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం ప్రొఫెసర్‌జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. సందర్భంగా బడిబాట ప్రతిజ్ఞ చేశారు. నర్మెటలో మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్, నంగునూరులో ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, మగ్ధుంపూర్ లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు బండారి ప్రసాదరెడ్డి, పాలమాకులలో ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ప్రభాకరరావు, గట్లమల్యాలలో ప్రధానోపాధ్యాయుడు రమేశ్, రాజగోపాలపేటలో ప్రధానోపాధ్యాయుడు టి. కనకయ్య, అంక్షాపూర్ లో ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రజలను కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, వెలుగు సమైఖ్య సంఘం ప్రతినిధులు, గ్రామపంచాయతీ, ఉపాధి హామీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 6)హైదరాబాద్ వాస్తవ్యులు యెనిగళ్ళ నీలకంఠేశ్వరరావు-లక్ష్మీ ప్రసూన ల కుమారుడు మోహన్ చైతన్య వివాహం, ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వి.వెంకటాయపాలెం వాస్తవ్యులు కుతుంబాక వెంకటరమణ-కవితల కుమార్తె వర్ష తో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వివాహ రిసెప్షన్ శుక్రవారం మియాపూర్‌లోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కుమారుడు బావ దేవభక్తిని నవీన్, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, దుద్దుకూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## రంగారావు సేవలు మరువలేనివి..



వీణవంక ప్రతినిధి,జూన్ 6( తెలంగాణ పత్రిక)వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొట్టిముక్కుల రంగారావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు, శుక్రవరం రంగారావు విగ్రహా ప్రతిష్టాపన చేశారు.బేతిగల్ గ్రామస్తులు మాట్లాడుతూ...రంగారావు చేసిన సేవలు మరువలేనివి. గ్రామంలో విద్యుత్ సమస్య ఉండగా ఒక్క ఎకరం భూమి సబ్ స్టేషన్ కి ఇచ్చి,బేతిగల్ రామాలయం గుడి కోసం తన సొంత భూమిని విరాళం గా ఇచ్చారు.ఇలాంటి మంచి మనసు ఉన్న రంగారావు సేవలు చాలా ఉన్నాయని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమం లో గొట్టిముక్కుల రాజేశ్వరవు, చొప్పరి సారయ్య, గుజ్జుల రాంరెడ్డి, పడిదెల పాపారావు, బలగోని తిరుపతి, కంబాల సంపత్, గొట్టే పుల్లయ్య, ఐలయ్య, శ్రీనివాస్ ,వెంకట్ స్వామి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పాలేరు నియోజకవర్గం లో ప్రారంభం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 6)ఈరోజు పాలేరు నియోజకవర్గం.ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో కొన్ని ఇండ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది. అందులో భాగంగా గ్రామస్తులు వాళ్ల సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ MRO , రూరల్ MPDO, రూరల్ MPO ,గ్రామ సెక్రెటరీగారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు (పొంగులేటి అనుచరుడు) రమేష్ గునిగంటి, మాజీ సర్పంచ్ చిలివేరు బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పుగండ్ల ప్రసాద్, సీనియర్ నాయకులు గునిగంటి గాంధీ, తదితరులు పాల్గొన్నారు



# విద్యాలయాలు వ్యాపార కేంద్రాలు-ఇష్టారాజ్యంగా ఫీజుల పెంపు

## - పుస్తకలు, కాపీలు,పెన్నుల తొ సహా అమ్మకాలు- ఆరవ తరగతి కే ఐఐటీ కోచింగ్- మితి మీరుతున్న ప్రైవేటు పాఠశాలల ఆగడాలు - పట్టించుకోని ప్రభుత్వాలు

బోథ్, జూన్ 6, తెలంగాణ పత్రిక:విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న వేళ, పేద మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రులకు ఒక రకమైన బేరుకు మొదలైంది. అదే పిల్లల చదువుల కోసం పెట్టి ఖర్చులు ప్రతి సంవత్సరానికి పెరిగిపోతున్నాయి. ప్రవేట్ పాఠశాలలు ఫీజుల,పుస్తకాల పేరుతోవిద్యను వ్యాపారం చేసి తల్లిదండ్రులపై మోయలేని భారాన్ని మోపుతున్నాయి . విద్యా వ్యాపారమైన వేళ తమ పిల్లలను చదువు లకోసమే తల్లి తండ్రులు నలిగిపోతున్నారు.ప్రభుత్వం ఎన్ని నియమ నిబంధనలు ఉంచిన అడ్డదారులలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పిల్లల తల్లిదండ్రులనుండి బలవంతంగా డబ్బులను వసూలు చేస్తుంన్నాయి.




**పుస్తకలు మా దగ్గరే కొనాలి :-**

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పుస్తకాలు, ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయి . వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి . దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే ఉద్దేశ్యం తొ ఎన్నో అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు. విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకోన ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు. మండలంలో అధికశాతం ప్రైవేట్ పాఠశాలలో కనీస మౌళిక వసతులు గాని లేవు.ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు, యూనిఫాం పేరుతొ దోపిడీ చేస్తున్నారు.పుస్తకాలే కాకా నోటు పుస్తకాల నుండి పెన్సిల్ లు పెన్నులు ఇలా ఒక్కో విద్యార్థి నుంచి తరగ తులను బట్టి రూ.3వేల నుంచి రూ.4వేలు వరకు పుస్తకాల కోసం, యూనిఫాంకు రూ.5 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాల్లోని విద్యార్థులకు కూడా తక్కువ ధరలకు ప్రభుత్వం పుస్తకాలు అందజేస్తుంది. ఆయా పాఠశాలల విద్యార్థుల నుంచి ప్రభుత్వం ప్రకటించిన ధరల ప్రకారం పుస్తకాలకు డబ్బులు వసూలు చేయడం లేదు. విద్యార్థుల లెక్క ప్ర కారం చలానా కడితే విద్యా శాఖ పుస్త కా లను అందజేస్తుంది. ప్రభుత్వం అతి త క్కువ ధరలకు పుస్తకాలను సరఫరా చే స్తుండగా ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

**ఆరవ తరగతికి ఐఐటి క్లాసులు :-**

ఆరవ తరగతి నుండి ఐఐటీకి ప్రత్యేకమైన క్లాసులు నిర్వహిస్తామని ప్రత్యేక పద్ధతిలో బోధిస్తా మని తల్లితండ్రులకు మోసపూరిత మాటలు చెప్పి పిల్లల తల్లిదండ్రులనుంచి రెట్టింపు డబ్బులు చేస్తున్నారు. టెక్నో క్లాస్ లని ఐఐటి తరగతులని ఆరవ తరగతి నుండే పిల్లలపై లేనిపోని ఒత్తిడిని పెంచుతున్నారు. తమ వ్యాపారం కోసం పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారు.

**కనీస విద్యఅర్హతలేని టీచర్లు :-**

ప్రవేటు పాఠశాల యజమాన్యాలు ప్రభుత్వ నియమాల ప్రకారం విద్యార్హత కలిగి న ఉపాధ్యాయులను నియమిస్తే ఎక్కువ మొత్తంలో జీతాలు ఇవ్వవలసి వస్తుందని, కనీస విద్యా అర్హత లేని వారితోనే బోధనను కొనసాగిస్తున్నా యి. దీంతో అటు విద్యా అర్హత కలిగిన నిరుద్యోగులకు, చదువుకునే పిల్లలకు అన్యాయమే జరుగుతుందని పిల్లల తల్లిదండ్రులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

**ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం :-**

పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు చెప్పడంతో తల్లితండ్రులు అందుకు ఇష్టపడలేదని తెలిసింది. తమ పిల్లలకు ఇబ్బందులు పెడతారనే ఉద్దేశంతో పిల్లల తల్లి తండ్రులు ఫిర్యాదులు ఇవ్వడం లేదు. ఈ విషయంపై విద్యాశాఖ అధి కారులను వివరణ కోరగా పుస్తకాల పేరుతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వేలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నట్లు తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే, ప్రైవేట్ పాఠశాలల పై విచారించి అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ

కరీంనగర్ తెలంగాణ పత్రిక జూన్ 6:జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.. జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా



జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కరీంనగర్, హుజురాబాద్ లో ఇచ్చిన ఇళ్ళ స్థలాల సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్పొరేషన్ కు పాల్వంచ - కొత్తగూడెం కార్పొరేషన్ గా పేరు పెట్టాలి

## -రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి జూన్ 6 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ కు పాల్వంచ – కొత్తగూడెం కార్పొరేషన్ గా పేరుతో జీవో.విడుదల చేయాలనీ,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. పాల్వంచలోని,రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ మున్సిపాలిటీకి గత 25 సంవత్సరాలుగా ఎన్నికలు లేవనీ, కార్పొరేషన్ ఏర్పాటుతో ఎన్నికలు జరగడం శుభ పరిణామంలి అని అన్నారు. నూతనంగా ఏర్పడిన కార్పొరేషన్ కు పాల్వంచ – కొత్తగూడెం కార్పొరేషన్ గా పేరు పెట్టాలని, కార్పొరేషన్ కార్యాలయాన్ని పాల్వంచ లోనే ఏర్పాటులి చేయాలన్నారు. ఈ విషయాలపై ఉమ్మడి జిల్లా మంత్రులు,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, లను, ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని




సాంబశివరావు, లను కలిసి, వారి దృష్టికి తీసుకువెళ్తామని,కొత్వాల, తెలిపారు.ప్రభుత్వ అధికారులు చేపట్టే వార్డుల విభజన పారదర్శకంగా ఉండాలని కొత్వాల, కోరారు. ఈ కార్యక్రమంలో,మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఐ ఎన్ టి యు సి. జిల్లా అధ్యక్షులు ఎస్ ఏ. జలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, ఎస్ వి ఆర్ కె. ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, మిరియాల కమలాకర్, చాంద్ పాషా, కందుకూరి రాము, వై,వెంకటేశ్వర్లు, మాలోత్ కోటినాయక్, బత్తుల వెంకటేశ్వరరావు, వాసుమల్ల సుందర్ రావు, డిష్ నాగేశ్వరరావు, కటుకూరి శేఖర్, జొన్నాడ కృష్ణ, మస్నా శ్రీనివాస్, సాంబయ్య, బాషా, నందిగామ జయరాజ్, కొత్తపల్లి రవి, శనగ రామచందర్, అశ్విన్, అలెక్స్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో మాదిగ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం కల్పించాలి

## - తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం - హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్

హుజురాబాద్ జూన్ 06 (తెలంగాణ పత్రిక) విస్తరణ చేపట్టితే మాదిగ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాచపల్లి సాగర్ రాచపల్లి వంశీ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నతమైన పదవులు, మంత్రి పదవులు మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వకుండా అణిచివేత ధోరణి ప్రదర్శిస్తున్నాయని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంత్రి పదవి మాల సామాజిక వర్గానికి చెందిన సుద్దాల దేవయ్యకు మంత్రి పదవి ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ మంత్రివర్గంలో అదే మాల సామాజిక వర్గానికి చెందిన కొప్పుల ఈశ్వర్ కు మంత్రి పదవి ఇవ్వడం జరిగిందన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన తాటికొండయ్య రాజయ్యకు మంత్రి పదవి ఇచ్చినట్టే ఇచ్చి తనకు తెలియకుండానే మంత్రి పదవి నుండి తొలగించి మాదిగ సమాజాన్ని అవమాన పర్చడం జరిగిందన్నారు. మాదిగ సామాజిక వర్గంపై కపట ప్రేమ చూపిస్తూ అధిక సంఖ్యలో ఉన్న ఓట్లను దండుకోవడం తప్పా మాదిగ సామాజిక వర్గాన్ని సామాజికంగా ఎదుగనివ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన సౌమ్యుడు విద్యావంతుడు గత పది సంవత్సరాలు జిల్లా అధ్యక్షునిగా ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు చోటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు రాచపల్లి వంశీ కుమార్, రాచపల్లి రమేష్, రాచపల్లి రాజశేఖర్, చంద్రగిరి రజినీకాంత్, చంద్రగిరి కుమార్, రాచపల్లి కళ్యాణ్, రాచపల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా బడి బాట కార్యక్రమం

## బిజెపి పార్టీ మండల పట్టణ శాఖ నాయకులు ఆరోపణ



నార్సింగి జూన్ 06 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గ్రామ సభలతో ప్రారంభించామని మండల విద్యాధికారి గంగా బాయ్ తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేస్తామని అన్నారు.బడి ఈడు పిల్లలు అందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని,మంచి భవిష్యత్తు కొరకు అందరూ సహకారం అందించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పాఠ్య,నోట్ పుస్తకాలు,పౌష్టిక మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని గ్రామ ప్రజలకు వివరించారు. కొస మెరుపు:- ఇదిలా ఉ ండగా మండల కేంద్రంలో నార్సింగి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమం ఉదయం 9:30 ని ప్రారంభిస్తామని మండల విద్యాధికారి ప్రకటన చేసి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 8:30 కే కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు రాకుండానే ప్రారంభించి,9 గం లకే పూర్తి చేశారని బీజేపీ మండల శాఖ నాయకులు ఆరోపించారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంపై తొలి రోజే నిర్లక్ష్యం చేయడం ఏంటని,విద్యార్థుల చదువుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇలా తూతూ మంత్రంగా నిర్వహించడం లో వారి చిత్తశుద్ధిని నాయకులు,తల్లి దండ్రులు ప్రశ్నిస్తున్నారు.ఈ విషయమై పై అధికారులు స్పందించి బడిబాట కార్యక్రమాన్ని నిర్లక్ష్యంగా నిర్వహించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల,పట్టణ శాఖ నాయకులు,తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

## తహశీల్దార్ మారుతిరెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 6రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ లింగన్నపేట గ్రామలలో మూడోరోజు రైతు వేదిక లో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని తహశీల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. రైతులు ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తు రూపంలో ఇవ్వాలని సూచించారు. జూన్ మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయని అన్నారు.భూభారతి రెవెన్యూ సదస్సులో ఈరోజు రెండు గ్రామాలలో 72 దరఖాస్తులు వచ్చాయని ఆయన




తెలిపారు.దరఖాస్తులను అన్ని పరిశీలించి ఉన్నత అధికారులు తెలిపిన విధంగా సమస్యలన్నీ కూడా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10న బీసీ సదస్సుకు మల్లన్న రాక

ఖమ్మం జూన్ 6 (తెలంగాణ పత్రిక) ఖానాపురం హవేలీ, పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో పొడకంటి రాంబాబు అధ్యక్షతన 42% బీసీల రిజర్వేషన్ అమలు కొరకు జూన్ 10న ఖమ్మంలో ఎంబి గార్డెన్ లో జరుగు సదస్సు జయప్రదం కోరుతూ కరపత్ర ఆవిష్కరణ జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అటువంటి పాల్వంచ రామారావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న ఈ సదస్సుకు హాజరు కావడం హర్షించదగ్గ విషయమని బీసీలు గనుక ఈ 42 శాతం రిజర్వేషన్ను దక్కించుకోకపోతే అంతకంటే పేదరికం అంతకంటే అవమానము ఏముండదని ఇకనైనా రాజకీయాలకు అతీతంగా బీసీ సమాజం ఐక్యం కావాల్సిన సందర్భం ఉంది కనుక దానిలో భాగంగా జరిగే ఈ సదస్సును బహుజన ప్రజానీకం అందరూ జయప్రదం చేయాలి అని అన్నారు . ఆకుల గాంధీ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని భయంకరమైన కుల వ్యవస్థ కొనసాగుతుందని ఒకటి రెండు కులాల మధ్యనే రాజ్యం బందీ అయిపోయిందని వాపోయారు మనం ఐక్యమయ్యేందుకు జరుగు బహుజన సదస్సులను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి బీసీ బిడ్డపై ఉంది అని అన్నారు . ముదిరాజ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు మాట్లాడుతూ బీసీలు తక్షణమే కమ్మారెడ్ల యలమలు పార్టీలను విడకపోతే మన జాతులకు మనము ద్రోహం చేసిన వాళ్లమవుతామని తక్షణమే ఆ పార్టీలను వీడాలని సూచించారు . రేపు జరగబోయే ఈ సదస్సును ముదిరాజ్ సోదరులు జయప్రదం చేయాలని



కోరారు . తీన్మార్ మల్లన్న టీం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దప్రోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గారితో పాటు రిటైర్ జస్టిస్ చంద్ర కుమార్ కూడా బీసీ రిజర్వేషన్ సదస్సు రావటం ఆశించదగ్గ విషయమని ఈ సదస్సు ద్వారా ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఖమ్మం జిల్లా బహుజన ప్రజానీకం ఒక సంకేతం ఇవ్వబోతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం టౌన్ అధ్యక్షులు చేమలదారి విశ్వనాథం గౌడ్, జిల్లా నాయకులు మల్లన్న టీం కొండేటి శ్రీనివాస్ ,పి ఆర్ దేవి , టీవీ రాజు , సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు స్వర్ణకుమార్ , పసుపులేటి నాసరయ్య , పెరుగు వెంకటరమణ యాదవ్ , మట్టి ప్రసాద్ , దక్కలి సురేష్ తదిరులు పాల్గొన్నారు.

# వరల్డ్ నెంబర్ 1 లీడర్ ప్రధాని మోదీ....

కరీంనగర్ తెలంగాణ పత్రిక జూన్ 6:11 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, గ్లోబల్, వరల్డ్ మోస్ట్ పాపులర్ నంబర్ వన్ లీడర్ స్థానంలో ప్రధాని మోదీ ఉన్నారని, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో 2014 నుండి మోడీ ప్రభుత్వ పాలన విజయవంతంగా కొనసాగుతుందని బిజెపి నాయకులు, తిమ్మాపూర్ మండలం ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశానుసారం , రాష్ట్ర పార్టీ సూచన మేరకు, 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం – సంకల్ప సాకారం పేరిట తిమ్మాపూర్ మండలంలో చేపట్టాల్సిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జ సతీష్, అధ్యక్షత వహించిన బొంతల కళ్యాణ్ చంద్ర లు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నాయకత్వంలో భారతదేశ దిశా దశ మారిందన్నారు. ఆత్మనిర్భార్ భారత్ , మేకిన్ ఇండియాతో దేశం తిరుగులేని శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న సంచలన, చారిత్రక నిర్ణయాలు దేశాన్ని ప్రగతి పతంలోకి తీసుకువెళ్లాయన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఉగ్రవాదుల స్థావరాలను మట్టు పెట్టి ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు వెన్నులో వణుకు పుట్టించి దాయాదిదేశంపై సాధించిన చారిత్రక విజయంతో దేశ కీర్తి , ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే 11 ఏళ్ల మోదీ విజయవంత పాలన ప్రస్థానంపై జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ... సంకల్ప సాకారం పేరిట పలు కార్యక్రమాలను , ప్రోగ్రాంలను చేపట్టాలని జాతీయ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ ప్రోగ్రాంలన్నీ బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ప్రధానంగా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 15 రోజులపాటు తమ తమ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ముఖ్యంగా అమ్మ పేరిట ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు . అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను చేపట్టాలని , పార్టీ సూచన పత్రంలో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేపట్టాలని సందర్భంగా పిలుపునిచ్చారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. సమావేశానంతరం అనంతరం శ్రీ తపాలా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ కళ్యాణమండప ప్రాంగణం వద్ద బిజెపి శ్రేణులు పలు మొక్కలు నాటారు.

# అయోమయంలో ఆర్టీసీ అద్దె రూములు

## (పొన్నం ప్రభాకర్ అన్న ) మా గోడును ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదు ?

భీమదేవరపల్లి మండల ప్రతినిధి: జూన్ 6:(తెలంగాణ పత్రిక)2024 నవంబర్ లో కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ కార్యాలయంలో హుజురాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలోని ముల్కనూర్ ఆవరణ లోని ఖాళీ ప్రదేశంలో 18 షాపులకు గాను ఓపెన్ టెండర్ల ద్వారా అద్దె నిర్ణయించి2025 ఏప్రిల్1,2030 మార్చి31 వరకు ఇవ్వడం జరిగినది ఆర్టీసీ సివిల్ ఇంజనీర్స్ వారు ఇచ్చిన కొలతల ప్రకారం ముల్కనూర్ బస్టాండ్ లో 18 షాపులకు స్థలం కేటాయించారు. ఆర్టీసీ ఇచ్చిన నిబంధన ప్రకారం అద్దె రూములు నిర్మించడం జరుగుతుంది కానీ గత రెండు నెలల క్రితం హుజురాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న ముల్కనూర్ బస్ స్టేషన్ హనుమకొండ ఆర్టీసీ బస్ డిపో పరిధిలోకి కి మార్పు కావడంతో ముల్కనూర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో లో టెండర్ ద్వారా వచ్చిన 18 షాపులకు నీరు కరెంటు డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వారు ఏ డిపో మేనేజర్ కి వారి సమస్య ఎవరికీ చెప్పాలో అర్థం కాక అయోమయంలో పడుతున్నారు. కోస మెరుపు ఈ ముల్కనూర్ బస్ స్టేషన్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో ఉండడం ఇప్పటికైనా వీరి సమస్యను త్వరగా పరిష్కరించాలని టెండర్ ద్వారా వచ్చిన షాప్ యజమానులు, గౌడ బాలాజీ గౌడ, చంద్రబాబు, ఎర్రోజు రమణాచారి, బుగ్గ సుధీర్ కుమార్, గంప రమేష్ గజ్జల రమేష్, పోగుల శ్రీకాంత్ ,శనిగరపు సదానందం ,గుడి కందుల రాజేందర్, గుడికందుల భద్రయ్య, శనిగరపు సదానందం తాళ్ల పెల్లి శ్రీనివాస్, సుధాకర్, బైరి రాజు ,వంగ శ్రీనివాస్, లు కోరుతున్నారు.

# మెకార్థీయిజం వైపుగా..



ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం స్వేచ్ఛగా భావాలను వ్యక్తం చేస్తున్నవారిని అణగదొక్కుతున్న తీరు చూస్తుంటే 1950 దశకంలో సెనేటర్ జోసెఫ్ మెకార్థీ నాయకత్వంలో ప్రజాస్వామ్యవాదులపై సాగిన వికృతమైన వేట గుర్తుకొస్తోంది. ఆ వేటలో ఒక తరానికి చెందిన మేధావులపై, కళాకారులపై కమ్యూనిస్టులన్న ముద్ర వేసి వారిని బలిపశువుల్ని చేశారు. అంతే కాదు. దాని ప్రభావం అమె రికా దేశపు సృజనాత్మక జీవితాన్ని దశాబ్దాలపాటు దెబ్బతీసింది. డేనియల్ హమ్మెట్, డాల్టన్ ట్రంబో, బెర్టోల్ట్ బ్రెక్ట్, చార్లీ చాప్లిన్ వంటి ప్రముఖ కళాకారులు, రచయితలు, లారెన్స్ క్లీన్, రిచర్డ్ గుడ్విన్, ఇ.హెచ్ నార్మన్, డేనియల్ థార్నర్, మోసెస్ ఫిన్లే, ఒవెన్ లాట్టిమోర్ వంటి విద్యావేత్తలనే గాక, అణుబాంబును తయారు చేయడంకోసం అమెరికా తలపెట్టిన మాన్‌హటన్ ప్రాజెక్టుకు నాయ కత్వం వహించిన రాబర్ట్ ఒపెన్ హీమర్, జె.ఎం.కీన్స్‌తో కలిసి బ్రెట్టన్‌వుడ్ సంస్థలను స్థాపించడంలో ముఖ్య పాత్ర పోషించిన హారీ డెక్స్టర్ వైట్ వంటి వారిని సైతం మెకార్థీయిజం బలి తీసుకుంది. అమెరికాలో కమ్యూనిజం వ్యాప్తి కోసం సాగిన ప్రయత్నాలపై శోధించడానికి ఏర్పాటు చేసిన పలు కమిటీల ముందు వీరంతా హాజరై తమ సంజాయిషీలను ఇచ్చుకోవలసిన స్థితి ఏర్పడింది.

ఈ విధంగా నిరాధారమైన అనుమానాల ప్రాతిపదికన సాగిన వేధింపుల, అణచివేతల పర్యవసానంగా అమెరికా చాలా భారీగా కోల్పోయింది. మెకార్థీయిజం కారణంగా తూర్పు, ఆగేయ ఆసియా దేశాల మీద విశేష పరిజ్ఞానం ఉన్న మేధావులను అమెరికా కోల్పోయింది కనుకనే ఆ దేశం వియత్నాం యుద్ధంలో ఇరుక్కుని చేదు అనుభవాలను చవి చూడవలసి వచ్చిందని కొందరు విమర్శ కులు భావించారు. ఆ మేధావులనే గనుక కాపాడుకుని వున్నట్లయి తే అమెరికా వియత్నాం ఊబిలో కూరుకుపోయి వుండేదికాదని వారు అభిప్రాయపడ్డారు. అప్పటి మెకార్థీయిజంతో పోల్చి ప్రస్తుతం ట్రంప్ చేపడుతున్న వేధింపు చర్యలూ అదేమాదిరిగా ఉన్నాయని చాలామంది భావిస్తున్నారు. కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ బ్రూస్ హిగ్గిన్స్ ఈ అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తున్నారు. కేవలం కొద్దిపాటి కేసుల్లో అరెస్టులు, స్వదేశాలకు తిప్పి పంపడాలు వంటివి జరిగినంత మాత్రాన ఏకంగా మెకార్థీయిజం తిరిగి వచ్చేసిందని భావించడం అతిగా చూడడమే అని మొదట అనిపించవచ్చు. పైగా ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం తన దాడులకు అక్ష్యాలుగా అమెరికా పౌరులు కానివారిని మాత్రమే ఎంచుకుంది. కాని మెకార్థీయిజం అమలు జరిగిన కాలంలో విదేశీయులే కాకుండా, అమెరికన్ పౌరులు కూడా దాని దాడులకు గురయ్యారు.

అయితే, ఇలా సర్దిచెప్పుకున్నంత మాత్రాన అంతా బాగానే ఉ ందనుకోలేం. ప్రస్తుతానికి మహమ్మద్ ఖలీల్ కేసు ఒక్కటిగానే కనిపించవచ్చు. కాని అటువంటి కేసులు వేలాదిగా తలెత్తే పరిస్థితి ఉంది. మహమ్మద్ ఖలీల్ ఒక అమెరికన్ విద్యార్థి. అతడికి గ్రీన్‌కార్డు ఉంది. అమెరికన్ పౌరురాలిని అతడు వివాహం చేసుకున్నాడు. ఆమె ఎనిమిదో నెల గర్భంతో ఉంది. కాని ఖలీల్‌ని అరెస్టు చేశారు. అతడిని స్వదేశానికి తిప్పి పంపేయబోతున్నారు. గాజా భూభాగం మీద సాగిన జాతి హననాన్ని ఖండిస్తూ కొలంబియా విశ్వవిద్యాల యంలో జరిగిన ప్రదర్శనకు నాయకత్వం వహించడమే ఖలీల్ చేసిన నేరం అని ఆరోపిస్తున్నారు. ఇలా మొదట గ్రీన్ కార్డులు ఉ న్నవారిని లక్ష్యంగా చేసుకుని తిప్పి పంపేయడం పూర్తయిన తర్వాత నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్న అమెరికన్ పౌరుల వంతు వస్తుంది. "విదేశీ ఉగ్రవాదాన్ని" సమర్థించినందుకు వారినీ శిక్షిస్తారు.

స్వేచ్ఛగా తమ భావాలను, నిరసనలను వ్యక్తం చేసినందుకు కొందరిపై వేధింపులకు, అణచివేతలకు పూనుకోవడం ఒకసారి మొదలయ్యాక ఆ అణచివేతలు ఏదో ఒక్క సెక్షన్ ప్రజానీకానికే పరిమితం అవుతాయని అనుకుని స్థిమితపడలేం. అందుచేత అమెరికాలో మెకార్థీయిజం తరహాలో అణచివేతలు, వేధింపులు మొదలయ్యాయని మనం భావించడంలో తప్పు లేదు.

వాస్తవానికి ప్రస్తుతం సాగుతున్న అనుమానితుల వేట ఆ నాడు సెనేటర్ జోసెఫ్ మెకార్థీ సాగించిన దానికన్నా ఎక్కువ దుర్మార్గంగా ఉంది. ఇప్పుడు ఖలీల్ కేసులో అమెరికన్ ప్రభుత్వం 1952లో చేసిన 'ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్' లోని క్లాజులను ఉ పయోగించడానికి తయారైంది. 'అమెరికాలో నివసించే ఏ విదేశీయుడైనా చేపట్టే కార్యకలాపాల వలన అమెరికా విదేశాంగ విధానం మీద ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని అమెరికా హెూం శాఖ కార్యదర్శి భావిస్తే అటువంటి వ్యక్తిని వెంటనే అమెరికా నుండి వెనక్కి పంపేయవచ్చు' అని ఆ చట్టంలో ఉంది. దాని ప్రకారం ఏ విదేశీయుడైనా,

అతడికి లేదా ఆమెకు వీసా ఉన్నా, గ్రీన్ కార్డు ఉన్నా సరే అమెరికన్ ప్రభుత్వం అనుసరించే విదేశాంగ విధానాన్ని విమర్శించడానికి వీలు లేదు. ప్రస్తుతం ఖలీల్ కేసులో అతడు హమాస్ అనే 'ఉ గ్రవాద' సంస్థతో సంబంధాలు కలిగివున్నట్టు ఆరోపిస్తున్నారు. అలా ఆరోపించడానికి వాళ్ళ వద్ద ఏ ఆధారాలూ లేవు. దానితోబా టు ఖలీల్ 'యూదు వ్యతిరేకత'ను ప్రదర్శిస్తున్నాడని ఆరోపిస్తున్నా రు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా యూదు వ్యతిరేకత వ్యక్తం అయితే దానిపై అమెరికా పోరాడేందుకు కంకణం కట్టుకుంది. ఇప్పుడు ఇజ్రాయిల్ గాజాలో సాగిస్తున్న దారుణ మారణ కాండను గనుక విమర్శిస్తేఅది 'యూదు వ్యతిరేకత'గా పరిగణించడం జరుగుతుం ది. దానివల్ల అమెరికా విదేశాంగ విధానానికి ఇబ్బంది కలుగుతుం ది. అందుకే ఖలీల్‌ను వెనక్కి పంపేయాలని నిర్ణయించారు.

ఖలీల్ మాదిరిగా ఎవరైనా అమెరికన్ పౌరుడు గనుక వ్యవహరిస్తే, ఇజ్రాయిల్-వ్యతిరేక ప్రదర్శనల్లో పాల్గొంటే, వాళ్ళు కూడా అమెరికా విదేశాంగ విధానానికి భంగకరంగా నడుచుకున్నట్టే అవుతుంది (అమెరికా విదేశాంగ విధానం అంటే ఇక్కడ ప్రపంచవ్యాప్తంగా అమెరికా సాగించే సామ్రాజ్యవాద పెత్తనం అని మనం గ్రహించాలి.). అప్పుడు అతడిని, అమెరికన్ పౌరుడు అయినప్పటికీ, నిర్బంధంలోకి తీసుకుంటారు.

అంటే, ఇప్పుడు కొనసాగుతున్న అనుమానితుల వేట ఆనాడు జోసెఫ్ మెకార్థీ సాగించిన వేట కన్నా చాలావిస్తృతంగా సాగుతోంది. ఈ వేట కేవలం కమ్యూనిస్టులకు మాత్రమే పరిమితం అయినది కాదు. అమెరికా విదేశాంగ విధానాన్ని విమర్శించడానికి సాహసించి నవారు ఎవరైనా వారందరినీ వేటాడుతుంది. పశ్చిమాసియా ప్రాంతంలో ఇజ్రాయిల్ వలసదారులు సాగిస్తున్న దురాక్రమణ విధానాన్ని ప్రశ్నించేవారందరినీ లక్ష్యంగా చేసుకుంటుంది. మెకార్థీ యిజం ప్రచ్ఛన్న యుద్ధం (కోల్డ్ వార్) కాలంలో ముందుకొచ్చింది. రెండవ ప్రపంచయుద్ధం అనంతరం సోవియట్ యూనియన్ ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. సోషలిస్టు భావాలకు ప్రపంచవ్యాప్త ంగా ఆదరణ పెరిగింది. ఆ యుద్ధంలో సోవియట్ యూనియన్ చాలా నష్టపోయింది. తన దేశాన్ని మళ్ళీ పునర్నిర్మించుకోవాలన్న దే ప్రధాన లక్ష్యంగా అది పరిగణించింది. కాని సోవియట్ యూని యన్ ప్రతిష్టను దెబ్బ తీయడమే లక్ష్యంగా చేసుకున్న అమెరికన్ సామ్రాజ్యవాదం తీవ్ర స్థాయిలో దుష్ప్రచారానికి పూనుకుంది. సోవియట్ యూనియన్‌కు విస్తరణ కాంక్ష ఉందని, ఆ విస్తరణను అడ్డుకోవడమే తన లక్ష్యం అని ప్రచారం చేసింది. అంటే మెకార్థీయి జం అనేది ఒకానొక ప్రత్యేక పరిస్థితిలో సామ్రాజ్యవాదం అనుసరిం చిన వ్యూహంలో భాగంగా ముందుకొచ్చింది.

కాని ఇప్పుడు అమెరికా ఆధిపత్యాన్ని కాని,సామ్రాజ్యవాదాన్ని కాని ప్రత్యేకంగా ఏ దేశమూ, ఏ శక్తీ సవాలు చేయడం లేదు. అమెరికా యే ప్రపంచంలో పలు దేశాల ప్రభుత్వాల సార్వభౌమా ధికారాన్ని దెబ్బ తీసేందుకు దూకుడుగా వ్యవహరిస్తోంది. అనేక దేశాలు నయా ఉదారవాద విధానాల పర్యవసానంగా తలెత్తిన సంక్షోభంలో చిక్కుకున్నాయి. వాటికి ఆ సంక్షోభం నుంచి బైటపడే దారి తోచడం లేదు. వారిపై మోపబడ్డ ఆర్థిక దిగ్బంధనాల నుండి విమోచనకోరు కుంటున్నారు. ఈ పరిస్థితికి సామ్రాజ్యవాద దోపిడీ యే కారణం.

అయితే, ఆ దేశాలను సంక్షోభం నుండి బైటకు తేగల మార్గం ఏదీ సామ్రాజ్య వాదం దగ్గర లేదు. నయా ఉదారవాద విధానాల దివాళాకోరుతనానికి ఇది నిదర్శనం. దీనిని కప్పిపుచ్చుకోడానికి అమెరికా తన విమర్శకులందరి నోళ్ళూ మూయించడానికి తంటాలు పడుతోంది.

ట్రంప్ ప్రభుత్వం మెకార్థీయిజం కన్నా ఘోరంగా ఉండే విధానాలను చేపడుతోంది. ఇందుకు ఒక నిదర్శనం ట్రంప్ ప్రభుత్వం అక్కడి యూనివర్సిటీల మీద సాగిస్తున్న పెత్తనం. పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి మీద దాడికి పూనుకుంది. తమ ప్రభుత్వం చెప్పినట్టు నడుచుకోకపోతే కొలంబియా విశ్వవిద్యాలయానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన 450 మిలియన్ల డాలర్ల నిధులను నిలిపివేస్తామని బెదిరించింది. ఆ ఒత్తిడికి కొలంబియన్ యూనివర్సిటీ ఎట్టకేలకు తలొగ్గింది. ఈ విధంగా యూనివర్సిటీల అకడమిక్ కార్యకలాపాలను, వాతావరణాన్ని కేంద్ర ప్రభుత్వ వైఖరికి అనుకూలంగా తప్పనిసరిగా ఉండేలా చేయడం వలన అవన్నీ ప్రభుత్వ సంస్థలుగా మాత్రమే వ్యవహరించేలా దిగజారుతాయి. అక్కడ సృజనాత్మకతకు, విమర్శనాత్మక చర్చలకు ఇక తావు ఉ ండదు. ట్రంప్ విధానాలు ఈ కోణం నుండి చూసినప్పుడు మెకార్థీయిజం కన్నా మరో అడుగు ముందుకెళ్ళాయి.

ఇప్పుడు మనం చూస్తున్నది స్వేచ్ఛా భావనల మీద నయా ఉ దారవాదం సాగిస్తున్న దాడిని. ఈ దాడి 1950ల నాటి మెకార్థీయి జం కన్నా విస్తృతమైనది. నయా ఫాసిస్టు శక్తుల పాలనలో లేని తక్కిన సామ్రాజ్యవాద వేశాలలో సైతం మనం భావ ప్రకటన మీద. విమర్శ మీద దాడులను చూస్తున్నాం.

యూరప్‌లోఇప్పుడురష్యా విస్తరణవాదం గురించి బాజాలు మోగిం చేస్తున్నారు. వాస్తవానికి విస్తరణకు పూనుకున్నది నాటో దేశాలు. రష్యా సరిహద్దుల మీద మోహరించినవి నాటో సైన్యాలు. లిథువానియా సరిహద్దుల్లో మోహరించినవి జర్మన్ సైన్యాలు. కాని రష్యా దురాక్రమణకు పూనుకుంటోందని ప్రచారం చేస్తున్నారు. ఇంకోపక్క ఈ యూరోపియన్ సామ్రాజ్యవాద వేశాలన్నీ గాజా మీద ఇజ్రాయిల్ సాగిస్తున్న దుర్మార్గాలను పూర్తి స్థాయిలో బలప రుస్తున్నాయి. ఇజ్రాయిల్‌ను విమర్శించేందుకు ఎవరైనా ముందు కొస్తే వారిని"యూదు వ్యతిరేకులు" అని ముద్ర వేసి అణచివేస్తున్నా యి. జర్మనీలో అధికారికంగానే గాజాలో జరుగుతున్న మారణకాం డ గురించిన చర్చ ఏ సమావేశాల్లోనూ జరపరాదని నిషేధించారు. ఈ నయా ఉదారవాద సామ్రాజ్యవాద ప్రభుత్వాలన్నీ రాను రాను మరింత నియంతృత్వ రూపాన్ని సంతరించుకుంటున్నాయి. నయా ఫాసిస్టుల పాలనలో ఉన్న దేశాలలో భావప్రకటనా స్వేచ్ఛపై దాడి తీవ్రస్థాయిలోజరుగుతోంది.

అదే సమయంలో ఉదారవాదు లని చెప్పుకునే బూర్జువా ప్రభుత్వా లు ఉన్న చోటకూడా పరిస్థితి భిన్నంగా లేదు.ఆప్రభుత్వాలు తమ సైనిక వ్యయాన్ని పెంచుకుపో తున్నాయి. తన ప్రభుత్వం సైనిక వ్యయాన్ని పెంచుకోడానికి వీలుగా బడ్జెట్‌లో ద్రవ్యలోటుపై ఉన్న పరిమితిని ఎత్తివేస్తూజర్మనీ ఇటీవల చట్టం చేసింది. ఫ్రాన్స్, బ్రిటన్ కూడా తమ సైనిక వ్యయాలను పెంచుకు పోతున్నారు.ప్రపంచాన్ని అణచి వేయడానికి సైనికవ్యయాన్ని పెంచు కుపోయే ధోరణి సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో వ్యక్తం కావడం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో ఎన్నడూ లేదు. ఇది ప్రపంచ ప్రజలం దరికీ పెను ముప్పుగా పరిణమించగలదు.

# ఒక్క శాతం మంది వద్ద 1 మిలియన్ డాలర్లు...!

న్యూఢిల్లీ: భారతదేశంలో సగం మంది ప్రజల వద్ద రూ.3.5 ల క్షలు కూడా లేవు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 90 శాతం మంది ఒక్క నెల జీతం రాకపోతే వారు ఉండలేరని చెన్నైకి చెందిన ఫై నాన్షియల్ ప్లానర్ డి ముత్తుకృష్ణన్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వైపు చూస్తున్న సమయంలో ప్రపంచంలో ఈ సమస్య తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ముత్తుకృష్ణన్ వరుస పోస్ట్‌లలో కఠినమైన వాస్తవాలను బహిర్గతం చేశాడు. సంపద కొందరి వద్దే ఉండటం, సాంకేతిక, ఆర్థిక పలు ఇతర కారణాలతో భవిష్య త్తు మరింత దారుణంగా ఉండబోతోందని తన పోస్టులలో రాసుకొచ్చారు. ప్రపంచంలోని అత్యంత ధనిక దేశాలలో కూడా ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు.

ధనిక దేశాలు ఉన్నప్పటికీ చాలా తక్కువ మంది ధనవంతులు ఉన్నారు. ప్రపంచంలో వయోజనుల జనాభాలో కేవలం 1 శాతం మంది మాత్రమే వి1 మిలియన్ (8.6కోట్లు రూపాయలు) కంటే ఎక్కువ నగదు కలిగి ఉన్నారని తెలిపారు. ప్రపంచ జనాభాలో కేవలం 10శాతం మంది మాత్రమే జీతం అంతగా ఆధారపడి ఉండటం లేదు. మిగతా 90 శాతం మంది ఒక్కనెల జీతం రా కున్నా వాళ్లు ఆ నెల గడపలేరని పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. టెక్నాలజీతో భవిష్యత్తులో సమస్యలు తప్పవని, ఏఐ, ఆటోమేషన్, రోబోల వినియోగంతో ప్రపంచం ముందు మరిన్ని సవాళ్లు ఉత్పన్నం అవుతాయని ముత్తుకృష్ణన్ అభిప్రాయపడ్డారు.స్విట్జర్లాండ్ విషయానికొస్తే అక్కడ కేవలం ఒక శాతం మంది వద్దే దేశ సంపదలో 43 శాతం వాటా కలిగి ఉన్నారు. టాప్ 7 శాతం మంది వద్ద దేశ సంపదలో 70 శాతానికి మించి కలిగి ఉన్నారు. అసమానత అనేది ప్రతిచోటా ఉంటుంది. అయితే సగటు సంపద పరంగా చూస్తే ప్రపంచంలోనే అత్యంత ధనిక దేశంగా స్విట్జర్లాండ్ ఉంది. ఆ దేశంలో ప్రతి వయోజనుడు? పేరిట సగటున వి685,000 (సుమా రు ?6 కోట్లు) ఆస్తి కలిగి ఉన్నారని ముత్తుకృష్ణన్ వెల్లడించారు.


సగటు సంపద విషయానికొస్తే స్విట్జర్లాండ్ లో సగం మంది వద్దవి167,000 (1.4 కోట్లు) కంటే తక్కువ నగదు ఉంది. ప్రపం చంలో అందరు వ్యక్తుల సగటు సంపద వి8,654 డాలర్లు కాగా, ప్రపంచంలోని సగం మంది వద్ద 7.5 లక్షల కంటే తక్కువ నగదు కలిగి ఉన్నారు. భారత్‌లో సగటు సంపద దాదాపు వి4,000 డాలర్లు కాగా సగం మంది ప్రజలు వద్ద 3.5 లక్షల కంటే తక్కువ మొత్తాన్ని కలిగి ఉన్నారు.యూబీఎస్ గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ 2024ను ప్రస్తావించిన ముత్తుకృష్ణన్ ప్రపంచ సంపద పంపిణీ అనేది చాలా మంది అంతకంటే తక్కువే ఉందని స్పష్టం చేశారు. అమెరికా, స్విట్జర్లాండ్ లాంటి దేశాలు అధిక సగటు సంపదను కలిగి ఉన్నా, సూక్ష్మంగా పరిశీలిస్తే చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. ఉదాహరణకు అమెరికాను తీసుకుంటే సగటు సంపన్న దేశాలలో నాల్గవ స్థానంలో ఉండగా.. వ్యక్తుల వద్ద సగ టు సంపద సూచీలో 14వ స్థానానికి పడిపోయింది.

# రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్



మెదక్:తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే ఉన్న రహదారులను విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. కొత్తగా రోడ్ల నిర్మాణం కూడా చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రాలను కలుపుతూ డబులు రోడ్లు నిర్మిస్తామని రేవంత్ సర్కార్ వెల్లడించింది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా డబుల్ రోడ్డు ని ర్మాణానికిసర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.బీఆర్ఎస్ ఎమ్మెల్యే రిక్వెస్ట్‌కు స్పందించిన సీఎం రేవంత్ వెంటనే నిధులు కూడా మంజురూ చేశారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేశారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై సానుకూలంగా స్పంది ంచిన రేవంత్‌రెడ్డి.. అక్కడ వర్సిటీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చా రు. స్థలపరిశీలనకు దుబ్బాక వెళ్లాలని సీఎంవో అధికారులను ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా హబ్సీపూర్-లచ్చపేట్ మధ్య ఎప్పట్నుంచో డబుల్ రోడ్డు నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. దీనిపై కూడా సీఎంతో చర్చించారు. అక్కడ డబుల్ రోడ్డునిర్మాణం చేపడితే చాలా పల్లెలలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి సీఎం దృష్టికి తీసుకొచ్చారు.సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి డబుల్ రోడ్డు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు రూ.35 కోట్లు నిధులు మంజూరు చేశారు.హామ్ మోడల్‌లో ఆ రోడ్డును అభివృద్ధి చేస్తామని అధికా రులు తెలిపారు. తాము అడిగిన వెంటనే స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డికి దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.కాగా,గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులను హామ్ విధానం లో నిర్మిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు.

ఆ రహదారులకు ట్యాక్స్ వసూలు చేయబో మని అన్నారు. కాంట్రాక్ట ర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి మండలం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు వేయనున్నట్లు చెప్పారు. రహదారుల ద్వారానే అభివృద్ధి జరుగుతుందని.. రోడ్ల విస్తరణపై తమ ప్రభుత్వ స్పెషల్ ఫోకస్ పెట్టిందని వెల్లడించారు.




# నీటిని వృధా చేయకండి..

హాయ్ ఫ్రెండ్స్, నా పేరు జాహ్నవి శ్రీ. నీటి ఆవశ్యకత గురించి నీరే మాట్లాడితే ఎలా ఉంటుందో ఓ చిన్న ప్రయత్నం చేశాను. చూ డండి. నా ప్రియమైన మానవులకు నమస్కారం..నేనే నీరు.. అనేక చెరువులు, నదులు, సముద్రం మొదలైనవి నా వల్ల నిండిపోతాయి. ప్రతిసారీ నేను జీవులకు ప్రాణధార కావాలని ఆశిస్తుంటాను. కానీ ఇప్పుడు, మానవులు నన్ను నిరాశాజనకంగా, మురికిగా, దు:ఖంగా మారుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో నాకు తెలియడం లేదు? నాకు అర్థం కాని విషయమేమంటే..

నేను మీకు ప్రాణం ఇస్తున్నప్పుడు, మీరు నన్ను గౌరవించాలి, కృతజ్ఞతతో గౌరవంగా మెలగాలి. ఇంకా మీరందరూ నన్ను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ఎందుకంటే మీరందరూ నాపై ఆధారపడి ఉన్నారు. కానీ దానికి బదులు, మీరందరూ నాలో అనేక రసాయనాలు, ప్లాస్టిక్ వస్తువులను కలిపేస్తున్నారు. నేను మీ కోసం బయలు దేరుతుంటే, మీరు నన్ను నాశనం చేస్తున్నారు. నాకు ఎటువంటి విలువను ఇవ్వడం లేదు.

నేను మీతో లేకుంటే ఏమి జరుగుతుందో ఒకసారి ఆలోచించండి? మొత్తం ప్రపంచంలోని మానవులు సమస్యలను ఎదుర్కోవాలి. కాబట్టి, నా ప్రియమైన మానవులారా, నీటిని వృధా చేయకండి, ఇప్పటికైనా మేల్కొనండి.. అలాకాక పాత పద్ధతినే ఇంకా కొనసాగిస్తే.. ఈ ప్రపంచం నీరు లేక నాశనమైపోతుంది. ఇకనైనా జాగ్రత్తపడండి. నీటిని వృధా చేయకండి.

## లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు






పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 06 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామంలోని శ్రీ.శ్రీ.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ శిఖర ధ్వజస్తంభ, రాజ గోపుర జయ విజయ సహిత గరుడాళ్వార్ పునః ప్రతిష్ఠా మహోత్సవ పుష్కర కుంభాభిషేకంలో శుక్రవారం రోజున ఉదయం స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు నాయకులతో ముఖ్య అతిథిగా పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్ట చేసి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సీ.జి.ఎఫ్ నిధుల ద్వారా 40 లక్షల రూపాయలతో ఆలయ శిఖర, ధ్వజ స్తంభం రాజ గోపుర పునః ప్రారంభ పనులను ప్రారంభించారు.ముందుగా ఎమ్మెల్యే విజయరమణ రావు కి ఒగ్గు డోలు వాయిద్యాలతో తమ్మెల సన్నాయిలతో మరియు పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యేకి ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు శాలువ కప్పి వేద మంత్రాలతో అర్వచనం చేసి స్వామి వారి ప్రతిమను అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, బొక్కల సంతోష్, సాగర్, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీపతి సుమన్,మాజీ ప్రజా ప్రతినిధులు,నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,శ్రీధర్, తూముల మహేష్, అశోక్, భక్తులు, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి...

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూన్ 6 (తెలంగాణ పత్రిక): ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందిన ఘటనమండలంలోని పిప్రి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రైతు పాడిద పెద్ద భోజన్నకు చెందిన గేదె మేత మేస్తూ తాట్ల నాగేష్ వ్యవసాయ భూమిలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు ప్రమాదవశాత్తు తగలటంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. దీని విలువ రూ. 75000 వేలకు పైగా ఉంటుందని రైతు వాపోయాడు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు భోజన్న కోరాడు.



## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగు బిల్లులకై,కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేత..



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 06) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన రంగం సిఐటియు ఆధ్వర్యంలో దాదాపు 5 నుంచి 6 నెలల మేస్ చార్జీలు, కోడిగుడ్ల బిల్లులు, అలాగే వేతనం దాదాపు నాలుగు నెలల నుంచి పెండింగ్లో ఉన్నవి. దీనివల్ల కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరి కొద్ది రోజుల్లో స్కూలు తిరిగి ప్రారంభం అవుతున్న సందర్భంగా వంట చేయడానికి చేతులో డబ్బులు లేనందున విద్యార్థులకు భోజనాలు పెట్టే పరిస్థితి లేదు. అదేవిధంగా ప్రభుత్వం వేతనం 10000, రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి 15 నెలలు పూర్తికావస్తున్న కూడా ఎక్కడ కూడా అమలుకు నోచుకున్న పరిస్థితి లేదు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే వేతనం 2000, కూడా దాదాపు నాలుగు నెలల .నుంచి కార్మికులకు ఇవ్వడం లేదు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం



స్పందించి సరైన సమయంలో మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా సిఐటియు పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది. కావున కార్మికులకు రావాల్సిన 5 నెలల పెండింగ్ మెస్ చార్జీలు, కోడిగుడ్ల బిల్లులు వెంటనే అందించి, వేతనం 10000 ,రూపాయలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి, మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు కార్మికులు వసంత, సత్తవ్వ, పద్మ, ఎల్లవ్వ, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట.. కార్యక్రమం ప్రారంభం..

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-జూన్ 06 :- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామం లో శుక్రవారం రోజున గ్రామ పాలనధికారి ఆడే మహేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణములో గ్రామసభను నిర్వహించి గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామ ప్రజలకు యువతకు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లోనే,నాణ్యమైన విద్య లభిస్తుందని,విద్యార్థుల శారీరక, మానసిక ఉల్లాసానికి, ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందని ఈ సమావేశంలో ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి , కేదారేశ్వర , సంజీవరెడ్డి,మల్లేష్ , రవికాంత్ రెడ్డి , శ్రీనివాస్ , సుజనా , విద్యార్థులు పోషకులు, అంగన్వాడీ టీచర్స్ శకుంతల, సులోచన, ఆయాలు రేఖబాయి, వనిత తదితరులు పాల్గొనడం జరిగింది.





## ఈ ప్రభుత్వం కు ఆదాయం మీద ఉంచిన చిత్తశుద్ధి రాజన్న కోడెల మీద లేకపోవడం బాధకారం



**- రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, జూన్, 6, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ నేతృత్వంలో తిప్పాపురం దేవస్థానం గోశాల పరిశీలించారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం కు ఆదాయం మీద ఉంచిన చిత్తశుద్ధి కోడెల సంరక్షణ మీద ఉంచకపోవడం బాధాకరమన్నారు ఇక్కడి పరిస్థితులు చూస్తుంటే హృదయ వికారంగా కోడెలు నిత్యం చనిపోవడం వాటికి దానా కూడా సరిగ్గా పెట్టకపోవడం చిన్న కోలాగలు పెద్ద కోలాగలను కలిపి ఒకే షెడ్ లో ఉంచడం వలన ఇబ్బందులకు గురై మృత్యువాత పడుతున్నాయని మండిపడ్డారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వారం పది రోజుల్లో పరిస్థితుల్ని పూర్తిగా చకదిద్దకపోతే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు వారి వెంట రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి వివేక్ రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**- గూడూరు మాజీ సర్పంచ్, ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ కి చెందిన, హెచ్చు. కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలిసిన తక్షణమే వెళ్లి, చిత్ర పటానికి పూలతో నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సదానంతరం తక్షణ సహాయంగా 50%ని్త్ర% బియ్యం అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్. వారితోపాటు మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు



హెచ్. శివ, హెచ్. సునీల్, నమిలి రమేష్, తూళ్ళ లక్ష్మణ్, ముక్తేశ్వర్, ప్రశాంత్, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సు

**- ఎమ్మార్వో సత్యనారాయణ రావు**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-జూన్ 06 :-ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామం లో గురువారం రోజున తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా మూడు గ్రామాల రైతులు నుండి 40 వినతి పత్రాలు వచ్చాయని తాహసిల్దార్ సత్యనారాయణ రావు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి భూ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న రైతుల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు...ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోపాటు, సర్వాయర్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మోహన్, క్రాంతి, రికార్డ్ అసిస్టెంట్ మనోజ్,ధరణి ఆపరేటర్ శ్రీనివాస్ అటెండర్ మహ్మద్ పాషా పంచాయతి సెక్రటరీ ఆడే మహేందర్, ఏఈవో సుప్రియ, కరోబారి సుభాష్ తో పాటు పలు గ్రామాల రైతులు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు...





## 8వ తేదీన కోడెల పంపిణీ...

**- అనారోగ్యం, గాయాలపాలైన జీవాలకు మెరుగైన చికిత్స అందించాలి.**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**
**వేములవాడ తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ.**

వేములవాడ, జూన్ ,6, తెలంగాణ పత్రిక.ఈ నెల 8వ తేదీన ఆదివారం వేములవాడ తిప్పాపూర్ లోనిగోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణను పరిశీలించారు. అనారోగ్యానికి గురైన కోడెలకు అందిస్తున్న చికిత్స పై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గోశాల ఆవరణలో పాడైన , నిరుపయోగంగా ఉన్న ఎండు గడ్డి మొత్తం తొలగించాలని అధికారులను ఆదేశించారు. గోశాలలోని పెద్ద కోడెల ద్వారా గాయాలపాలైన చిన్న కోడెల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రక్తస్రావాన్ని శుభ్రం చేస్తూ అయోడిన్ ఇతర మెడిసిన్లు అందజేయాలని ఆదేశించారు.క్రిటికల్ కండిషన్ లో ఐదు కోడెలుగోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న 17 కోడెల లో ఐదు జీవాల పరిస్థితి క్రిటికల్ కండిషన్లోహాఉన్నాయని పశు వైద్యాధికారులు తెలిపారు. వాటికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ గాని ఆఫ్లైన్లో స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్



కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రజలు, రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ %ట్ట్రజూం://తీుయిుఅయిుంఅతీఎఅశ్రీశ్రీఖ్.వశ్రీుఅస్త్రుఉు.స్త్రశీజ.అ అ%/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్ కు మద్దతు పలుకుతున్నారు: భాజపా

**-ప్రపంచ దేశాలు శభాష్ మోడీ అంటున్నాయి**
**-కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి**

పాలకుర్తి,జూన్07(తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ మండల సమావేశం మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన సోమేశ్వర వేడుకల మందిరంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ హాజరై మాట్లాడుతూ..కేంద్రప్రభు త్వం,ప్రధాని నరేంద్ర మోడీ నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,అమలు చేస్తున్నారని,ఆ సంక్షేమపత కాలతో దేశంలోని నిరుపేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే కాకుండా దేశం కూడా ఆర్థికంగా ప్రపంచంలో నాలుగో స్థానానికి చేరుకుంది అని,ఇటు దేశంలోని ప్రజల సంక్షేమం చూడటమే కాకుండా అటు దేశ భద్రతకు సంబంధించిన అంశాలలో, ఆపరేషన్ సిందుర్ విషయంలో కూడాధైర్యంగా,ముందుచూపుతో దాయాది దేశం పాకిస్థాన్ కి చుక్కలు చూపిస్తూ ప్రపంచ దేశాలతో శభాష్ మోడీ అనిపిస్తుంటే దేశంలో ఉండే కాంగ్రెస్ నేతలు మాత్రం పాకిస్థాన్ కి మద్దతుగా సొంత దేశం, మోది పై తప్పుడు ప్రచారం చేయడం సరైనది కాదు అనిఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు పద్ధతి మార్చుకోవాలని సూచించారు



,పదకొండు సంవత్సరాల మోడీ పాలనలో దేశంలో జరిగే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు దుంపల సంపత్, తాజా మాజీ ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ ఈర్ల రాజు, ఓ బి సి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు కాసోజు సమ్మేచారి, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజ్, కార్యక్రమం కో కన్వీనర్ ఘనగాని రాజు, పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్, మండల ఉపాధ్యక్షుడు బోనగిరి శ్రీను, మామిండ్ల వెంకన్న, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు లకావత్ రవి, నునావత్ శంకర్, మొగిలి వంశీ, బెల్లి సతీష్, పిట్టల సైదులు, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో బడిబాట కార్యక్రమం...

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా . వాంకిడి మండలంలో. తేదీ.06/06/25. శుక్రవారం రోజునబడిబాట కార్యక్రమంలో భాగంగా వాంకిడి గ్రామపంచాయతీ కార్యలయంలో కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ మాట్లాడుతూ విస్తృతంగా బాడిబాట కార్యక్రమన్ని నిర్వహించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించరు ఈ కార్యక్రమంలో. ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ముడుపుల మత్తులో అధికారులు, పక్కదోవ పడుతున్న రేషన్ బియ్యం..



తల్లాడ ( తెలంగాణ పత్రిక) జూన్ -6జోరుగా సాగుతున్న రేషన్ బియ్యం దందా, పట్టించుకోని సంబంధిత అధికారులు. రూ 15 కు విక్రయాలు. సామాన్యుడు సన్నబియ్యం తినేలా కోరుకున్న ప్రభుత్వం. అమ్ముకుంటున్న ప్రజలు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరుగుతుందని వాపోతున్న సామాన్య ప్రజలు.అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎవరికి అందాల్సిన ముడుపులు వారికి అందినప్పుడు ప్రజలతో పని ఏముందని నేటిజెన్లు కామెంట్ చేస్తున్నారు..

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్యాట్నీ నాలా పై ఆక్రమణలును హైడ్రా కూల్చివేతలు





సికింద్రాబాద్/కంటోన్మెంట్/జూన్ 06 తెలంగాణ పత్రిక :సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని బేగంపేట ప్యాట్నీ నాలా పరివాహక ప్రాంతంలో ఆక్రమణలపై హైడ్రా అధికారులు కొరడా ఝుళిపించారు..నాలాను అనుకొని ఉన్న భవనాలను అధికారులు జేసీబితో కూల్చి వేశారు.నిన్న బేగంపేట ప్యాట్నీ నాలాను హైడ్రా కమిషనర్ రంగనాథ్,కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాలాలు ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించిన 12 గంటల్లోనే అధికారులు కూల్చివేతలు చేపట్టారు.ప్యాట్నీ నాలా విస్తీర్ణం కుచించుకుపోవడంతో వర్షం వస్తే భారీగా వరద నీరు పలు కాలనీలో ఇళ్లల్లోకి ప్రవేశిస్తుండటం తోప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించిన అధికారులు కూల్చివేతలు చేపట్టారు..ఈ కార్యక్రమం లో జిహెచ్ఎంసి, రెవిన్యూ,కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు,హైడ్రో అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# మూడు ఆవులు కాపాడిన బిజెపి నాయకుడు ఏనుగుల తిరుపతి





సికింద్రాబాద్/కంటోన్మెంట్/జూన్ 06 తెలంగాణ పత్రిక :బక్రీద్ పండుగ సమీపిస్తున్న తరుణంలో చెక్ పోస్ట్ పెట్టి గోవుల అక్రమ రవాణా అరికట్టాలని,ప్రభుత్వాని,పోలీస్ అధికారులకు బిజెపి నాయకుడు ఏనుగులు తిరుపతి విన్నవించారు..శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బిజెపి నాయకులు ఏనుగుల తిరుపతి గురువారం రాత్రి నగరానికి వచ్చే టైం లో మెహిదీపట్నం పీవీ నరసింహ రావు ఫ్లైఓవర్ నుంచి వెళ్లవలసిన లారీ కింద నుంచి అత్తాపూర్ వెళ్ళటంతో లారీ డ్రైవర్ అనుమానాస్పదంగా వ్యవహరించటంతో బిజెపి నాయకుడు ఏనుగుల తిరుపతి వారిని ఫాలో అవుతూ ఉండగా ఆ లారీలో తారుబల్ల కప్పి ఉండటంతో వాటిలో ఏదో ఉన్నట్టే గుర్తించారు. అశోకా లైలాండ్ వాహనం నెంబర్ టి.ఎస్ 12 యుడి 6641 లారీ గల్లీలో లోపల తిప్పుకుంటూ వెళుతున్న ఆ వాహనదారుడు లారీని పక్కకి ఆపి లారీ డ్రైవర్ ను ప్రశ్నించడంతో లోన మూడు గోవులు ఉన్నట్టే గుర్తించారు. దీంతో తీగ లాగతే డొంక కదిలినటు అయినది, వెంటనే 100 నెంబర్ కి డయల్ చేయడంతో అత్తాపూర్,రాజేందర్ నగర్ పోలీసులు కి సమాచారం ఇచ్చిన విషయం తెలియ జేశారు.వెంటనే పోలీసులు అత్తాపూర్ 198 పిల్లర్ వరకు చేజ్ చేసి సంఘటన స్థలానికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నాని విచారించగా తానే ఆవులను వేరే ప్రాంతానికి తీసుకుని కెళ్తున్నాం అన్ని చెప్పారు. దీంతో లారీ,లారీడ్రైవర్ ను పోలీసు స్టేషన్ తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆ మూడు అవులను గోశాల తరలించారు..ఈ కార్యక్రమంలో హరిజిత్ సింగ్,మణి,వరుణ్ సాయంతో ఆవులును కాపాడమని తిరుపతి అన్నారు..

# నిజాంపూర్ (కే) పాఠశాల కరపత్రాన్ని ప్రదర్శించిన ఎస్సిఆర్టి డైరెక్టర్ రమేష్






సదాశివపేట, జూన్ 6, (తెలంగాణ పత్రిక) హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో రాష్ట్రస్థాయి మండల విద్యాధికారుల మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం తో పూర్తి అయింది .ఈ శిక్షణా కార్యక్రమంలో నిజాంపూర్ (కె)ప్రాథమిక పాఠశాలలో 2024 -2025 విద్యా సంవత్సరంలో జరిగిన కార్యక్రమాలను తెలియజేసే కరపత్రాన్ని ఎస్సిఆర్టి డైరెక్టర్ రమేష్, సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మ, ఆర్జెడి విజయలక్ష్మి ప్రదర్శించారు. నిజాంపూర్ (కె) ప్రాథమిక పాఠశాలలో మే మొదటివారం లోనే ముందస్తు బడిబాట నిర్వహించి అడ్మిషన్లు పూర్తి చేసినందుకుగాను మండల విద్యాధికారి శంకర్ ను నిజాంపూర్( కే) పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోట్రు.రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఎంఈఓల శిక్షణ సమావేశంలో జరిగిన బెస్ట్ ప్రాక్టీసేస్ ప్రదర్శనలలో నిజాంపూర్ (కె) పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోట్రు.రామకృష్ణ మరియు ఉపాధ్యాయురాలు సునీత ల ప్రదర్శనకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్,ఆర్జేడి విజయలక్ష్మి, ఎస్సిఆర్టి సురేష్ బాబు,మధుసూదన్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు .

# మేడిన్ చైనా' విడిభాగాల కోసం బారులు తీరుతున్నాం

మన ఆటోమొబైల్ పరిశ్రమ చైనా నుంచి రావాల్సిన ఒక చిన్న పరికరం కారణంగా ప్రస్తుతం ఆందోళన చెందుతోందంటే ఎవరైనా నమ్ముతారా? అదే నియో డిమియమ్ ఐరన్ బోరోన్ అనే మాగెట్. కార్లలో స్టీరింగ్ నుంచి బ్రేకులు, వైపర్లు, ఆడియో పరికరాల వంటి వాటికి ఇది ఎంతో ముఖ్యం. అది లేకపోతే మొత్తం కారు సిద్ధమైనా ప్రయోజనం ఉండదు. వాటి తయారీ, సరఫరాలో గుత్తాధిపత్యం ఉన్న చైనా ఏప్రిల్ నుంచి ఎగుమతుల మీద పలు ఆంక్షలు విధించింది. వాటిని దేనికి వినియోగిస్తారో ముందుగానే ఆయా దేశాలు హామీ పత్రాలు ఇవ్వాలన్నది వాటిలో ఒకటి. కొన్ని దేశాలు వాటిని కొని%ౌ% చైనాతో వైరానికి దిగిన అమెరికా, ఐరోపా దేశాలకు అమ్ముకుంటున్నాయి. దాన్ని నిరోధించేందుకే ఆ షరతు అన్నది స్పష్టం. మన దేశంలో గతంలో దిగుమతి చేసుకున్న నిల్వలు జూన్ మొదటి వారం వరకు వస్తాయని అందువలన త్వరగా తెచ్చుకొనేందుకు చైనాతో సంప్రదింపులు (పైరవీలు) జరపాలని ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ సొసైటీ, ఆటోమోటివ్ కాంపొనెంట్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు చైనా

# ప్రోటోకాల్ పాటించని అధికారులను వెంటనే సస్పెండ్ చెయ్యాలని డిమాండ్



తెలంగాణ పత్రిక. ఆసిఫాబాద్.ఆసిఫాబాద్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద తేదీ. 06/06/25. శుక్రవారం.రోజు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని, కలెక్టరెట్ కార్యాలయం ధర్నాకు దిగడం జరిగింది.ఆనంతరం ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో దోపిడీ, దగా, రౌడీ రాజకీయం ఎక్కువయ్యాయి, ప్రజా పాలనలో ప్రోటోకాల్ పాటించడం లేదని ఒక నియోజకవర్గ శాసనసభ్యులు కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ కు సంబంధించిన నాయకులకు ఎలాంటి ప్రోటోకాల్ లేని వ్యక్తులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు, భూమి పూజ చేయించడం దుర్మార్గం ఈ కాంగ్రెస్ రాక్షస పాలనలో తెలంగాణ చీకటి అంధకారమైపోయింది.కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ అధికారుల అండదండలతో అరాచకాలు చేస్తూ తెలంగాణ పరువు తీస్తూ చెలామణి అవుతున్నారు ప్రజలు అన్ని గమనిస్తున్నారని కాంగ్రెస్ కు తొందరలోనే స్థానిక ఎన్నికల్లో చరమగీతం పాడి గుణపాఠం చెప్తారని మండిపడ్డారు ప్రోటోకాల్ పాటించని సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మీ. పొన్నాల నారాయణ. కలెక్టరేట్ కార్యాలయం దగ్గర డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోవ వార్డులో ఆదమరిస్తే ప్రమాదమే కదా..!!

**- రోడ్డుకు ఎత్తుగా మ్యాన్ హెూల్**
**- కవర్ ఉన్న ప్రయోజనం శూన్యం**
**- అధికారులు నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది**



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ జూన్ 06 తెలంగాణ పత్రిక : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి లోని బోయిన్ పల్లి ఆరోవ వార్డు మెయిన్ రోడ్డుపై మ్యాన్ హెూల్ ప్రమాదకరంగా మారింది అన్ని స్థానిక ప్రజలు వాపోతున్నారు.బోయిన్ పల్లి దుబాయ్ గెట్ మంచి హస్మత్ పేట వెళ్లే రోడ్డు, స్వరాజ్ ఆర్కేడు అపా ర్టెమెంట్ ఎదురుగా ఉన్న రోడ్డు పై వాటర్ పైప్ లైన్ మ్యాన్ హెరీల్ ఎత్తు కారణంగా చాలా ప్రమాదంకరంగా మారింది. ఇది ప్రధాన రహదారి కావడంతో రోజంతా రద్దీగా వాహనదారులు, ప్రజలు ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తుంటారు.కొన్నాళ్లుగా వాటర్ పైప్ లైన్ మేన్ హెూల్ ప్రమాదకరంగా దర్శనమిస్తున్నా సంబంధిత కంటోన్మెంట్ నామినేట్ సభ్యురాలు గానీ,కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు గానీ,స్థానిక ప్రజాప్రతినిధులు గాని పట్టించుకున్న పాపాన పోలేదు,ఎవరైనా ఈ మేన్ హెూల్ ను దాటుకుని వెళ్లాల్సిందే, ద్విచక్ర వాహన దారులు ఎవరైనా ఆ వాటర్ పైప్ లైన్ మాన్ హెరీల్ తెరిచి ఉండటం ఎవరైనా పైనుంచి కింద పడితే,కాలో,చెయ్యి విరగడం ఖాయం.ఆకులు కాలేక చేతులు పట్టుకున్నట్టు, ఏదైనా ప్రమాదం జరిగాక స్థానిక ప్రజా ప్రతి నిధులు,హెచ్ఎంసి వాటర్ వర్క్స్ ,కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు స్పందించిన వ్యర్థమే అవుతుంది.తక్షణమే సంబంధిత అధికారులు మాన్ హెరీల్ ను సమాంతరంగా మరమ్మతులు చేపట్టి పైన కవర్లు పెట్టాలని,ఎలాంటి ప్రమాదం జరుగక ముందే సమస్యపరిష్కరించాలని, లేనిచో అప్పటి వరకు రక్షణ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు,వాహన దారులు కోరుతున్నారు..

# ప్రభుత్వ బడులను బాలోపితం చేయాలి



మామడ మండల్ రిపోర్టర్ జూన్ 6( తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరిటికల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం శుక్రవారం బడిబాట గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామస్తులు విడిసి సహకరించాలని ఆయన కోరారు దాంతోపాటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే ఉచితంగా ప్రభుత్వం పుస్తకాలు దుస్తులు అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం తో పాటుగా టీచర్లు విడిసి పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ప్రతిజ్ఞ

**- మండల విద్యాధికారి బుచ్చనాయక్ ఆధ్వర్యంలో**



శివంపేట/తెలంగాణ పత్రిక 06ఈరోజు శివంపేట మండలంలోని బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గోమారం , శివంపేట , మరియు చిన్న గొట్టిముక్కల పాఠశాలను సందర్శించి బడిబాట లక్ష్యాలను ఉపాధ్యాయులకు గ్రామ ప్రజలకు మండల విద్యాధికారి బుచ్చా నాయక్ వివరించడం జరిగింది. ముఖ్యంగా బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని వివరించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఆదేశానుసారము రోజువారి బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తప్పకుండా నిర్వహించి ప్రతిరోజు సాయంత్రం వరకు ఎంతమంది విద్యార్థులు పాఠశాల లో నమోదు అయ్యారు ఎం ఆర్ సి కార్యాలయానికి సమాచారం ఇవ్వవలసిందిగా ఉపాధ్యాయులకు కోరనైనది మండల విద్యాధికారి బుచ్చా నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల దోపిడీ....

బాగున్న డిజిటల్ మీటర్లను తొలగించి ప్రజల కళ్ళుగప్పి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ముందు ప్రభుత్వ కార్యాలయాలకు, ఆ తదుపరి షాపులు, పరిశ్రమలు, సంస్థలకు బిగించారు. ఇప్పుడు నివాస గృహాలకు పెడుతున్నారు. వినియోగదారుల ముందస్తు అనుమతి లేకుండా, మోసపూరిత మాటలతో, బెదిరింపులతో మీటర్లు బిగిస్తున్నారు. ఆదానీ కంపెనీకి మీటర్ల ఏర్పాటు, పదేళ్ల పాటు నిర్వహణ డి.బి.ఎఫ్.ఒ.ఒ.టి (డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్ఫర్) పద్ధతిలో కాంట్రాక్టును కట్టబెట్టారు. తొలి దశలో 41 లక్షల కనెక్షన్లకు మీటర్లు పెడుతున్నారు. దశలవారీగా రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు మీటర్లు బిగిస్తారు. ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు. విధానం మార్చే కుట్ర ఇందులో ఇమిడి ఉంది. విద్యుత్ రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రైవేటీకరణకు ఇది ఒక మెట్టు. దీని పేరే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్. సెల్ఫోన్ తరహాలో ముందుగానే డబ్బు చెల్లించి చార్జింగ్ చేయించుకోవాలి. అప్పుడే కరెంటు వస్తుంది. ముందు రూ.500 తగ్గకుండా బ్యాలెన్స్ వేయించుకోవాలి. బ్యాలెన్స్ అయిపోగానే మళ్ళీ డబ్బు చెల్లించి రీచార్జి చేయించుకోవాలి. లేనియెడల కరెంటు నిలిచిపోతుంది. చీకటే గతి. ప్రస్తుతం నెల తర్వాత రీడింగ్ తీస్తారు. బిల్లు ఇస్తారు. 15 లేదా నెల రోజుల లోపు బిల్లు కట్టవచ్చు. ఇప్పుడు ముందే బిల్లు కట్టాలి. పెట్టుబడి పెట్టాలి.

## బక్రీద్ పండగ సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 6బక్రీద్ పండగ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ తరపున భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన కూడళ్లలో,మసీదులు, మార్కెట్ ప్రాంతాలు,టవర్ సర్కిల్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్స్ ను జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించి భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండగను అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని దీని కోసం పోలీస్ శాఖ అవసరమైన భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది తో 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ,ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐ కిరణ్ కుమార్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం



**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.**

శంషాబాద్ ప్రతినిధి, జూన్ 06, తెలంగాణ పత్రిక..జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు శంషాబాద్ మండల కేంద్రంలో విలేకరులతో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కి నాలుగు కోడుల లోకి మార్చి చట్టాలను నిర్వీర్యం చేసిన ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు తిరుగుబాటు చేయాలని ఆయన తెలిపారు.దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి కార్మికులు, ప్రజలు కొనుగోలు చేయలేని స్థితికి పోయాయని ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆయన విమర్శించారు.కార్మికుల రక్షణ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారుజూలై 9 వరకు జిల్లాలోని వివిధ మండలాలలో సమ్మె యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని సదస్సులు చర్చా వేదికలు విలేకరుల సమావేశాలు విస్తృతంగా నిర్వహించే ప్రచారం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## జిల్లాలోని ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 6జగిత్యాల జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈవిఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ చేయనున్నారు.ఈ రోజు ఈవీఎం గోడౌన్ సందర్శించడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్,ఎలక్షన్ సూపరింటెండెంట్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

**- వేములవాడ అర్బన్ మండలం చింతల్ఠన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్.**





వేములవాడ అర్బన్, జూన్,6, తెలంగాణ పత్రిక.ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం చింతల్ఠన గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో మంజూరి అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు.మంజూరైన లబ్ధిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారనీ అన్నారు.ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదనీ ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లబ్ధిదారులు అందరు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు..లబ్ధిదారులు మాట్లాడుతూగతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం డబులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని వాపోయారు.మళ్లీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో నేడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో సొంత ఇల్లు ఉందన్న సంతృప్తి కలుగుతోందన్నారు.

# జనం సాక్షి ఎడిటర్ జనం సాక్షి టీవీ ఎడిటర్ ఎం ఎం రెహమాన్ పై అక్రమ కేసు ఎత్తివేయాలి..

అలంపూర్/రాజోలి(తెలంగాణ పత్రిక)జూన్, 06గద్వాల్అంబేద్కర్ చౌరస్తాలో నిరసనటి యు డబ్ల్యూ జే (ఐజేయు) జోగులాంబ గద్వాల జిల్లాడిఎస్పి మొగులయ్యకు, కలెక్టరేట్ సూపరిండెండ్ కరుణాకర్ కు వినతి పత్రాలు అందజేతఅక్రమంగా అన్యాయంగా జనం సాక్షి ఎడిటర్ రహమాన్ పై కేసు నమోదు చేయడానికి నిరసిస్తూ శుక్రవారం టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి డీఎస్పీ మొగులయ్య, కలెక్టరేట్ సూపర్డెంట్ కరుణాకర్ వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి, రామకృష్ణ మాట్లాడుతూ... బుధవారం (ఈనెల నాల్గవ తేదీన) రోజున జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని ఆలంపూర్ నియోజకవర్గ రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర జరిగిన గొడవలో జనం సాక్షి, జనం టీవీ ఎడిటర్ రహమాన్ ను అన్యాయంగా, అక్రమంగా కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ లో ఏ2 నిందితునిగా చేర్చారు.



వాస్తవంగా పత్రిక ఎడిటర్ నాల్గవ తేదీ బుధవారం రోజు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నాడు. దీనికి తగ్గ సాక్షాలు ఉన్నాయి. కానీ ఫ్యాక్టరీ యజమాన్యం అన్యాయంగా, దుర్మార్గంగా ఈ కేసులో సంబంధంలేని వ్యక్తులపై ఫిర్యాదు చేసి ఇబ్బందులకు గురి చేసేలా చూస్తున్నారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నాం. గొడవలు సంబంధం లేని, సంఘటన స్థలం దగ్గర లేని పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలి. దీనిపై ఎంక్వయిరీ చేసి మమ్మల్ని ఒక వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీవీ వెంకటేష్, ఆంధ్రప్రభ మధు, ఏబీఎన్ పురేందర్, హరికృష్ణ, మన తెలంగాణ ముస్తఫా, సిరాజ్, 4 టీవీ ఇబ్రహీం, చుక్క సుదర్శన్, కిరణ్ జహీర్, ఇస్మాయిల్, ఆనంద్, మూర్తి, సంగమేశ్వరప్ప, రామాంజనేయులు, నరసింహులు, మహబూబ్, గోపాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.పి. రవీందర్ రెడ్డి టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు, జోగులాంబ గద్వాల జిల్లా.రామకృష్ణ టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా ప్రధాన కార్యదర్శిజోగులాంబ గద్వాల జిల్లా

# సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేపట్టాలి...

**- గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి**

**- ముగిసిన సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు**

**- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

తెలంగాణ పత్రిక, నల్లగొండ జూన్ 6:స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని, గ్రామస్థాయిలో పార్టీనీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులు శుక్రవారం ముగిసాయి. పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం, పని పద్ధతులు పై ఆయన వివరించారు. నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేసేది కేవలం కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని అన్నారు. పార్టీలో కులం, మతం ఉండదని, కేవలం పేదల పక్షాన వర్గ పోరాటాలు చేయాలని కోరారు. ముఖ్యముగా గ్రామ స్థాయిలో స్థానిక సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం అధికారులపై ఉద్యమాల ద్వారా ఒత్తడి తేవాలన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజలను అంటి పెట్టుకొని వారికి అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేయాలన్నారు. అప్పుడే గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. గ్రామ స్థాయిలో ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరచాలని కోరారు. సమాజం మార్పు కోసం పనిచేసేవారు త్యాగాలు చేయాలన్నారు. కార్యకర్తలు సైనికులుగా, సిద్ధతానికి కట్టుబడి పని చేయనున్నారు.ఇటీవల మధురైలో జరిగిన ఆల్ ఇండియా మహాసభలో తీర్మానించిన తీర్మానాలను రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, అబ్బాస్ లు వివరించారు. అనంతరం జిల్లాలో




చేయాల్సిన ప్రజా ఉద్యమాలు, కర్తవ్యాలను జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి వివరించారు. ఈ మూడు రోజుల శిక్షణ తరగతులో నిర్వహించిన పాటలు, ఇతర పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గా పాలడుగు నాగార్జున వ్యవహరించారు.

# రైతు భరోసా నిధులు విడుదలకు సన్నాహాలు..!



**- రైతులు పంట వేయకముందే ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ**

**- సేంద్రియ ఎరువులతో పంటలను పండించాలి.**

**- ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక దిగుబడి.**

**- హుస్నాబాద్ రైతు మహెూత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 6 (తెలంగాణ పత్రిక)రైతులకు వానాకాలం పంట రైతు భరోసా నిధులను విడుదల చేయడానికి రాష్ట్రప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని అందుకు రాష్ట్ర క్యాబినెట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక నిర్ణయం



తీసుకున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్లో నిర్వహించిన రైతు మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూరైతులు ఆదాయాన్ని పెంచుకోవాలంటే మానవాళి కి కావలిసిన అన్ని పంటలు పండించాలని అలా పండించిన పంటలకు మార్కెట్లలో మంచి డిమాండ్ ఉంటుందనిమన తాతలు రెండు కిలోల యూరియా వాడితే మనం 150 కిలోల యూరియా వాడుతున్నామని అలా పండించిన పంటలకు డిమాండ్ తగ్గుతుందని అన్నారు.మన పంటలు ఇతర దేశాలు కోనాలి అంటే వారు టెస్ట్ చేసినప్పుడు అది పనికి వచ్చేలా ఉండాలని ,ప్రకృతి సిద్ధంగా సేంద్రీయ ఎరువులతో పంటలు పండించాలని అప్పుడే మన ధాన్యానికి ఎక్కువ డిమాండ్ ఉంటుందనిమన భూమికి ఏ పంట అవసరం ఏ పంట వేస్తే



ఆదాయం అధికంగా వస్తుంది అని చూసిన తర్వాత పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారుమనం ఇతర రాష్ట్రాల నుండి కూరగాయలు తెచ్చుకునే పరిస్థితి వచ్చిందని, మనం ఇతర రాష్ట్రాలు ఇతర దేశాలకు కూరగాయలు పంపించే స్థాయికి రావాలని అన్నారు.రైతాంగానికి కావాల్సిన అన్ని కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,హుస్నాబాద్ లో గోదాములు ఏర్పాటు చేస్తామని,హుస్నాబాద్ కి దగ్గరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉందని దానిని రైతులు సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ పంటపై ఎక్కువ శ్రద్ధ చూపి పంట దిగుబడిని సాధించాలని అన్నారు.నష్టం వస్తున్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సన్ ఫ్లవర్,జొన్నలు ,మక్కలు, పెసలు కూడా కొనుగోలు చేశామని మంత్రి తెలిపారు.

## నిరుపేద యువతి వివాహానికి బియ్యం సహాయం



**- మడుగురి నరసింహ ముదిరాజ్**

గజ్వేల్ టౌన్, జూన్ 7,(తెలంగాణ పత్రిక)గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాల్టీ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో గురువారం నిరుపేద కుటుంబానికి చెందిన స్వర్గీయ మడుగురి వెంకటేశం కుమార్తె వివాహానికి గజ్వేల్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి మడుగురి నరసింహ ముదిరాజ్ ఒక క్వింటాలు బియ్యం సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఆ కుటుంబానికి బిజెపి పార్టీ పక్షాన కూడా అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, ఉపాధ్యక్షులు మైస విజయ్, బిజెపి సీనియర్ నాయకులు మంద వెంకటేష్, బిజెపి కార్యవర్గ సభ్యులు శివలింగు కర్ణాకర్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు దువ్వల రాజు, యువ మోర్చా నాయకులు మగ్గురి గణేష్, సందిరి రాజు, బూత్ అధ్యక్షులు కొమ్ము అరుణ్, గుప్తా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ మేళాతో రైతుల నూతనోత్సాహం....







**- కిసాన్ మేళాకు ఎడ్ల బండి పై ర్యాలీగా వచ్చిన మంత్రులు తుమ్మల, పొన్నం**

**- హుస్నాబాద్ లో కిసాన్ మేళాను ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 6 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవ కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన 150 కి పైగా స్టాల్ లను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్ లాంచనంగా ప్రారంభించారు.అంతకు ముందు హుస్నాబాద్ పట్టణంలో ఎడ్ల బండిపై ఇరువురు మంత్రులు ర్యాలీగా మార్కెట్ యార్డ్ కు చేరుకున్నారు. దీంతో రైతులలో నూతన ఉత్సాహం నెలకొంది.జిల్లా అధికార యంత్రాంగం మంత్రులకు ఘన స్వాగతం పలికారుస్టాల్ లలో ఆయిల్ ఫామ్, ప్రకృతి సిద్ధంగా పండించిన కూరగాయలు, ఉద్యానవన,పట్టు పరిశ్రమకు సంబంధించిన వాటిని పరిశీలించారు.భారీగా దిగుబడి వచ్చిన పామాయిల్ పంట పై అధికారులను అడిగి తెలుసున్నారునూనె గింజల ఉత్పత్తి స్టాల్ లను పరిశీలించారుఆధునిక సాంకేతికత తో కూడిన వ్యవసాయంలో అధునాతన యంత్రాలను,డ్రిప్ ఇరిగేషన్ ,కొత్తగా వచ్చిన స్పింక్లర్లను,పండ్ల రకాల నూతన వంగడాలను,వివిధ రకాల పంటల విత్తనాలను మంత్రులు పరిశీలించారు. చీడ పీడల నుండి పంటలను రక్షించడానికి ఉపయోగించే క్రిమి సంహారక మందుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.నీలి విప్లవం ద్వారా చేప పిల్లల ఉత్పత్తి ,శనిగరం ప్రాజెక్ట్ లో విడుదల చేసిన చేపలను ఎక్స్పరిమెంట్ ద్వారా మంత్రులకు అధికారులు వివరించారుపాడి పరిశ్రమ పాల ఉత్పత్తి స్టాల్లు ,మేకలు ,గొర్రెలు ,ఆవులు ,గేదెలు ,కృత్తిమ గర్భధారణ తదితర వాటినీ పరిశీలించారు.అనంతరం నూతన వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు శాస్త్రవేత్తలు వివరించారు నూతన వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకున్న రైతులు హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా ఎంతో ఉపయోగపడుతుందని దీని ద్వారా సాంకేతికపరమైనటువంటి వ్యవసాయ పద్ధతులను తెలుసుకున్నట్లు అవుతుందని రైతులు ఆశాభావం ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి,హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి,రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు, హార్టికల్చర్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యబాబోయ్ పిచ్చికుక్కల వీరంగం



గద్వాల్/ఎర్రవల్లి (తెలంగాణ పత్రిక) జూన్, 06జోగులాంబ గద్వాల జిల్లాఎర్రవల్లి మండలం వల్లూరు గ్రామంలో పిచ్చికుక్క వీరవిహారం చేసింది.దాదాపు 6 మందికి కుక్క కార్డు వలన తీవ్ర గాయాలైనాయి వారిని ఇద్దరికీ సీరియస్ గా ఉంది వారిని ప్రభుత్వ ఆసుపత్రి కర్నూలుకు తరలించడం జరిగింది.108 అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి కర్నూలుకు తరలించడం జరిగింది బాధితులుచాకలి గోపాల్ 70%ఎ% ఎస్ గోపాలు 70%ఎ% మోదిన్బి.45%ట%వీరి ముగ్గురిని వడ్డేపల్లి 108 అంబులెన్స్ లో తరలించడం జరిగింది .ఈఎంటి ఆనంద్ పైలట్ కృష్ణ వర్మ

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూభారతి చట్టం

**- సంక్షేమాన్ని కాంక్షించేదే కాంగ్రెస్ ప్రభుత్వం అన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి**


జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూన్ 6 ప్రజల నుంచి అభిప్రాయా లను సేకరించి భూసమస్యల శాశ్వత పరిష్కరానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని అన్నారు.గత ప్రభుత్వం 2017 డిసెంబరులో రెవెన్యూ అధికారుల ఇష్టానుసారంగా ధరణి పేరుతో భూ రికార్డుల ప్రక్షాళన చేసి రైతులకు శాపంగా మారి రెవెన్యూ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు.నూతన భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి సమస్యలను ఫిర్యాదు రూపంలో తీసుకొని పరిష్కార మార్గం చూపుతున్నట్లు తెలిపారు.ఇరు వర్గాల మధ్య వివాదాలకు తోడు ఒకే సర్వేనెంబర్ ఉండి పట్టా ప్రభుత్వ భూమిగా మారితే సాగు భూములు రైతులకు పట్టా కాకపోవడం వంటి రైతుల భూ సమస్యల ఫిర్యాదును తాహసిల్దార్ ఆర్డీవో సబ్ కలెక్టర్ కలెక్టర్ రెవెన్యూ ట్రిబ్యునల్ ఇలా దశలవారీగా సమస్యలకు నూతన భూభారతి చట్టం పరిష్కార మార్గం చూపుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవలని అన్నారు.రెవెన్యూ సమస్యలపై ప్రజలకు అండగా ఉండి న్యాయవాదిగా తాను న్యాయ సలహాలు అందిస్తానని హామీ ఇచ్చారు.పన్నెండు సంవత్సరాల పైబడి నిరంతరం సాగులో ఉన్న రైతులకు పట్టా చేసుకునే అవకాశం గత ధరణిలో లేని నూతన చట్టం (సిపిసి) కల్పించిందని అన్నారు.రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం గడచిన తొమ్మిది ఏళ్లలో రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హతకు అనుగుణంగా రాజకీయాలకు అతీతంగా ఆర్భాటాలు లేకుండా రేషన్ కార్డు కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డు వెంట సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేదలకు ఆరు వందల స్క్వేర్ ఫీట్స్ లోపు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని అన్నారు.ఉద్యోగ కల్పనతో పాటు యువత ఆర్థికంగా ఎదిగేందుకు రాజీవ్ యువ వికాస్ పథకంలో మొదట విడతగా యాభై వేలు,లక్ష రూపాయల లోన్ల లబ్ధిదారులకు ఎంపిక చేసి పథకం అమలు చేస్తుందన్నారు.అప్పుల వారసత్వంతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని మాత్రం కొనసాగిస్తుందని ఉచిత రవాణా రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు ఐదు వందలకే వంట గ్యాస్ ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇందిరమ్మ ఇండ్లు



అమలు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న రకం ధాన్యానికి ఐదు వందల రూపాయలు బోనస్ రైతు భరోసా రైతుకు రుణమాఫీ అందించి రైతులను ఆదుకుంటుందన్నారు.సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం కనీసం వరికి 2500 మద్దతు ధర కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే

**- ఏం ఈ ఓ వెంకటేశ్వర్లు**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులను పెంచే బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఉంటుందని ప్రభుత్వ ఉపాధ్యాయులు కీలకమని రెబ్బెన ఎంఈఓ వెంకటేశ్వర్లు అన్నరూ .బడిబాట ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం కొమరం భీమా జిల్లా రెబ్బెన ప్రాథమిక పాఠశాలలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉంటుందని ఎంఈఓ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకరమ్మ, అదేవిధంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిం

# హుస్నాబాద్ ప్రాంత రైతులు.. తెలంగాణ రైతులకు మార్గదర్శకం కావాలి..

**- గౌరవెల్లి రిజర్వాయర్ ను పూర్తిచేసి సాగునీరు అందిస్తాం. !!**

**- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం.**

**- ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న మహిళా రైతును సన్మానించిన మంత్రులు.**

**- పొన్నం ప్రభాకర్ రాష్ట్ర రవాణా మరియు బి.సి సంక్షేమ శాఖ మంత్రి.**

హుస్నాబాద్ ప్రతినిధి, జూన్ 6 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ ఎత్తైన ప్రాంతం ఇక్కడ తొండలు గుడ్లు పెట్టే ప్రాంతం గా ఉండే గతంలోమాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ శంకు స్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్ట్ ను ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కాలువలు వేగంగా పూర్తి చేసుకొని రైతులకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో స్థానిక వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూవ్యవసాయంలో ఆధునిక సాంకేతిక యంత్రాలు , కిసాన్ మేళా రైతులకు అవగాహన



కల్పిస్తున్నారనిసిద్దిపేట ,కరీంనగర్ ,హనుమకొండ ,వరంగల్ జిల్లా రైతులు పాల్గొని అవకాశాన్ని ఉపయోగించుకోవాలని,ఎన్ని పనులు ఉన్నా రైతు మహోత్సవాన్ని ఉపయోగించుకొని హార్టికల్చర్ , సేరికల్చర్ తదితర వాటిపై అవగాహన కల్పించుసుకోవాలని మంత్రి సూచించారుఅడగగానే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని,ఈ ప్రాంత రైతులు చైతన్యం అయి మరింత ఆదాయాన్ని పెంచుకునే విధంగా ఇది ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారువిద్యాలయాలను పెంచడం ,ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి కృషి చేయడం ,కొండలు ,గుట్టలతో ఉన్న ఇక్కడ



టూరిజం అభివృద్ధి చేయడం ,ఈ ప్రాంతం 90 శాతం పాడి పశు వులతో ఇలాఅన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారుగ్రామీణ ప్రాంతాలుగా ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా చేస్తానని,ఈ నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రజల, రైతుల సహకారం కావాలనిమూడు రోజులు జరిగే ఈ రైతు మహోత్సవం ఉపయోగించుకోవాలని కోరారు.హుస్నాబాద్ రైతాంగం ఎక్కడికి వెళ్లిన తెలంగాణ రైతాంగానికి మార్గదర్శకత్వం కావాలని ఆయన అన్నారు. అనంతరం ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్న మహిళా రైతును మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు సన్మానించారు.

## భూ భారతి సదస్సును సందర్శించిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగి దొడ్డి దొడ్డప్ప

ఐజ/ఉత్తనూర్ (తెలంగాణ పత్రిక)జూన్, 06తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి సదస్సు కార్యక్రమంలో భాగంగా అలంపూర్ తాలూకా ఐజ మండలం ఉత్తనూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ధరణి ద్వారా ఎన్నో కష్టాలు పడుతున్న రైతులను భూభారతి ద్వారా వారి కష్టాలు తీరబోతున్నాయని ఆయన అన్నారు ఆయనతోపాటు సిందనూరు మాజీ సర్పంచ్ నరసింహులు అలంపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈడుగోనిపల్లి బడేసాబ్, రవీందర్,



అధికారులు డిటి ఉదయ్ కుమార్ ఆర్ఐ భరత్, ఐజ మండల సర్వేయర్ అనూష, తదితరులు ఉన్నారు

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన ఐశ్వర్య

ధర్మసాగర్ జూన్ 6 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవనూరు కు చెందిన తౌటం ఐశ్వర్య గురువారం వెలువడిన (ఎన్.ఎం.ఎం.ఎస్) నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ఫలితాలలో అర్హత సాధించి స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ దేవునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.ఎం.ఎం.ఎస్ కు ఎంపికైన ఐశ్వర్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్.ఎం.ఎం.ఎస్ ఎంపికకు విద్యార్థినిని సన్నద్ధం చేసిన పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సత్యనారాయణ ను ఉపాధ్యాయ బృందమును అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సునంద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని అక్కడ అర్హత కలిగిన



ఉపాధ్యాయులు ఉంటారని విద్యార్థులను అన్ని రంగాలలో పాఠశాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతారని ప్రైవేటు పాఠశాలల పైపై మెరుగులు చూసి అందులో డబ్బులు కట్టి చదివిస్తే డబ్బు వృధా అవుతుందని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే వేసి చదివించాలని తల్లిదండ్రులకు పత్రికా ముఖంగా మనవి చేశారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరు విద్యార్థులు సాధించిన విజయాలతోనే అందరికీ తెలుస్తుందని అందుకు నిదర్శనం ఎన్ ఎం ఎస్ కు అర్హత సాధించిన తౌటం ఐశ్వర్యనని అన్నారు. ఎన్ ఎమ్ ఎస్ కు అర్హత సాధించిన ఐశ్వర్యను ప్రధాన ఉపాధ్యాయురాలు సునంద ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

### - తహసిల్దార్ రాగ్యా నాయక్

**తెలంగాణ పత్రిక/ అడవిదేవులపల్లి/ జూన్ 06:** రైతులు భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రాగ్యా నాయక్ అన్నారు. రెవెన్యూ సదస్సులు గ్రామాల జూన్ ,6వ తేదీన శుక్రవారం నాడు అడవిదేవులపల్లి మండలంలోని కొత్త నందికొండ, మొల్కచర్ల, బంగారికుంట తండా, గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ రాగ్య నాయక్ మాట్లాడుతూ 9వ తేదీన బాల్నేపల్లి 10వ ముది మాణిక్యం, 11వ అడవిదేవులపల్లి,జిలకర కుంట తండా,గొనియా తండా,చాంప్లతండా, గ్రామాలలో భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు దీర్ఘకాలం నుంచి రైతులకు సంబంధించిన భూ సమస్యలు,రైతులకు భూమిపై హక్కులను, భద్రపరిచే దిశగా తెలంగాణ ప్రభుత్వం భూ భారతి పేరుతో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని అన్నారు. ఆధార్ కార్డ్,పాత పాస్ పుస్తకం, కొత్త పాస్ పుస్తకం, ఓ ఆర్ సి సర్టిఫికెట్, లావుని పట్టా సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్,సాదా బైనామా పత్రాలు,తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులు,కోర్టు ఉత్తర్వులు,13బి సర్టిఫికెట్,1బి పహాని పైన తెలిపిన పత్రములలో ఏవి ఉన్న దరఖాస్తుదారుడు జతపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, సిబ్బంది ఉన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు,ప్రజలు సహకరించాలి

- జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి
- ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్




**తెలంగాణ పత్రిక, నల్లగొండ జూన్ 6:** జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నల్గొండ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ అధ్యక్షతన జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ జరిగింది.రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.నల్గొండ జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులు 65, 167, 565, 365, 575 లతోపాటు నార్కట్పల్లి నుండి అద్దంకి వెళ్లే రాష్ట్ర రహదారులపై మొత్తం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించడం జరిగిందని, వీటిలో అత్యధికంగా హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే జాతీయ రహదారి 65 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.పాఠశాలలు ప్రారంభమైతున్న క్రమంలో ప్రవేట్ బస్సులను ఫిట్నెస్ చెక్ చేయాలని, అలాగే ఓవర్ లోడ్ వెళ్లడం వలన అధిక ప్రమాదాలు జరగకుండా నివారించుటకు తనికీలు చేయాలని అన్నారు. నల్గొండ నుంచి కొండమల్ల పై ఎస్.హెచ్ 18 పైన తరచూ అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు రోడ్డుకు ఇరువైపుల మట్టి పోయించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అన్ని నేషనల్ హైవే, స్టేట్ హైవే, పంచాయతీ రోడ్డుల మూలలపై కంపచేట్లు తొలగించాలని అన్నారు.ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితులను ప్రాథమిక తక్షణ చర్యల కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఆర్.ఆర్.ఆర్ ద్వారా ప్రజలకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. అన్ని శాఖలు కలిసి ఒక్క ప్రాణం కూడా పోకుంట చూడాలని కోరారు.మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అమ్మేవారిని, వినియోగించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు గాను మిషన్ పరివర్తన్ క్రింద అవగాహన కార్యక్రమాలను, చర్యలను తీసుకుంటున్నప్పటికీ మరోసారి అన్ని పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఎవరైనా విద్యార్థులు గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్లు దృష్టికి వస్తే వెంటనే తెలియజేయాలని అన్నారు.



మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు ఎక్కడైనా గంజాయి పండిస్తున్నట్ల యి తే గుర్తించి అలా గంజాయి పండించిన వారికి రైతు భరోసా వంటివి నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడంలో నిఘా పెంచి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని ఎక్కడికక్కడే గంజాయిని అరికట్టుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో యస్.బి సీఐ రాము,డి.టి.ఆర్బి రిటైర్ సిఐ అంజయ్య, ఆర్ అండ్ బి, నేషనల్ స్టేట్ హైవే ఇంజనీర్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు,విద్యా శాఖ అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్, అగ్రికల్చర్, తదితరులు పాల్గొన్నారు.

# టిక్‌టాక్ ఈజ్ బ్యాక్..!

## ట్రంప్ హామీతో యాప్ సేవల పునరుద్ధరణకు శ్రీకారం!




ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ అగ్రరాజ్యం అమెరికాలో మూగబోయిన విషయం తెలిసిందే. జనబాహుల్యంలో విశేష ఆదరణ పొందిన ఈ షార్ట్ వీడియో యాప్‌ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం ఆదివారం నుంచే అమల్లోకి రావడంతో తన సేవలను సంస్థ ఒకరోజు ముందే నిలిపివేసింది. ఈ విషయాన్ని స్వయంగా ఆ కంపెనీ మాతృసంస్థ బైట్‌డ్యాన్స్ శనివారం ప్రకటించింది. అయితే, ఈ ప్రకటన చేసిన కొద్దిసేపటికే టిక్‌టాక్ మరో ప్రకటన చేసింది. యూజర్లకు తిరిగి సేవలను పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపింది. ఈ మేరకు 'యూఎస్‌లో టిక్‌టాక్ ఈజ్ బ్యాక్' అంటూ పోస్టు పెట్టింది. టిక్‌టాక్ సేవలకు సంబంధించి కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. టిక్‌టాక్ కంపెనీలో కనీసం 50 శాతం వాటా అమెరికా పెట్టుబడిదారుల చేతిలో ఉండేలా షరతులు విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా వాటి సేవలను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించారు. తన ప్రమాణం తర్వాత ఈ ఆర్డర్ పై సంతకం చేయాలని యోచిస్తున్నట్టు తెలిపారు.

# గ్రామాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు...

### - ఇచ్చోడ ఎమ్మార్వో సత్యనారాయణ రావు

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-జూన్ 05:** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో గురువారం రోజున తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగ మూడు గ్రామాల రైతులు నుండి 40 వినతి పత్రాలు వచ్చాయని తాహసిల్దార్ సత్యనారాయణ రావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి భూసమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న రైతుల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ తోపాటు, సర్వాయర్ శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్ మోహన్,క్రాంతి,రికార్డ్ అసిస్టెంట్ మనోజ్,ధరణి ఆపరేటర్ శ్రీనివాస్ అటెండర్ మహ్మద్ పాషా పంచాయతి సెక్రటరీఆడే మహేందర్, ఏఈవో సుప్రియ,కరోబారి సుభాష్‌తో పాటు పలు గ్రామాల రైతులు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు...



## పౌరసేవల్లో డేటా రక్షణ ముఖ్యం

### సమాచార దుర్వినయోగంపైనా దృష్టి అవసరం

అమరావతి: ఏపిలో 150 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించడం జరుగుతోంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. మంత్రి లోకేశ్ తీసుకున్న చొరవ కారణంగా, కుల, ఆదాయ ధృవీకరణ వంటి అనేక పత్రాలను నేరుగా పొందే అవకాశం ఏర్పడింది. అయితే డేటా రక్షణ చట్టం లేకుండా కేవలం వాట్సాప్ ద్వారా అందిస్తే పౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమన్న వాదనలు వస్తున్నాయి. ఆందోళన కూడా వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో వాట్సాప్ ద్వారా ఈ గవర్నెన్స్ సేవలు అందించేందుకు కంపెనీలతో ఒప్పందం చేసుకున్నట్లు దాన్ని 18వ తేదీన ప్రారంభించబోతున్నట్లు సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఏదైనా ఒక సర్టిఫికెట్ కావాల్సి వస్తే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలని, వాట్సాప్‌లో అవి భద్రంగా ఉంటాయన్న గ్యారంటీ లేదన్న వాదన వస్తోంది. వాటిని దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ లేదు. 2018 నుండి డేటా ప్రైవసీ చట్టం పెండింగ్‌లోనే ఉందని, అది చట్టం కాకుండా ఇలాంటి ఒప్పందాలు పౌరుల వ్యక్తిగత భద్రతకు ముప్పని అంటున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఊడా ఇదేరకమైన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఆధార్ సహా అనేక రకాల డాక్యుమెంట్లు దుర్వినియోగమైన విషయం విదితమేనని పేర్కొన్నారు. పౌర సేవలు వేగంగా అందుతాయో లేదో గ్యారంటీ లేదని, కానీ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే మీ సేవ, సచివాలయ వ్యవస్థలున్నాయని, వాట్సాప్‌తో ఒప్పందం చేసుకుని సచివాలయ సిబ్బందిని తగ్గించాలన్న యోచనలో ప్రభుత్వం ఉందని, దీనివల్ల మీ సేవ సిబ్బంది నిరుద్యోగులవుతారని అన్నారు. గోప్యంగా ఉండాల్సిన పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని అంబానీ, మెటా వంటి కార్పొరేట్ కంపెనీలపరం చేయడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. డేటా ప్రైవసీ రక్షణ చట్టం వచ్చేంత వరకు ఈ ఒప్పందాన్ని అమలు చేయొద్దని, సచివాలయ సిబ్బందిని కుదించొద్దని, మీసేవా కేంద్రాలకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఈ ప్రకృతి విడిది మనమూ బుక్ చేసుకోవచ్చు





పల్లెటూరి వాసన తెలియకుండా పెరిగిందామె! కానీ, ఇప్పుడు పల్లెదనాన్ని పరిచయం చేస్తూ ఆంత్రప్రెన్యూర్‌గా రాణిస్తున్నది. ప్రకృతి ఆరాధకుడైన తన భర్త కలలను సాకారం చేస్తూ.. ఆతిథ్య రంగంలోకి అడుగుపెట్టింది. పచ్చని పొలాలు, పండ్ల తోటల నడుమ మండువా లోగిలి నిర్మించి.. అతిథులకు ఆహ్వానం పలుకుతున్నది. పశుపక్ష్యాదుల పలకరింపులతో అలరారే ఈ సంప్రదాయ గృహాన్ని జాయ్‌ఫుల్ వీకెండ్ డెస్టినేషన్‌గా నిలిపింది. పంటపొలాలు లేనివాళ్లు, పల్లెలకు దూరంగా వచ్చినవాళ్లు.. వారాంతంలో ఇక్కడికి వచ్చి ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. ఏనాడూ పల్లె వాతావరణం తెలియని ఆమె.. పట్నవాసులకు గ్రామీణ వాతావరణాన్ని అందిస్తున్న ది. వ్యవసాయ క్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మలిచిన గ్రీన్ ఎకర్స్ వ్యవస్థాపకురాలు తల్లా అనిత స్టార్టప్ స్టోరీ ఆమె మాటల్లోనే..

నేను పుట్టింది హైదరాబాద్‌లో. ఇక్కడే పెరిగాను. ఏనాడూ సిటీ దాటింది లేదు. పల్లెటూరు ఎలా ఉంటుందో కూడా తెలియదు. ఉద్యోగరీత్యా కొన్నాళ్లు అమెరికాలో ఉన్నాం. మా ఆయన తల్లా వెంకటేశ్వర్‌కు వ్యవసాయం అంటే చాలా ఇష్టం. ఆయనతో కలిసి వ్యవసాయక్షేత్రంలోకి అడుగుపెట్టాను. అదే గ్రీన్ ఎకర్స్ వీకెండ్ హోమ్‌కు బీజం వేసింది. 1999లో సన్నిహితులతో కలిసి కొనుగోలు చేసిన ఐదు ఎకరాల భూమిలో ఆర్గానిక్ వ్యవసాయం మొదలుపెట్టాం. అలా గ్రీన్ ఎకర్స్ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఆర్గానిక్ ఫార్మింగ్ చేసినా అంతగా గిట్టుబాటు కాలేదు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్న క్రమంలో గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే ఆలోచన వచ్చింది. అలా పదేండ్ల కిందట మా వ్యవసాయ క్షేత్రంలో అర ఎకరం విస్తీర్ణంతో తాతలనాటి మండువా ఇల్లు కట్టించాం. చుట్టూ ఆరు ఎకరాల్లో తోటలు పెంచి వీకెండ్ డెస్టినేషన్ హోమ్‌గా దీనిని తీర్చిదిద్దాం. నిత్యం బిజీగా ఉంటూ, ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా కలుసుకోవడానికి ఓ అందమైన వేదిక ఇది. మా ఆయన సహకారంతో మా వ్యవసాయక్షేత్రాన్ని ఎకో ఫ్రెండ్లీ విహార కేంద్రంగా మలిచాను.

**ఇల్లే అర ఎకరం:** కేరళ, కొచ్చి లాంటి ప్రాంతాలను సందర్శించినప్పుడు అక్కడ కనిపించే మండువ లోగిళ్లు నాకెంతో నచ్చాయి. వాటిని ఆదర్శంగా తీసుకొని దీనిని రూపకల్పన చేశాను. వీకెండ్‌లో సరదాగా పంటపొలాలు, పచ్చని చెట్ల నడుమ స్వచ్ఛమైన ప్రాణవాయువుతో పునరుత్తేజం కలిగించే ఫార్మ్ స్టే హోమ్ నిర్మాణం కోసం ఎంతగానో అధ్యయనం చేశాను. ఎన్నో పర్యాటక ప్రాంతాలను సందర్శించి అరుదైన కళాకృతులు సేకరించా. నిర్మాణ శైలిలోనూ ప్రత్యేకత కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నా. కనుచూపు మేరలో చిక్కటి పచ్చదనంతో దీనిని తీర్చిదిద్దాం. అర ఎకరంలో విస్తరించిన ఈ ఇంట్లో ఆరు పడకగదులు, విశాలమైన సిట్ అవుట్, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేశాం. ఒకసారి గ్రీన్ ఎకర్స్‌లో అడుగుపెడితే.. ప్రపంచాన్ని మర్చిపోయి సరదాగా కాలం గడిపేయొచ్చు.

**పసందైన విందు:** యాంత్రిక జీవనంతో పోటీపడుతూ బంధాలకు దూరమైన ఎంతోమంది ఈ పచ్చని పొలాలు, పక్షుల రాగాల నడుమ సేదతీరుతున్నారు. కాంక్రీట్ జంగిల్‌లో బతుకుతున్న ఈ తరానికి మన మూలాలను పరిచయం చేయాలన్న మా సంకల్పం దీంతో నెరవేరింది. గ్రీన్ ఎకర్స్ చుట్టూ పది ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సేంద్రియ విధానంలో పంటలు సాగు చేస్తున్నాం. ఇక్కడ పండించిన వాటినే అతిథులకు భోజనంగా అందిస్తున్నాం. గ్రీన్ ఎకర్స్‌కు ఒకసారి వచ్చిన వారంతా మళ్లీ మళ్లీ రావడానికి ఉత్సుకత చూపుతున్నారు. పంట పొలాల మధ్య హాయిగా కాలం గడుపుతున్నారు. హైదరాబాద్‌తోపాటు బెంగళూరు నుంచి కూడా గ్రీన్‌ఎకర్స్‌లో గడిపేందుకు ఔత్సాహికులు వస్తున్నారు. విదేశాల్లో స్థిరపడి, స్వదేశానికి వచ్చినవాళ్లు తమ బంధువులతో ఇక్కడ గెట్ టుగెదర్ జరుపుకొంటున్నారు.

**అచ్చెరువొందేలా..:** ఈ స్టే హోమ్ నిర్మాణ శైలి ప్రత్యేకంగా ఉంటుంది. దీనికోసం దక్షిణ భారతంలో కొన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, అక్కడ నుంచి పురాతన ఫర్నీచర్ సేకరించాను. ఈ లోగిలిలోకిటికీలు, ప్రధాన ద్వారాలు, తలుపులు, స్తంభాలన్నీ కూడా వంద సంత్సరాల కిందట డిజైన్ చేసినవాటి శైలిలో ఉంటాయి. ఇంటి ఆవరణ, పరిసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



పెనుబల్లి, జూన్ 06 (తెలంగాణ పత్రిక)పెనుబల్లి మండలం, గంగదేవిపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన బానోత్ జగన్, నాగేశ్వరరావు తండ్రి కీ.శే లు బానోత్ సీతారాములు వర్ధంతి కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, పేదోళ్ల ఆపద్బాంధవుడు మనసున్న మహారాజు అభివృద్ధి ప్రదాత రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై సీతారాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఎఎంసి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం, గంగాదేవిపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బడి బాట కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి, జూన్ 06 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లి గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, భూమి పూజా,బడి బాట కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టి కి, పొంగులేటి కి, తుమ్మల కి ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఆఫీసర్ పవన్, రుద్రాక్షపల్లి, కొమ్ముగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సెక్రటరీ, ప్రభుత్వ అధికారులు, రుద్రాక్షపల్లి పంచాయతీ ఇందిరమ్మ కమిటీ, సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు..

## పిల్లర్ల దశలోనే ఆగిన పాఠశాల భవన నిర్మాణం మూడు సంవత్సరాలైనా ఎక్కడ పనులు అక్కడినే



నార్సింగి జూన్ 06 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో బిజెపి మండల,పట్టణ శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్,మైలారం నర్సింలు ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పార్టీ నాయకులు శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు చేపడతామని మూడు సంవత్సరాల క్రితం భవనాన్ని అధికారులు కూల్చి వేశారన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు నిర్మాణం గురించి ప్రశ్నిస్తే నూతన భవనానికి నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తామని అబద్ధాలు చెబుతున్నారే తప్ప నిర్మాణం మొదలు చేయడం లేదని మండి పడ్డారు.ఏళ్లు గడుస్తున్నా భవన నిర్మాణం ముందుకు సాగడం లేదని, ఇక్కడ చదివే విద్యార్థులను తాత్కాలికంగా పక్కనే ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనంలో తరలించి నిర్మాణం మరిచారని అన్నారు.సంభందిత అధికారులు వెంటనే స్పందించి వెంటనే నూతన భవనం నిర్మాణం చేయాలని బిజెపి మండల శాఖ పట్టణ శాఖ నాయకులు డిమాండ్ చేశారు.

## భూ సమస్యలను పరిష్కరించేందుకే భూభారతి చట్టం

పాలక వీడు: బిజూన్ 6 తెలంగాణ పత్రిక:భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల ఎమ్మార్వో కమలాకర్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సులు .. పాలక వీడు మండలం లో జూన్ 20 వరకు గ్రామ గ్రామాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, కూరపాటి శ్రీనివాసరావు, శ్రీకాంత్ శేషు, ఇటుకల శేఖర్, మండల అధికారులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..



## పాల్వంచ కారకవాగులో భూ భారతి రైతు సదస్సులో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి జూన్ 6 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కారకవాగులో శుక్రవారం జరుగుతున్న భూ భారతి రైతు సదస్సులో,రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని, దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ,గత ప్రభుత్వంలోని ధరణి పోర్టల్ వలన తెలంగాణా రాష్ట్రంలోని రైతులు నానా అవస్థలు పడ్డారని, గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ను ఏర్పాటు చేసి, రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చర్యలులి చేపట్టిందని అన్నారు. రైతులు సదస్సుల్లో పాల్గొని, సమస్యల దరఖాస్తులు పెట్టుకోవాలని,కొత్వాల,కోరారు. ఈ కార్యక్రమంలో,తహసీల్దార్ దారా ప్రసాద్, రెవెన్యూ అధికారి ఎస్, రవికుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, వై,వెంకటేశ్వర్లు, చాంద్ పాషా, మాలోత్ కోటినాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ నెంబర్ 1 లీడర్ ప్రధాని మోదీ....

కరీంనగర్ తెలంగాణ పత్రిక జూన్ 6: 11 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, గ్లోబల్, వరల్డ్ మోస్ట్ పాపులర్ నంబర్ వన్ లీడర్ స్థానంలో ప్రధాని మోదీ ఉన్నారని, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో 2014 నుండి మోడీ ప్రభుత్వ పాలన విజయవంతంగా కొనసాగుతుందని బిజెపి నాయకులు, తిమ్మాపూర్ మండలం ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశానుసారం , రాష్ట్ర పార్టీ సూచన మేరకు, 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం – సంకల్ప సాకారం పేరిట తిమ్మాపూర్ మండలంలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున మహాత్మా నగర్ లోని శ్రీ తపాలా లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కళ్యాణ మండప ప్రాంగణంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జ సతీష్, అధ్యక్షత వహించిన బొంతల కళ్యాణ్ చంద్ర లు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నాయకత్వంలో భారతదేశ దిశా దశ మారిందన్నారు. ఆత్మనిర్భార్ భారత్ , మేకిన్ ఇండియాతో దేశం తిరుగులేని శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న సంచలన, చారిత్రక నిర్ణయాలు దేశాన్ని ప్రగతి పథంలోకి తీసుకువెళ్లాయన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఉగ్రవాదుల స్థావరాలను మట్టు పెట్టి ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు వెన్నులో వణుకు పుట్టించి దాయాదిదేశంపై సాధించిన చారిత్రక విజయంతో దేశ కీర్తి , ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే 11 ఏళ్ల మోదీ విజయవంత పాలన ప్రస్థానంపై జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ... సంకల్ప సాకారం పేరిట పలు కార్యక్రమాలను , ప్రోగ్రాంలను చేపట్టాలని జాతీయ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ



ప్రోగ్రాంలన్నీ బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ప్రధానంగా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 15 రోజులపాటు తమ తమ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ముఖ్యంగా అమ్మ పేరిట ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు . అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను చేపట్టాలని , పార్టీ సూచన పత్రంలో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేపట్టాలని సందర్భంగా పిలుపునిచ్చారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. సమావేశానంతరం అనంతరం శ్రీ తపాలా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ కళ్యాణమండప ప్రాంగణం వద్ద బిజెపి శ్రేణులు పలు మొక్కలు నాటారు.

## ఈనెల 8వ తేదీన జరగనున్న సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల: బిజూన్ 6 తెలంగాణ పత్రిక:ఈనెల 8వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఈనాడు కార్యాలయం ఎదురుగా ఉన్న రితిక ఇన్ బ్యాంకిట్ హాల్ నందు జరగనున్న సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన నేరేడుచర్ల మండలంలోని బోడలదిన్నె గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ.... శ్రమజీవులు హక్కుల కోసం పుట్టిందే ఎర్రజెండా అని, పేద మధ్యతరగతి వర్గాల ప్రజల కొరకు నిరంతరం శ్రమించేది ఎర్రజెండా అనేది శ్రమకు తగ్గ ఫలితం రావాలన్నా,శ్రమ దోపిడీ జరగకుండా ఉండాలన్నా ఎర్రజెండా అండ తప్పనిసరి అని ఆయన అన్నారు.. రోజుకు ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికులకు 44 చట్టాలను సాధించిన ఎర్రజెండా, కార్మిక కర్షక రైతాంగ యువజన విద్యార్థి మహిళా హక్కులకై నిరంతరం పోరాడుతుందని దేశంలో రాష్ట్రంలో ప్రైవేటీకరణకు



వ్యతిరేకంగా శ్రమజీవులు కూడగొట్టి ఉద్యమాల బాట పట్టిస్తున్నామని, రాష్ట్రంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలకాలని అందరినీ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారి శ్రమకు తగ్గ జీతాలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, కత్తి కుమార్ రెడ్డి,టి శివ కోటిరెడ్డి,వెంకన్న పాల్గొన్నారు.

## చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు



కరీంనగర్ టౌన్,జూన్ 6(తెలంగాణ పత్రిక):కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రకటించిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు, తెలుపుతూ బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేల సత్పతి ని కలిసి వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా కలిసిన గ్రామపంచాయతీలను కలుపుకొని ఏర్పడిన నగరంలోని డివిజన్ల పునర్విభజనలోపభుయిష్టంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మీకు విన్నపిస్తూ మున్సిపల్ రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరులో లోపాలను వివరించారు. సంబంధిత ప్లానింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించకుండా విభజనను భౌగోళిక నైసర్గిక స్వరూపంలో కాకుండా ఇంటి నెంబర్ల వారీగా కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారన్నారు. స్థానిక ప్రజల జీవన విధానాలపై ఎలాంటి అవగాహన లేకుండా ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా విభజించడం కరీంనగర్ అస్తిత్వాన్ని విచ్ఛిన్నం చేసేదిగా ఉందన్నారు.ఇలా విభజించడం వలన మానవ సంబంధాల మధ్య విభేదాలు ఏర్పడడంతో పాటు మౌలిక సదుపాయాల నిర్వహణ తాగునీటి సరఫరా, పారిశుధ్య పనుల నిర్వహణ, విద్యుదీపాల ఏర్పాటు, అభివృద్ధి పనుల తారతమ్యాలు తలెత్తి ప్రజలకు తరచూ ఇబ్బందులు ఉంటాయని విన్నవించారు. నగర పాలక సంస్థ ప్రకటించిన 66 డివిజన్లలో తెలిపిన ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్ల సంఖ్య పూర్తిగా అసంబద్ధంగా ఉంది. ఆసలైన ఓటర్ల సంఖ్య సుమారు 3,35,592 గా లెక్కలు చూపారన్నారు. డివిజన్ వైజ్ గా చూపించిన ఓటర్ లిస్టులో చాలా తేడాలు ఉన్నాయి ప్రతి డివిజన్లో ఐదువేల ఓటర్లు ఉండే విధంగా చూపించినారు కానీ కొన్ని డివిజన్లో 2000 మరియు 3000 మాత్రమే ఉన్నాయి మరికొన్ని డివిజన్లో 7000 మరియు 8000 ఉన్నాయి ఇవి ఏవి కూడా పట్టించుకోకుండా మున్సిపల్ రెవెన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు వారి ఇష్టానుసారంగా డిలిమిటేషన్ ప్రక్రియ చేసినారు ఇట్టి డీలిమిటేషన్ పై వెంటనే విచారణ జరిపించి తప్పుడు సమాచారంతో కరీంనగర్ నగరంలో ఉన్న ప్రజలను మరియు నాయకులను ఆందోళనకు గురిచేసిన అధికారులపై చర్య తీసుకోవాలి అని విన్నవించడం జరిగింది సంబంధిత డివిజన్ల విభజన ప్రక్రియ చేపట్టడానికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 పీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ ఉండడం సరికాదు. అయినా చాలా డివిజన్లో 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ వచ్చేలా అధికారులు ప్రక్రియ నిర్వహించారు. ఇది నియమావళికి పూర్తిగా విరుద్ధమని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రిషిక పిల్లల హాస్పిటల్ లో తల్లి పిల్లల సేవలు ప్రారంభం.



హుజురాబాద్ జూన్ 06 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట పట్టణంలోని రిషిక హాస్పిటల్ లో తల్లి సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి .రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి రమేష్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో గల రిషిక పిల్లల హాస్పిటల్ నందు తల్లి పిల్లల పూర్తి ఆరోగ్య సంరక్షణ ఓకే ఉండాలనే ఉద్దేశంతో డాక్టర్ కె .జ్యోతి రెడ్డి, స్త్రీల, ప్రసూతి వైద్యనిపులు రిషిక పిల్లల హాస్పిటల్ నందు అందుబాటులో ఉండి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బి. రమేష్ తెలిపారు. మా హాస్పిటల్ నందు క్యాష్ లెస్ సేవలు, అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకము తల్లి పిల్లలు ఉండడానికి ప్రత్యేకమైన గదులు ఉన్నట్లు తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని జమ్మికుంట పట్టణ ప్రజలు గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



ధర్మసాగర్ జూన్ 6(తెలంగాణ పత్రిక):శుక్రవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా మల్లకు పల్లి గ్రామానికి చెందిన అర్హులైన 20 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ గ్రామ కార్యదర్శి అనుపమ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మలక్పల్లి గ్రామ కార్యదర్శి అనుపమ మాట్లాడుతూ పేదలైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరపాక ఏలీయా మాజీ ఎంపీటీసీ బీం రెడ్డి కరుణాకర్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు మునిగేలా అశోక్ మంద ఆరోగ్యం గిన్నారపు లత కాంగ్రెసు నాయకులు టి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమశక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ కాంగ్రెసు పార్టీ నాయకులు దాసరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూభారతిని సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ బి సత్యప్రసాద్



మల్లాపూర్ జూన్ 06 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని సాతరం ఓ బ్లాపూర్ లో జరిగిన రెవెన్యూ సదస్సులో జగిత్యాల్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గారు పాల్గొన్నారు మల్లాపూర్ మండలం లోని నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో సాతారంలో (32) ఓబులాపూర్ లొ (54) పాల్గొన్నారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఏ చిన్న, భూ సమస్యనైనా రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మిగిలిన అన్ని మండలాల్లో ప్రజల వద్దకే రెవెన్యూ నినాదం'తో సదస్సులు నిర్వహిస్తాం అన్నారు.రెవెన్యూ గ్రామాలకు తహసీల్దార్ కూడిన బృందం వెళ్లి ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, పరిష్కరిస్తుం దన్నారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడుఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సమస్యలు పరిష్కరిస్తారమన్నారు. అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరిస్త మన్నారు. భూ సమస్యలను అధికారులు మానవీయ కోణంలో పరిష్కరిస్తామనిఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యేక దృష్టి సారిస్తమన్నారు.


## అమరవీరుల స్మారకార్థం యుపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

ఊరుకొండ జూన్ 6 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేట ఎంకేజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ అమరవీరుల స్మారకార్థం యుపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి పాల్గొని ఫైనల్ మ్యాచులో మొదటి బహుమతి 10,116/- రూపాయలు అక్బర్ వారియర్ టీమ్ గెలుచుకోవడం జరిగింది.రెండో బహుమతి 5,116/- రూపాయలు ఏఆర్ వారియర్స్ టీమ్ గెలుచుకోవడం జరిగింది,గెలిచిన టీమ్లకు మాజీ మంత్రి జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.బహుమతుల అనంతరం మాట్లాడుతూ క్రీడాల వల్ల మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు.స్నేహపూర్వక వాతావరణం లో అందరూ క్రికెట్ ఆడాలని సూచించారు.మొదటి బహుమతి ప్రదాత మరియు షీల్డ్ దాత ఊర్కొండపేట మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ 10,116/- రూపాయలు,రెండో బహుమతి ప్రదాత కొండ గిరి 5,116/- రూపాయలు. అన్నదానం దాత మో%శీ%డేల్ల శ్రీశైలం.బాల్స్ మరియు కూల్ డ్రింక్స్ దాత బాలుగౌడ్ ,మల్లేష్ వీళ్ళందరు ఇలాగే యువతను క్రిడలాలలో ప్రోత్సహిచాలని రాష్ట్ర మాజీ మంత్రి జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి అభినందించారు ఆర్గనైజర్లు ,శివ గౌడ్, ఎండి అక్బర్,చందు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు,మాజీ ప్రజప్రతినిధులు, కార్యకర్తలు, సిఎల్ఆర్ అభిమానులు, ఊర్కొండపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, క్రికెట్ క్రీడాకారులు,అభిమానులు,తదితరులు పాల్గొనగలరు.

# సిందూర్ ఐక్యతా స్వరాలు, విరుద్ధ వాదాలు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 06జూన్ ( తెలంగాణ పత్రిక) భారత జాతీయవాది అసదుద్దీన్ ఒవైసీ! మితవాద రాజకీయ శ్రేణులు ఇప్పుడు ఆయన్ను ఆ విధంగా గౌరవిస్తున్నాయి. హిందుత్వవాదుల నుంచి ఒవైసీకి ఆ ఆదరణ లభించేందుకు భయానక పహల్గాం ఉగ్రదాడి, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా 87 గంటలపాటు భారత్ సైనిక చర్య అవసరమయ్యాయి భారత జాతీయవాది అసదుద్దీన్ ఒవైసీ! మితవాద రాజకీయ శ్రేణులు ఇప్పుడు ఆయన్ను ఆ విధంగా గౌరవిస్తున్నాయి. హిందుత్వవాదుల నుంచి ఒవైసీకి ఆ ఆదరణ లభించేందుకు భయానక పహల్గాం ఉగ్రదాడి, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా 87 గంటలపాటు భారత్ సైనిక చర్య అవసరమయ్యాయి. ఒవైసీ రాజకీయాలు 'జాతి%–%వ్యతిరేక' మైనవిగా భారతీయ జనతా పార్టీ చాలా సంవత్సరాలుగా నిందిస్తోంది. ఆయన తన విలక్షణ మత అస్తిత్వాన్ని తాను నిత్యం ధరించే షేర్వాణీతో చాటుతున్నారు. భారతీయ ముస్లింలు భిన్నమైనవారు, అన్యులు అనే మనోవైఖరి, సైద్ధాంతిక విశ్వాసంతో వ్యవహరించే వారి రాజకీయాలు ఒవైసీని ఒక 'శత్రువు'గా పరిగణించాయి. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద ఘాతుకాలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ వేదికలపై భారత్ వాదనను ఘంటాపథంగా వినిపిస్తున్న అదే అసదుద్దీన్ ఒవైసీని 'దేశభక్తుడు'గా హిందుత్వ వర్గాలు నేడు కొనియాడుతున్నాయి. స్ఫుటంగా మాట్లాడే హైదరాబాద్ ఎంపీ రాజకీయాలు నిజానికి మారలేదు: గతంలో ఆయన చాలాసార్లు పాకిస్థాన్‌ను, 'ద్వి జాతి' సిద్ధాంతాన్ని తీవ్రంగా విమర్శించారు. బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించే ముస్లిం నాయకుడుగా ప్రఖ్యాతుడైన ఒవైసీని ముస్లింల సంకీర్ణ ప్రయోజనాల వకాల్తాదారుగా ముద్రవేయడం చాలా తేలిక. అయితే ఇప్పుడు పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ వాదనను ప్రపంచానికి వినిపించడాన్ని ఆయన మౌలిక రాజకీయ వైఖరులలో వచ్చిన మార్పుగా కాకుండా పహల్గాం అనంతర రాజకీయ వాతావరణానికి అనుగుణ్యమైనదిగా భావించాలి. మరి ఈ రాజకీయ పరిస్థితులు ఇంట (స్వదేశం) విభజనలు, మితిమీరిన పక్షపాతంతో కొనసాగుతుండగా బయట (విదేశాలు) సమైక్యత, ఏకాభిప్రాయం ప్రాతిపదికన ఉన్నాయి. హోం మంత్రి అమిత్ షా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో చేసిన వ్యాఖ్యలను పరిశీలించండి. ఆపరేషన్ సిందూర్‌పై మమతా బెనర్జీ ప్రభుత్వం 'ఓటుబ్యాంకు రాజకీయాలు' చేస్తోందని ఆయన ఆరోపించారు. పాకిస్థాన్‌తో మోదీ ప్రభుత్వ 'యుద్ధాన్ని' చాలా ఇతర పార్టీల వలే తృణమూల్ కాంగ్రెస్ కూడా సమర్థిస్తోంది. కోల్‌కతాలో బీజేపీ కార్యకర్తల సమావేశంలో అమిత్ షా ప్రసంగిస్తుండగా ఆ పార్టీ ఎంపీ అభిషేక్ బెనర్జీ అఖిలపక్ష ప్రతినిధి బృందం సభ్యుడుగా తూర్పు ఆసియాలో పాకిస్థాన్ సైనిక రాజ్యంపై మాటల పిడుగులు వర్షిస్తున్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఒక ఏడాదిలో జరగనున్న నేపథ్యంలో మమత సర్కార్‌పై అమిత్ షా విమర్శనాత్మక వ్యాఖ్యలు రాబోయే ఎన్నికలకు సమర శంఖాన్ని పూరించడమేనని కచ్చితంగా చెప్పవచ్చు. అవిశ్రాంత రాజకీయవేత్త అయిన అమిత్ షా ప్రచార కార్యక్రమాలలో పాల్గొనేటప్పుడు హోం మంత్రికి తక్కువ, బీజేపీ కార్యకర్తకు ఎక్కువగాను వ్యవహరిస్తుంటారు.

ప్రధాన జాతీయ ప్రతిపక్షమైన కాంగ్రెస్‌లో గందరగోళ పరిస్థితులనూ చూడండి. పహల్గాం ఘటన సంభవించిన వెన్వెంటనే దేశ ప్రయోజనాలను పరిరక్షించేందుకు మోదీ ప్రభుత్వం చేపట్టే ఏ చర్యకు అయినా 'సంపూర్ణ మద్దతు'నిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. తిరువనంతపురం నుంచి నాలుగుసార్లు ఎన్నికైన పార్టీ ఎంపీ శశి థరూర్ ఆపరేషన్ సిందూర్‌ను బలపరిచిన వెంటనే స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆయన్ను బీజేపీ 'అగ్రగామి ప్రతినిధి' అని ఆక్షేపించారు. అసాధారణ వాక్పటిమ ఉన్న థరూర్ అమెరికాను సందర్శించిన మరో అఖిలపక్ష ప్రతినిధి బృందం నాయకుడుగా వ్యవహరించారు. పాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు భారత్‌ను తానే ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వైట్ హౌజ్‌లోను, విదేశీ పర్యటనల్లోనూ పదే పదే చేస్తున్న వాదనలను వాషింగ్టన్‌లో శశిథరూర్ ఖండిస్తున్న సమయంలోనే భోపాల్‌లో కాంగ్రెస్ ర్యాలీలో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ అమెరికా ఒత్తిడికి నరేంద్ర మోదీ లొంగిపోయి, కాల్పుల విరమణకు అంగీకరించినట్టు ఆరోపించారు. పార్టీ అగ్రనేతల పరస్పర విరుద్ధ ప్రకటనలు కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్ర అయోమయాన్ని సృష్టించాయి. పాలకపక్షం బీజేపీ వైనాన్ని చూద్దాం. ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించినప్పుడు కాంగ్రెస్‌ను అధిక్షేపిస్తూ, ముంబైపై ఉగ్రదాడుల సందర్భంలో దేశ ప్రజలను రక్షించడంలో మన్మోహన్‌సింగ్ విఫలమయ్యారని, ఆయన ఒక 'బలహీన' ప్రధానమంత్రి అని అపహాస్యం చేస్తున్న వీడియో నొకదాన్ని బీజేపీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ విడుదల చేసింది. వాచాలుడైన ఆ పార్టీ ఎంపీ నిశికాంత్ దూబే అఖిలపక్ష ప్రతినిధి బృందం సభ్యుడుగా విదేశాల్లో పర్యటిస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ నాటినుంచీ 'భారత్ ప్రయోజనాలను విక్రయించారని' ఆరోపిస్తూ కటువైన ట్వీట్‌లు పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఒక 'గద్దర్' (దేశ ద్రోహి) అని రాహుల్‌గాంధీ ఒక 'పాకిస్థానీ ఏజెంట్' అని దుయ్యబడుతూ బీజేపీ మీడియా విభాగం పదే పదే కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా విమర్శనాస్త్రాలు సంధించింది. విదేశాలలో మాతృభూమి తరపున దీక్షాదక్షతలతో వాదిస్తూ స్వదేశంలో ఐకమత్యాన్ని నిమజ్జనం చేసి, మర్యాద, ఔచిత్యం లేకుండా పరస్పర విరుద్ధ వాదనలతో పెట్రేగిపోతున్న రాజకీయ వాతావరణాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఈ వ్యవహారంలో ప్రధాన వ్యక్తులు అయిన ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడే ఈ అసంబద్ధ రాజకీయాలకు కీలక కారకులు. వారిదే ప్రథమ బాధ్యత, సందేహం లేదు. పరస్పర గౌరవాన్ని ఇచ్చిపుచ్చుకోవడం మరచిపోయి, ప్రధాని మోదీ, ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పరస్పరం పూర్తి తృణీకార భావంతో ప్రవర్తిస్తున్నారు. గాంధీ కుటుంబాన్ని కించపరిచేందుకు ప్రధానమంత్రి ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోవడం లేదు. తరచు ముతక భాషలో దూషిస్తున్నారు. మోదీ పట్ల కాంగ్రెస్ నాయకుడు అంతకంటే తీవ్ర తిరస్కార భావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రధానమంత్రి పదవినధిష్టించేందుకు మోదీ అనర్హుడనే భావన రాహుల్ మాటల్లో స్పష్టంగా ద్యోతకమవుతోంది. అగ్రనాయకులు ఇంత అనాగరికంగా వ్యవహరిస్తున్నప్పుడు వారి అనుయాయులు భిన్నంగా ఎలా ప్రవర్తిస్తారు? భారత ప్రజాస్వామ్య సంస్థాగత దృఢత్వం క్షీణించడం రెండో కారణం. ఫలితంగా కనీసమాత్రంగా నైనా ప్రజాస్వామిక జవాబుదారీతనం మృగ్యమై పోతోంది. పార్లమెంటునే తీసుకోండి. గత దశాబ్దంలో ఈ మహోన్నత సంస్థను ఒక నోటీస్ బోర్డ్‌గా అధికారపక్షం కుదించివేయలేదూ? ప్రభుత్వ ప్రతినిధులు కీలక అంశాలపై ప్రతిపక్ష సభ్యులతో అర్థవంతమైన చర్చలు జరుపుతున్నారా? ఎవరినీ సంప్రదించకుండా పార్లమెంటులో బిల్లులు ప్రవేశపెట్టడం, వాటిపై చర్చ దాదాపుగా లేకుండానే ఆమోదించడం జరుగుతోంది. వివాదాస్పద అంశాలను ప్రస్తావించేందుకు అనుమతించరు. చైనా చొరబాట్లపై చర్చకు నోటీస్ ఇస్తే వెన్వెంటనే తిరస్కరించారు. ఆపరేషన్ సిందూర్‌పై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తే ప్రధానమంత్రి దానికి గైర్హాజరయ్యారు. పహల్గాం అనంతర పరిస్థితులపై పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న అభ్యర్థనను ఆమోదించేందుకు ప్రభుత్వం ససేమిరా అంటోంది. చర్చను నిరాకరిస్తే ప్రజాస్వామ్యం ఎలా బలపడుతుంది? మీడియా నిర్వహిస్తోన్న పాత్ర మూడో కారణం. పలు మీడియా సంస్థలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులను నిశితంగా పరీక్షించి తీరాలి. ప్రభుత్వానికి లౌడ్ స్పీకర్‌గా మారి, ప్రతిపక్షాలను నిరంతరం నిర్దయగా ప్రశ్నిస్తుంటే జాతీయ అంశాలపై సంభాషణ సమరీతి అవకాశాలతో సంయమనంతో, నిష్పాక్షికంగా జరగడం సాధ్యమేనా? ఆపరేషన్ సిందూర్‌పై ప్రభుత్వాన్ని ఇబ్బందికరమైన ప్రశ్నలు అడగడానికి మీడియా ప్రయత్నించనే లేదు. ప్రయత్నించకపోగా ప్రభుత్వ ప్రచారాన్ని విపులీకరించడమే తన విధ్యుక్తధర్మంగా భావించింది. మరి యుద్ధం తొలి దశలో మన వాయుసేనకు నష్టాలు వాటిల్లాయన్న వాస్తవాన్ని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ తొలుత దేశ ప్రజలకు చెప్పకుండానే సింగపూర్‌లో విదేశీ మీడియా ప్రతినిధుల ఎదుట అంగీకరించడంలో ఆశ్చర్యమేముంది? దేశీయ మీడియా విశ్వసనీయతను కోల్పోవడం సమాచార శూన్యతను సృష్టిస్తోంది. ఈ పరిణామం ప్రజాప్రయోజనాల పరిరక్షణకు దోహదం చేయదు. జాతీయ భద్రతకు సంబంధించిన వాస్తవాలను తెలుసుకోవడం ప్రజల హక్కు. వారికి తప్పుడు సమాచారమివ్వడం క్షమించరాని నేరం. తరచు కలహశీలంగా పరిణమిస్తూ ప్రజల ఉమ్మడి సమస్యల పరిష్కారంపై ఏకాభిప్రాయం కొరవడేలా చేస్తున్న




మన రాజకీయాల సరళికి ఒక ప్రధాన కారణం సామాజిక మాధ్యమాల ప్రమాదకర ప్రభావమే. నియమ నిబంధనలు, అడ్డూ అదుపూ లేని ఈ అధునాతన భావ ప్రసార వేదికలు అబద్ధాల వెల్లువకు, దుర్భాషల దాడులకు ఆలంబనగా వర్ధిల్లుతున్నాయి. బహిరంగ చర్చల్లో సావధానత, సభ్యత కనీసమాత్రంగానైనా ఉండేందుకు శ్రద్ధ చూపని సోషల్ మీడియా ప్రజాభిప్రాయాన్ని ప్రబలంగా ప్రభావితం చేస్తున్న కాలంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ప్రప్రథమంగా చోటుచేసుకున్న యుద్ధమే ఆపరేషన్ సిందూర్. ఎలాంటి ఆంక్షలు లేని ఈ ప్రభావదాయక సామాజిక మాధ్యమాలు తీవ్ర స్వరాలు, దురుసు అభిప్రాయాలే అందరినీ ఆకట్టుకునేలా చేస్తుండగా సంయమన స్వరాలు భిన్న భావ రీతులు అంతకంతకూ ప్రాముఖ్యం కోల్పోతున్నాయి. బిగ్గరగా అరచుకోవడం, పరస్పరం తిట్టుకోవడమే పరమప్రమాణంగా చర్చలు జరుగుతున్నాయి. సంచలనశీలతే ఆమోద యోగ్యమైనప్పుడు వివేకశీల, అర్థవంతమైన చర్చలు ఎవరు కోరుకుంటారు? వర్తమాన భారత రాజకీయాలు నిష్పాక్షికత కంటే పక్షపాతానికి ప్రాధాన్యమిస్తున్న మీడియా ధోరణులకు అనుగుణంగా నడుస్తున్నాయి. మరి మన రాజకీయాలలో అర్థవంతమైన సంవాదాలకు ఆస్కారం క్రమేపీ తగ్గిపోతుండడంలో ఆశ్చర్యమేముంది? ఆపరేషన్ సిందూర్ మన నాయ కులను అన్య దేశాలలోని ఆరోగ్యకరమైన వాతావరణంలో ఏకం చేసి ఉండవచ్చుగాని స్వదేశంలో మనం ఎప్పటి మాదిరిగానే ఐక్యత లేకుండా పరస్పరం ఘర్షించుకుంటూ వ్యతిరేక సమూహాలుగా ఉండిపోతున్నాం. ఎంత బాధాకరం!

**(వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్)**

## 50 సంవత్సరాల మోరిని

# కబ్జా చేసిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు

### -అధికారుల ముందు చెప్పేందుకు భయపడుతున్న గ్రామస్తులు-

### మురికి నీరు బయటకు వెళ్లకపోవడంతో వృద్ధి చెందుతున్న దోమలు



కామారెడ్డి , జూన్ 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి) : కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామలో 50 సంవత్సరాలుగా ఉన్న మోరి స్థలాన్ని బిజెపి, కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసినట్లు బాధితుడు జనగామ గ్రామానికి చెందిన డాకూరి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఇంటి నెంబర్ 4 – 73 గల ఇంటి నుండి వృధా నీరు వర్షపు నీరు వెళ్లడానికి మోరీ కోసం గజం వెడల్పు, 65 గజాల పొడవుతో కొనుగోలు చేసిన స్థలాన్ని బిజెపి గ్రామ డాకూరి అమ్రేష్ తో పాటు కాంగ్రెస్ నాయకుడు, ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజులు కబ్జా చేసి, ఇట్టి స్థలం కి ఇంక్వైరీ కి వచ్చిన ప్రభుత్వ అధికారుల ముందు ఇతరులు మాట్లాడకుండా అన్ని తానే అంటూ పాత రాజు మాట్లాడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ బిజెపి గ్రామ అధ్యక్షుడైన డాకూరి అమ్రేష్ కుటుంబ సభ్యులతో మోహన్ కుటుంబ సభ్యులను పై దాడి చేసినట్లు బాధితుడు మోహన్ పేర్కొంటున్నారు. ఈ స్థలాన్ని అమ్మినట్లుగా స్థల యజమాని కుమారుడైన మద్దూరీ కిష్టారెడ్డి చెబుతున్నప్పటికీ అతని పేరు మీద లేని స్థలాన్ని అతను ఎలా అమ్ముతాడని తిరకాసు పెడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడు. 35 సంవత్సరాల క్రితం ఏ గ్రామంలోనైనా కొద్ది స్థలాన్ని కొంటె సాదా బైనామాల ద్వారానే కొనుగోలు అమ్మకాలు జరిగేవనీ, నేటికీ గ్రామాలలో పురాతన ఇండ్లు గ్రామపంచాయతీ ఆన్లైన్ రికార్డులో లేవు, సాధారపై నామాలపై కొనుగోలు చేసిన చాలా ఓపెన్ స్థలాలు ఇండ్లు ఉన్నాయనీ, వాటిని ఎవరు ఆక్రమించాలి అని బాధితుడు పేర్కొంటున్నాడు. నేను నా మోర్ గురించి ఫిర్యాదు చేస్తే ఊరు మొత్తంలో మోరీలు ఉన్నాయని ఈ మోరి కిలోమీటర్ వరకు ఉందని జనగామ గ్రామ మాజీ సర్పంచ్, ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు చెబుతూ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కబ్జా చేసిన వారిని పక్కన ఉంచుకొని విచారణ చేస్తే అతని ముందు గ్రామస్తులు నిజాన్ని చెప్పకపోవడంతో అదే నిజమని బిబిపేట ఎంపీ ఓ నమ్మి తన ఇంటిలో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్న అధికారులు పట్టించుకోక తనకు తన కుటుంబ సభ్యులకు ఎక్కడ డెంగ్యూ, మలేరియా తోందోనని భయాందోళనలకు గురి అవుతున్నానని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నాను అన్నారు.

## జనంసాక్షి ఎడిటర్ పై అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి - జర్నలిస్టులు

గద్వాల్ తెలంగాణ పత్రికజూన్,06అలంపూర్ నియోజకవర్గంలో పచ్చని పొలాలను విధ్వంసం చేస్తూ కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు తిరగబడిన పోరాటంలో చెలరేగిన హింసకు బాధ్యుడిగా జనం సాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్ పై కేసు పెట్టడాన్ని బాధ్యతా యుతమైన పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపించి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని జిల్లా ఐడిఓసి కార్యాలయం లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు కు వినతి పత్రం అందజేసిన జోగులాంబ గద్వాల్ జిల్లా జర్నలిస్టులు.నల్లన్న,మల్లికార్జున్ గౌడ్, ముకుందరావు,నెమలి కంటి విజయ్,



సురేష్,లోకేష్,హరి ప్రసాద్ గౌడ్, తీర్థ చారి,వెంకటేష్ గౌడ్, ఉప్పేరు రాఘవ గౌడ్,బలరాం,కాశపోగు జాన్,రాజు,తిరుమలేష్,సుదర్శన్ గౌడ్, శ్రీను,ఆనంద్ తదితరులు విలేకరులు పాల్గొన్నారు.

## 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ

# సేవా సుపరిపాలన సంకల్ప సమావేశం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్,06)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో నేడు బోయినిపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఆర్ఎంపీ భవన్లో " 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ సేవా సుపరిపాలన సంకల్పంతో సహకారం అనే మండల కార్యశాల నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ మాజీ ఎంపీపీ వాసాల రమేష్, రావడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చి 11 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,గడిచిన 11 సంవత్సరాల కాలంలో మోడీ, ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు పేదలకు చేకూరేలా చేశారని, దేశ రక్షణ రంగంలో గాని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశాన్ని ఎంతో ప్రగతి పథంలో నడిపించిన నాయకుడిగా పేరుగాంచారు. ప్రపంచంలోనే దేశాన్ని అత్యున్నత స్థానంలో నిలపగలిగిన మహానేతగా నిలిచారని, వీటిలో భాగంగానే మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరసయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి , మండల మాజీ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, అమెరి శెట్టి గంగయ్య, కిరణ్ రాజూరి , జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి , శరత్, గంగాధర్ చారి, కొండం శ్రీనివాస్ రెడ్డి, అన్నేమల్ల మోహన్ బాబు, పాలోజు రాజేంద్రప్రసాద్, బొంగోని వినయ్, చిలువేని రమేష్ , రాచర్ల రాజేశం, నవీన్, సాయికుమార్ ,సుంకపాక ప్రభు,సారంపల్లి రాజు ,కిరణ్ నాగరాజు, ధర్మేంద్ర, ప్రశాంత్, చరణ్, శ్రీశాంత్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న 79 మంది

## హెూంగార్డులకు కౌన్సిలింగ్ ద్వారా పారదర్శక బదిలీలు

### జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్

కామారెడ్డి , జూన్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాపోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కామారెడ్డి జిల్లాలో మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఒకే పోలీస్ స్టేషన్ లేదా వివిధ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులకు బదిలీలు చేయడం జరిగిందన్నారు. సంబంధిత హెూంగార్డుల విల్లింగ్ స్టేషన్లు వారి సీనియారిటీని, ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, కౌన్సిలింగ్ పద్ధతిలో పారదర్శకంగా బదిలీలు నిర్వహించినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హెూంగార్డులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధత, నిజాయితీ ఉండాలని స్పష్టం చేశారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా, స్వయంగా ఆఫీసులో వచ్చి తనను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక్కరి తప్పు మొత్తం శాఖపై ప్రభావం చూపుతుందని గుర్తు చేశారు. అందువల్ల హెూంగార్డులు




జాగ్రత్తగా, నీతి మరియు నిజాయితీతో విధులు నిర్వహించి, ప్రజలకు మంచి సేవలు అందించాలని పేర్కొన్నారు. హెూంగార్డులను ఎంప్టీ సెక్షన్, జనరల్ డ్యూటీ, బ్లూ కోట్స్, ట్రాఫిక్ వంటి విభాగాల్లో నియమించామని, వారు తమ కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పీ సూచించారు. తమ కొత్త నియామక ప్రాంతాల్లో హెూంగార్డులు మరింత నిబద్ధతతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, ఆర్ఐ లు నవీన్ కుమార్, కృష్ణ మరియు హెూంగార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు పెద్దపీట

# సన్న బియ్యం పంపిణీ హర్షణీయం

### జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి, జూన్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'ఉచిత సన్న బియ్యం పథకం' ప్రారంభించి ప్రజాపాలన లో పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట పడటమే కాకుండా, పేదలకు సన్నబియ్యం అందుతోందన్నారు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే ఒక్కో పథకాన్ని అమలు చేస్తు రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమం దిశగా అడుగులు వేస్తోందన్నారు 2025 ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు ఉచితంగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారనిపేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని అన్నారు ప్రజాపాలన లో కుటుంబంలో ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తూ పేద ప్రజల కడుపు నింపుతొందన్నారు ఉచిత సన్నబియ్యం పంపిణీ పేద ప్రజలకు ఉపశమనం కలిగించే పథకంగా నిలుస్తోందని పేదల ఆత్మగౌరవానికి ఈ పథకం ప్రతీకగా నిలవడమే కాకుండా పేదలకు పెద్దపీట వేసిందనడానికి ఇదే నిదర్శనమన్నారు గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ నూతనంగా రేషన్ కార్డులు మంజూరుమూడు నెలల రేషన్ ఉచిత సన్న బియ్యం ఒకేసారి జూన్ నెలలో అందించడం పట్ల సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు



## ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

# జోగినపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 06)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ రావు పుట్టినరోజు సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మొక్కలు నాటిన రవీందర్ రావు,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి రవీందర్ రావు దంపతులు కరీంనగర్ లోని వారి నివాసంలో మొక్కలు నాటి అనంతరం హనుమాన్ ఆలయంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోయినిపల్లి మండలం తడగొండలోని పోశమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు అనంతరం హరిత ప్రేమికులు జోగినపల్లి సంతోష్ కుమార్, చేపట్టిన హరిత హారం లో బాగంగా మొక్కలు నాటారు. మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ దంపతులు , బిఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు రవీందర్ రావు ను కలిసి పుష్ప గుచ్చాలు, పూల బొకేలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య , మాజీజెడ్పిటిసి



కొనుకటి లచ్చిరెడ్డి, జిల్లా నాయకులు అనుముల భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ రాములు మాజీ సర్పంచ్ చిందమ్ రమేష్ మాజీ మండల అధ్యక్షులు మల్లేశం మరియు మండల బిఆర్ఎస్ నాయకులు గుంటీ శంకర్, రమేష్ సాగర్ మరియు హరిత సేన సభ్యులు కమల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ దేశాల ముందు భారత్ విశిష్టత గురించి చాటుతున్న మోడీ ప్రభుత్వం



కామారెడ్డి, జూన్ 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రపంచ దేశాల లో భారతదేశం అంటే ఒక మంచి దేశమని క్రమశిక్షణ గల ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు తీసుకొస్తున్న నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలు ఎన్నో నిరుపేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల మనలను ప్రభుత్వం పొందుతోంది అని కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల బిజెపి అధ్యక్షులు సంతోష్ రెడ్డి అన్నారు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా నరేంద్ర మోడీ భారత ప్రధానిగా 11 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు మాట్లాడుతూ మోడీ చేసిన సంస్కరణలు ఆర్టికల్ 370,ట్రిపుల్ తలాక్,అయోధ్య రామ మందిరం,గరీబ్ కళ్యాణ్ అన్నయోజన,ఆపరేషన్ సింధూర్,అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో జపాన్ ను వెనక్కినెట్టి నాలుగో స్థానంలో భారత్ ను నిలబెట్టడం గురించి ప్రతీ గ్రామంలో విస్తృత ప్రచారం చేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంతోష్ రెడ్డి ,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గంగారెడ్డి ,ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్ రావు హెూటల్ శ్రీను ,జిల్లా నాయకులు,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

## పెళ్లి విందు పెట్టలేదని ప్రాణం తీసుకుండ్రు ?!

# గిరిజన కుటుంబ పెద్దను వేధించిన పెద్దలు !

**కానుకగా 20000 ఇచ్చిన ఒప్పుకొని గ్రామస్తులు- మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారిన విందులు!- అర్ధరాత్రి విందు ఇచ్చారా! విషమిచ్చారా! చచ్చిండు... భార్య-పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం ?**





అశ్వరావుపేట జూన్ 6 (తెలంగాణ పత్రిక):పెళ్లి నూరేళ్ల పంట అటువంటి కార్యక్రమాన్ని నిర్వహించాలంటే సామాన్యులకు కత్తి మీద సాన లాగే ఉంది ప్రస్తుతం పరిస్థితులు ఇక గిరిజనుల కుటుంబాలు సైతం హంగామా ఆర్భాటాలకు తక్కువేం కాదంటూ విందు ఏర్పాట్లు చేయడంలో తమకు తామే సాటి అన్నట్లుగా ఉంది. ఇటువంటి కార్యక్రమం భారమైనప్పటికీ పెళ్లి జరిపించుకునే కుటుంబంలో ఇరువురులు సైతం గ్రామలకీ విందు( బంతి, భోజన కార్యక్రమం) నిర్వహించాల్సిందే! ఇటువంటి కార్యక్రమం తరతరాలుగా క్రమం తప్పకుండా జరిపించాల్సిందే ఇటు కుటుంబ సభ్యులు ఆనందం చుట్టుపక్కల వారిని పిలిచి భోజన కార్యక్రమాలు నిర్వహిస్తే ఆ కుటుంబం పచ్చని సంసారం నిచ్చు తోరణం లాగా ఉంటదని మన సాంప్రదాయం ప్రస్తుత పరిస్థితుల్లో విందు కార్యక్రమం పేను భారం మారింది.ఇటువంటి సందర్భం పెళ్లి ఇంటికి సంబంధించిన పేదలు ఖర్చు భరాయించలేక ఆలస్యం అయినట్లయితే ఊరు పెద్దలు పెట్టే మానసిక ఇబ్బందులకు కుటుంబ సభ్యులు సైతం ఆత్మహత్యలకు పాల్పడే సందర్భాలు కూడా కనిపిస్తున్నాయి. ఇటువంటి సంఘటన అశ్వారావుపేట మండలంలోని కోయిరంగాపురం పంచాయతీలో ఒడ్డు రంగాపురం గ్రామంలో ఒక వధువు తండ్రిని గ్రామ పెద్దలు భోజనం పెట్టలేదని మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తే చివరకు ప్రాణాలను సైతం తీసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని కోహి రంగాపురం పంచాయతీ లోని ఒడ్డురంగాపురం గ్రామంలో జల్లి గంగమ్మ భర్త నరసయ్య( లేటు) తమ కుమార్తె వివాహం చేయడం జరిగింది. అట్టి సందర్భంలో గంగమ్మ మరియు మరణించిన భర్త విందు కార్యక్రమాన్ని నిర్వహించలేకపోవడంతో అట్టి గ్రామానికి చెందిన కొడివి గోవిందరావు, కొడిమి శీను, పూనం గోవిందరావు, పూనం సత్యనారాయణ, కణితి రాజు, సోడం వెంకటేశ్వరరావు, ఆసి ప్రసాదు. గ్రామ పెద్దలు వివాహం జరిగిన కుటుంబ సభ్యులను విందు కార్యక్రమాలు నిర్వహించాలని ఒత్తిడి చేయటంతో జల్లి గంగమ్మ మరియు భర్త కలిసి గ్రామ పెద్దలకు విందు ఏర్పాట్లు చేయలేమని అందుకుగాను సుమారు 20 వేల రూపాయలను అందిస్తామని ముట్ట చెప్పినప్పటికీ సశే మీరా అంటూ మరల వేధించటం మొదలుపెట్టడం జరిగిందని గత నెల 27వ తారీకు రాత్రి 9. గంటల సమయం నందు తన భర్తను గ్రామస్తులు పిలిపించడం జరిగిందని తదుపరి రాత్రి 11 గంటల సమయానికి ఇంటికి వచ్చి వాంతులు చేసుకోవడంతో నా భర్త నరసయ్యను ప్రశ్నించగా స్పృహతప్పి పడిపోవడం జరిగిందని తదుపరి ప్రభుత్వ వాహనమైన 108 సర్వీస్ నందు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించినప్పటికీ ఫలితం లేకపోవడంతో కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించాలని సూచించడం తదుపరి అక్కడ నుండి వరంగల్ తరలించాలంటూ సూచనలు ఇవ్వడంతో చేసేదేం లేక ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించిన సందర్భంలో 30వ తారీకు ఉదయం 11 గంటలకు మరణించడం జరిగిందని మృతుడు నరసయ్య భార్య జల్లి గంగమ్మ మీడియా ముఖంగా తెలపడం జరిగింది. విందుకోసం నా భర్త ప్రాణాలను నిలువున గ్రామస్తులు తీశారని పెళ్లి వేడుకలు జరుపుకొని అప్పుల్లో ఉండగా గ్రామ పెద్దలు విందు ఏర్పాట్లు చేయాలని మనిషి ప్రాణాలను తీసుకునేంతవరకు మానసికంగా చిత్రం గురిచేసారని 27వ తారీకు రాత్రి మద్యం తాగించారా! లేక విషము తాగించారా! అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఇటువంటి విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేకుండా పోతుందని భార్య గంగమ్మ మీడియా ముఖంగా తెలపడం జరిగింది. అంతేకాకుండా నా భర్త దాన సంస్కారాలకి గ్రామ పెద్దలు సైతం సహకరించలేదని మృతుడిని వైకుంఠధామకు తరలించే సందర్భంలో ఏ ఒక్కరు కూడా వచ్చి సహకారాలు అందించిన దాఖలాలు లేవంటూ బోరును వెలిపించారు. ఇటువంటి సందర్భంలో కేవలం కుటుంబ సభ్యులు మాత్రమే ఖననం చేసిన పరిస్థితి ఏర్పడిందని ఇటువంటి దారుణానికి ఊరు పెద్దలు కంకణం కట్టుకోవడం దురదృష్టకరంగా ఉందని అంతేకాకుండా నిరుపేద కుటుంబాల్లో జరుపుకునే విందు కార్యక్రమంలో ఒకటైన పెళ్లి రోజు సామాన్య కుటుంబాల్లో పెనుబారంగా మారుతున్నాయని ఇటువంటి వాటిని ఏర్పాట్లు చేయలేక కొందరు ప్రాణాలు సైతం వదిలే యటం దురదృష్టకరంగా ఉందని నా భర్తను వేధించిన గ్రామ పెద్దలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

# చిన్నారుల కళ్ళలో ఆనందమే లక్ష్యం

**- 2 వందల మంది రక్తదానం చేయడం హర్షణీయం- పుట్టినరోజు పిలుపుతో వందల మంది రక్తం ఇవ్వడం గర్వకారణం- ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు- శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 6):– తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కళ్ళలో ఆనందాన్ని చూడటమే లక్ష్యంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు "శ్రీ బాలాజీ ఎస్టేట్స్" అధినేత వాత్సవాయి రవి అభిప్రాయపడ్డారు. రవి జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. "సంకల్ప" స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో చేపట్టిన ఈ శిబిరంలో 2 వందల మంది శ్రీ బాలాజీ ఎస్టేట్స్ మార్కెటింగ్ సిబ్బంది, ఉద్యోగులు, అభిమానులు తరలి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఇచ్చిన ఒకే ఒక్క పిలుపును అందుకుని వందలాది మంది రక్తదానం చేయడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. ఇది హర్షించదగిన పరిణామమన్నారు. తలసేమియా వ్యాధితో ఎంతో మంది చిన్నారులు నిత్యం నెత్తుటి యుద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. బాల్యంలోనే పసిపిల్లలు బలిపీఠం ఎక్కకూడదని సంకల్పంతోనే ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.అలాంటి పిల్లలకు రక్తం ఇచ్చి కాపాడటం మనందరి కర్తవ్యంగా భావించాలని తెలిపారు. అందుకే తన జన్మదిన వేడుకల్లో ఆడంబరాలకు బదులుగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని భావించినట్లు స్పష్టం చేశారు. "సంకల్ప" స్వచ్ఛంద సంస్థ సహకారంతో చేపట్టిన ఈ రక్తదాన శిబిరానికి వందలాదిగా తరలిరావడం శుభ పరిణామం అన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా తల సేమియా పిల్లలకు రక్తం ఎక్కించడంతో పాటు మెడిసిన్స్ అవసరం కూడా అధికంగా ఉంటుందని బావించి శ్రీ బాలాజీ ఫౌండేషన్ తరఫున 2 లక్షల రూపాయలు విరాళంగా చెక్కు రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అనంతరం వత్సవాయి రవి జన్మదినాన్ని పురస్కరించుకొని





వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రేణుక రవి, కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, ప్రధాన కార్యాలయం ఇన్ చార్జ్ పోగుల రవికుమార్, సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అనిత, రవి కుమార్, డాక్టర్ నారాయణ మూర్తి, కార్యాలయం సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది, సంకల్ప ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పక్కదారి పడుతున్న గృహ అవసర సిలిండర్లు

**- డొమెస్టిక్ తో కమర్షియల్ దందా - హెూటల్లు, రెస్టారెంట్ ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో వినియోగం- కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు గ్రామాలలో ఇదే తీరు - తనిఖీలను మరచిన సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్**

కామారెడ్డి, జూన్ 06,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా లో డొమెస్టిక్ సిలిండర్ల దందా కమర్షియల్ గా సాగుతోంది. గృహ అవసరాలకు వినియోగించే (డొమెస్టిక్) సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు యదేచ్ఛగా పక్కదారి పడుతున్నాయి. ఈ వ్యాపారం ప్రధానంగా కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు దోమకొండ, బీబీపేట్, భిక్కనూరు, రామారెడ్డి ,మాచారెడ్డి, రాజంపేట మండల కేంద్రాల్లో కూడా జోరుగా నడుస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా హెూటల్లో, రెస్టారెంట్ ,ఫాస్ట్ ఫుడ్, టీ పాయింట్, టిఫిన్ సెంటర్లలో ఇంటి సిలిండర్లు దొంగ చాటున వినియోగిస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి గండిపడుతున్నడంతో పాటు కొంతమంది ఏజెన్సీదారులకు తెరచాటున ఇదొక వ్యాపారం గా మారి పోయింది. అయితే డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా నిరంతరంగా తనిఖీలు చేయాల్సిన సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇటీవల కాలంలో తనిఖీలు చేయడం మానేశారు. ఎప్పుడో ఒకసారి తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. హెూటల్లు ,టీ పాయింట్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఇతర వ్యాపారాలకు కమర్షియల్ సెంటర్లు మాత్రమే వినియోగించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి అయితే చాలా మటుకు ఆ నిబంధనలో పాటించడం లేదు ఎందుకంటే 19 కిలోలు గల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం దాదాపు రూ.2100 వరకు ఉంది. అదే గృహ అవసరాలకు వినియోగించే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 14.6 కిలోలు ఉండి దాని విలువ దాదాపు రూ.978 వరకు ఉంది. ఈ లెక్కన కమర్షియల్ సిలిండర్ కు వెచ్చించే డబ్బులతో రెండు డొమెస్టిక్ సిలిండర్లు కొనుగోలు చేయవచ్చు గ్యాస్ కూడా ఎక్కువగా వస్తుంది దీంతో హెూటల్లో, టీ పాయింట్, హెూటల్లు ,రెస్టారెంట్ కేంద్రాల నిర్వాహకులు ఇది తప్పని తెలిసిన డొమెస్టిక్ గ్యాస్ ను వినియోగించడానికి వక్రమార్గాన్ని ఆచరిస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీలను మచ్చిగా చేసుకొని డొమెస్టిక్ సిలిండర్లను సబ్సిడీ లేకుండా కొనుగోలు



చేస్తున్నారు. ఇటు గ్యాస్ ఏజెన్సీలకు కూడా ఒక సిలిండర్ పై రూ. 200 వరకు లాభం రావడంతో మూడు పూలు ఆరు కాయలుగా మారింది. ఇటు సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఏజెన్సీ లతో మిలాఖత్ అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే వీరి డొమెస్టిక్ దందా జోరుగా సాగుతుందన్నట్లు తెలుస్తోంది. కామరెడ్డి నియోజవర్గం అంతట హెూటల్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు, టిఫిన్ సెంటర్లు ఇతర వ్యాపారాలు వందల సంఖ్యలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కమర్షియల్ సిలిండర్లు హెూటల్లో సామర్థ్యం ఆధారంగా వారం 1 నుంచి 2 మరియు కొన్నింటిలో నెలకు 5 వరకు వినియోగం అవుతున్నాయి. ఒక కమర్షియల్ సిలిండర్ పై వెళ్లదీయడం సాధ్యం కాని పని ఈ సందర్భంగా డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్నారు కార్లు ఇతర వాహనాల్లో కూడా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు ఎక్కిస్తున్నారు ఇలా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లు పక్కదారి పడుతున్న అధికారులు మాత్రం 'మామూలు'గానే తీసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను

# మట్టు పెట్టడం సబబు కాదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పద్మ

కామారెడ్డి, జూన్ 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుపశ్య పద్మ హాజరై మాట్లాడుతూ. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వము కగారి పేరుతో మావోయిస్టు పార్టీ కేంద్రకం కమిటీ కార్యదర్శి కంబాల కేశవరావు మరియు చర్చల ప్రతినిధి సుధాకర్లను అనేకమంది మావోస్తులను చంపడం సరైనది కాదని వారిని చర్చలకు జరిపి సమస్య పరిష్కరించాలని ప్రజాస్వామ్య వ్యవస్థ లో చంపే హక్కు ఎవరికీ లేదని చర్చించకుండా చర్చలు జరుపుకుండా అమెరికా సామ్రాజవాద విధానాలను మనదేశంలో కొనసాగిస్తున్నారని అలాగే అడవిలో ఉన్న ఖనిజ సంపద రంగురాళ్లు ఇతర సంపదను అంబానీ ఆదానిలకు అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టారని అక్కడున్న ఆదివాసులను వేలాది గ్రామాలను ఖాళీ చేపిస్తే కగార్ పేరుతో అమాయకులైన గిరిజనులను మహిళల పైన అత్యాచారాలు జరిపి ఎన్కౌంటర్ల పేరుతో బిజెపి ప్రభుత్వం పూకుంటుందని ఆమె అన్నారు అదేవిధంగా దేశంలో సామ్రాజ్యవాద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాన్ని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని భారతదేశానికి ట్రంపు ప్రధానిగా పనిచేస్తున్నారని అమాయకులైనటువంటి నిరుపేద ప్రజలపై తుపాకుల రాజ్యం కొనసాగుతుందని మావోయిజం కమ్యూనిజం లేని నిజం మార్క్సిజన్ అంతరించిందని అనడం సరైనది కాదని మావోయిజం లేని నిజం మార్క్సిజం ఎప్పటికీ అంతరించదని ఇప్పటికీ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని ముందుకు నడుస్తుందని పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని ఇప్పటికైనా కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఉన్న పార్టీలు స్పందించి పార్టీతో చర్చలు జరపాలని ఈ సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కారం అవుతుందని కానీ నరేంద్ర మోడీ అమిత్ షా అమెరికా సామ్రాజ్యవాద విధానాలను కొనసాగిస్తున్నారని ఒక దిక్కు బిజెపి ఆర్ఎస్ఎస్ దేశంలో వసున్మాదం ప్రచారం తగ్గడం వల్ల ప్రజల చూపులు మార్చడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి మత





సంస్థలు హిందూ ముస్లిం క్రైస్తవులు మధ్య మత సమస్యలు తీసుకువచ్చి దేశంలో నిత్యావసర వస్తువులు పెరుగుతున్న యువతకు గత పది సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ప్రతి వ్యక్తి అకౌంట్లో 14 15 లక్షలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కోట్ల లక్షల రూపాయల సంపదలను దేశం నుండి 14 మంది మార్వాడి గుజరాత్ బిజెపి నాయకులు దేశం విడిచి పారిపోయారని వారిని ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వము పట్టుకోలేదని అదేవిధంగా జంకాశ్మీర్లో ఉగ్రవాదులు దాడి చేస్తే ఉగ్రవాదాన్ని నిర్ణయిస్తానని ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేదని వారిపై దాడి చేయకుండా అమాయకులైన మావోయిస్టు పార్టీ పైన ప్రాణాలతో పట్టుకొని చంపడం జరుగుతుందని రాజ్యాంగబద్ధంగా ఈ హక్కు బిజీ ప్రభుత్వానికి ఎవరిచ్చారు అని ఆమె అన్నారు ఇప్పటికైనా దేశంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించకుండా యువత సమస్యలు ప్రజల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే భవిష్యత్తులో జరగబోయే ఆందోళనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు. సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్ సిపిఐ జిల్లా నాయకురాలు రాజమణి జిల్లా నాయకులు శంకర్ దేవయ్య ఈశ్వర్ మల్లేష్ హనుమాన్లు ప్రవీణ్ నరేష్ శివప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఒక్కరోజే 500 దరఖాస్తులు

### రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్న తహసిల్దార్ ముద్దసాని రమేష్ ..

చిగురుమామిడి,జూన్ 6(తెలంగాణ పత్రిక): చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని రైతు వేదికలో రెండవ రోజు శుక్రవారం ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో శుక్రవారం ఒక్కరోజు రికార్డ్ స్థాయిలో 500 దరఖాస్తులు రావడం జరిగింది తహసిల్దార్ ముద్దసాని రమేష్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని,భూమి యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తుందని తాసిల్దార్ పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకున్న సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని తెలిపారు.ఇందుర్తి రెవెన్యూ పరిధిలోని గాగిరెడ్డిపల్లె, ఓగులాపూర్,గునుకులపల్లె గ్రామాల్లోని భూ సమస్యలు ఎక్కువ ఉండడంతో రైతుల నుండి మొదటి రోజు 277దరఖాస్తులు రెండవ రోజు రికార్డ్ స్థాయిలో 500 దరఖాస్తులు రెండు రోజులు మొత్తం కలిపి 777



దరఖాస్తులు స్వీకరించినట్లు తహసిల్దార్ రమేష్ వివరించారు. ఈ ఇందుర్తి రెవెన్యూ గ్రామంలో రెండు రోజులపాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ స్వరూప రాణి, ఆర్ఐ,తారా దేవి,రెవిన్యూ ఉద్యోగులు అనిల్ ప్రవీణ్ సతీష్ శ్వేత అనిత లక్ష్మణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 6 కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామంలో భూభారతి చట్టం అవగాహన మరియు అప్లికేషన్ స్వీకరించబడ్డాయి ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు డిప్యూట్ తాసిల్దార్ శ్రీనివాస్ సార్ ,సీనియర్ అసిస్టెంట్ గారుమరియు వీఆర్ఏలు వీఆర్ఓ ఈ కార్యక్రమంలో పాల్గొని ఇప్ప పెల్లి గ్రామ రైతుల అప్లికేషన్ తీసుకొని భూభారత్ ద్వారా అప్లికేషన్ స్వీకరించబడ్డాయి జిల్లా బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షుడు యాగాండ్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ 20 నుండి 30 సంవత్సరాల నుండి కబ్జా అయినా భూములను భూభారతి ద్వారా తిరిగి భూ యజమాని తీసుకునే అవకాశం దీనిద్వారా తీరింది అని మరియు ఈ భూ భారతి చట్టని కాంగ్రెస్ తీసుకువచ్చి చాలా మంచి పని చేసింది అని కొనియాడారు భూ భారతి ద్వారా చాలా మంది కష్టాలు తీరుతాయి రైతుల ఆశలు ఎన్నో ఏళ్ల కింద భూముల పట్టాలు తారుమారాయి గోసబడుతున్న రైతుల ఆశలు ఈ భూమాత చట్టం ద్వారా అన్న భూమి ఉన్నవారికి అక్రమ పట్టాలైన వారికి సరిచేసి ఎవరికి చెందవలసిన పట్టాలు వారికి ఇవ్వగలరని రెవెన్యూ అధికారులకు మొర పెట్టడం జరిగింది ఈ భూభారత్ చట్టం దేశంలోనే నెంబర్ వన్ కానీ కార్యచరణలను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలి

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలి...

## - ఈ విద్యా సంవత్సరం నుండి నవోదయ విద్యాలయం ప్రారంభం- బడిబాట గ్రామ సభలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 06 జూన్( తెలంగాణ పత్రిక): పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేర్పించి వారికి బంగారు భవిష్యత్తును కల్పించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అనవసరంగా డబ్బులు ఖర్చు చేసి విద్యను కొనుక్కోవలసిన అవసరం తల్లిదండ్రులకు లేదని సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లను చేర్పించి వాటిని బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత వైద్య పరీక్షలు, అత్యున్నత విద్యార్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం కరకగూడెంలోని జవహర్ నవోదయ విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, వేరువేరు ప్రదేశాల నుండి ఈ విద్యాలయానికి విద్యార్థులు ప్రవేశం పొందుతారు కావున వారిని కూడా మన సొంత పిల్లల్లాగానే ఆదరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, నవోదయ విద్యాలయం ద్వారా దేశంలోనే అత్యంత నాణ్యమైన విద్యను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులోకి రావడం మన జిల్లా అదృష్టమని కలెక్టర్ అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటు జరుగుతున్న పనులను పరిశీలించి, జూన్ 12 నాటికల్లా అన్ని రకాల పనులు పూర్తిచేసి పాఠశాల ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కరకగూడెం తాసిల్దార్,జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ నాగరాజు శేఖర్, కరకగూడెం మండల విద్యాధికారి మంజుల, విద్యాశాఖ ఇంజనీరింగ్ డీఈ, ఏఈ, మండల సమాఖ్య సభ్యులు మరియు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ధర్మసాగర్ లో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం





ధర్మసాగర్ జూన్ 6 ( తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామంలోని 10 సెంటర్ల అంగన్వాడి ఉపాధ్యాయులు స్వయం సహాయక బృందాల బాధ్యులు పాల్గొన్నారు. ధర్మసాగర్ గ్రామంలోని అన్ని వార్డులలో గల బడి ఈడు పిల్లలను గుర్తించి రెండున్నర సంవత్సరాల నుండి ఐదేళ్ల లోపు పిల్లలని వారి ఇంటి సమీపాన గల అంగన్వాడి కేంద్రంలో ఐదు నుండి తొమ్మిది సంవత్సరాల పిల్లల్ని వారి ఇంటి దగ్గరలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 10 నుండి 15 సంవత్సరాల పిల్లల్ని వారి ఇంటికి దగ్గరలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు గ్రామ విద్యాభిమానుల సహకారంతో పాఠశాల ఉపాధ్యాయుడు అంగన్వాడీ టీచర్లు ఇంటింటి సర్వే నిర్వహించి బడిబయట పిల్లల్ని గుర్తించి గ్రామంలోని అన్ని అంగన్వాడి సెంటర్లలో ప్రాథమిక పాఠశాలలో ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని అలాగే 15 సంవత్సరాల పై చిలుకు ఉన్న డ్రాప్ అవుట్ పిల్లల్ని మండల కేంద్రంలోని ఓపెన్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్చి చదువుకునేలా ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్య పెరిగేలా వారి సర్వతో ముఖాభివృద్ధికి వారి గుణాత్మక విద్యకు ఉపాధ్యాయులు వినూత్న బోధనా పద్ధతులతో ఎప్పటికప్పుడు తమ బోధనా పటిమను పెంపొందించుకోవాలని అన్నారు.

# ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సక్సెస్ సాధించిన కీర్తి మెడికల్స్ 25వ బ్రాంచ్ ప్రారంభం



కరీంనగర్ టౌన్, జూన్ 6(తెలంగాణ పత్రిక):ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సక్సెస్ సాధించిన కీర్తి మెడికల్స్ తమ 25వ బ్రాంచ్ ను కరీంనగర్ లో శుక్రవారం ఉదయం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్, సూడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఐఎమ్ఏ ప్రెసిడెంట్ ఎనమల నరేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కటింగ్ చేసారు. అనంతరం కీర్తి మెడికల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి అతిథులకు పుష్ప గుచ్చం తో స్వాగతం పలికి వారికీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలకు కీర్తి మెడికల్స్ 24 గంటలు సర్వీస్ అందుబాటులో ఉంటుందన్నారు. 30 వేల రకాల మెడిసిన్స్ కీర్తి మెడికల్స్ లో ఉన్నాయన్నారు. ప్రముఖ కంపెనీల మెడిసిన్స్ హోల్సెల్ ధరలలో అందుబాటులో ఉండడంసంతోషకారమన్నారు. జనరల్ మెడిసిన్స్, బేబీ కేర్, సర్జికల్ కు సంబందించిన మెడిసిన్స్ లు అన్ని కీర్తి మెడికల్స్ లో లభిస్తాయిన్నారు. ఇలాంటి అద్భుతమైన అవకాశన్ని కరీంనగర్ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కీర్తి మెడికల్స్ మేనేజ్మెంట్, సిబ్బంది తో పాటు నగర వాసులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

## ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జబ్బర్ నాయక్



కామారెడ్డి ,జూన్ 6 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అఖిలాభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఏఐఎస్డిఎస్ విద్యార్థి సంఘం యొక్క రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను ఈనెల 9 10 తేదీల్లో హైదరాబాద్ మియాపూర్ కేంద్రంగా జరగబోతున్నాయని వీటిని విజయవంతం చేయాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా శిక్షణ తరగతులు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు%ఎ% పోరాడు సాధించు అనే నినాదంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక విద్యార్థి ఉద్యమాల నిర్మిస్తున్నది రాష్ట్రవ్యాప్త విద్యార్థి పోరాటాల్లో భాగంగానే అన్ని జిల్లాల్లో బలమైన నిర్మాణం చేసుకుని దిశగా ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయని విచక్షణ తరగతుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం పైన చూపుతున్న సవతి తల్లి ప్రేమను కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్య అందించాలని అలాగే నూతన జాతీయ విద్యా విధానం మీద దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తూ శాస్త్రీయ విద్యా విధానం కావాలని ప్రైవేటు యూనివర్సిటీ బిల్లులకు వ్యతిరేకంగా మరియు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థను రద్దుచేసి కామన్ని స్కూల్ విద్యా విధానం అనేక పోరాటాలు చేసిందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ నిధులు 7800 కోట్ల బకాయి గత మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనవదేనా చెందుతున్నారని ఆయన మండిపడ్డారు ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ లను విడుదల చేయాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యాసంస్థల ప్రారంభంలోనూ సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్లో మౌలిక సదువులు సదుపాయాలు కల్పిస్తూ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది కొరతను భర్తీ చేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని ఈ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల్లో ఎజెండా అంశాలుగా చేర్చి వీటిపైన చర్చ జరిపి జిల్లాల్లో బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించడానికి కార్యచరణ రూపొందించుకొని విద్య వ్యవస్థను గాడిద పెట్టేందుకు రాజు లేని సమరసిలా పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఫయాజ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు జిల్లా నాయకులు కిరణ్ స్వామి రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక రాయికోడ్ మండల యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి



రాయికోడ్ జూన్06 తెలంగాణ పత్రిక ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి మరియు ఎంపీడీవో షరీఫ్ అన్నారు శుక్రవారం రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును. భూమి పూజ చేశారు అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు మాట్లాడుతూ రాయికోడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారురాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు మంజూరైన లబ్ధిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారనీ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదనీ ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లబ్ధిదారులు అందరు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలని పిలుపునీచ్చారు లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం డబులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని వాపోయారు. మళ్లీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో నేడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో సొంత ఇల్లు ఉందన్న సంతృప్తి కలుగుతోందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మున్నూరు సిద్ధన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ ప్రెసిడెంట్ రాజు విష్ణు రెడ్డి కరీం సాబ్ ఆసిఫ్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా చేగుంట మండల్ జూన్ 6 (తెలంగాణ పత్రిక): చేగుంట మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య , ప్రభుత్వ పాఠశాలల లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యను అందిస్తున్నారని, ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇప్పుడు అన్ని రంగాలలోఉన్నారు అని, పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు పై తరగతులలో చేరాలని వారు అన్నారు, మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ మాట్లాడుతూ నేను ఒకటవ తరగతి నుంచి పి హెచ్ డి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివానని, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, ఎంపీడీఓ చెన్నారెడ్డి, ఏపీఎం లక్ష్మీ నరసమ్మ, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, శ్రీనివాస్, యాదగిరి, కవిత,వెంకటేష్, రేఖ, రాధా, శారదా, రఘుపతి, సుధాకర్ రెడ్డి, సురేందర్,రాజేశ్వర్, మనోహర్, రమాదేవి, భవాని,సరస్వతి,శ్రీవాణి, సిద్దిరాములు, ఉమా,అంగన్ వాడి టీచర్లు ఉపాధ్యాయులు స్వర్ణ లత,రేణుక, రాణీ, సుగుణ, పద్మ, వాణి, సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ శతాబ్ది ఉత్సవాలు



కామారెడ్డి, జూన్ 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు యోగ అవగాహన సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ విక్టర్ , టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి , టిజివోస్ జిల్లా కార్యదర్శి సాయిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ముఖ్యమైన అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "నిత్యజీవితంలో యోగాన్ని భాగంగా చేసుకోవాలి. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత కోసం యోగ సాధన తప్పనిసరి. ప్రస్తుతం కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలి, అలాగే వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యాంశంగా, "ఆయుర్ చైతన్యం ఆయుర్వేద మరియు పంచకర్మ వైద్యశాల" ప్రొప్రైటర్ డాక్టర్ చైతన్య సురేష్ గారి సహకారంతో యోగ శిక్షకులు యోగ సాధకులకు ప్రత్యేకంగా రూపొందించిన స్పాన్సర్డ్ టీ షర్ట్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: టీఎన్జీవో సహాధ్యక్షులు చక్రధర్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ గణేష్,సంయుక్త కార్యదర్శి నరసింహులు ,జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, ఆయుష్ వైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. దేవయ్య, డా. విజయ, డా. చైతన్య, డా. నసీం సుల్తానా,ఆయుష్ పారామెడికల్ సిబ్బంది శ్రీనివాస్, మహమ్మద్ బైగు, కిషోర్,యోగ శిక్షకులు, ఇతర శాఖల అధికారులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలి...

## - ఈ విద్యా సంవత్సరం నుండి నవోదయ విద్యాలయం ప్రారంభం..- బడిబాట గ్రామ సభలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 6 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేర్పించి వారికి బంగారు భవిష్యత్తును కల్పించడం మనందరి బాధ్యత అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అనవసరంగా డబ్బులు ఖర్చు చేసి విద్యను కొనుక్కోవలసిన అవసరం లేదని తల్లిదండ్రులకు సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లను చేర్పించి వాటిని బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత వైద్య పరీక్షలు, అత్యున్నత విద్యార్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం కరకగూడెంలోని జవహర్ నవోదయ విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, వేరువేరు ప్రదేశాల నుండి ఈ విద్యాలయానికి విద్యార్థులు ప్రవేశం పొందుతారు కావున వారిని కూడా మన సొంత పిల్లల్లాగానే ఆదరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, నవోదయ విద్యాలయం ద్వారా దేశంలోనే అత్యంత నాణ్యమైన విద్యను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులోకి రావడం మన జిల్లా అదృష్టమని కలెక్టర్ అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటు జరుగుతున్న పనులను పరిశీలించి, జూన్ 12 నాటికల్లా అన్ని రకాల పనులు పూర్తిచేసి పాఠశాల ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కరకగూడెం తాసిల్దార్,జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ నాగరాజు శేఖర్, కరకగూడెం మండల విద్యాధికారి మంజుల, విద్యాశాఖ ఇంజనీరింగ్ డీఈ, ఏఈ, మండల సమాఖ్య సభ్యులు మరియు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భద్రాద్రి సీత రామచంద్రస్వామిని దర్శించుకున్న

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



కొత్తగూడెం ఆర్ సి జూన్ 6 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు..... శ్రీమతి,తోట దేవి ప్రసన్న. ఆధ్వర్యంలో భద్రాచల పట్టణం లో మహిళా టీంతో సీతా రామచంద్ర స్వామి దర్శనం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి పేర్లు టౌన్ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి జిల్లా కార్యదర్శి పి సరిత భద్రాచలం నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షురాలు గంగా భారతి కట్ట కళ్యాణి తుమ్మల రాణి జిల్లా కార్యదర్శి బోడ దివ్య పినపాక నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి బూర్గంపహాడ్ మండల అధ్యక్షురాలు భూక్య సుగుణ మణుగూరు మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య జిల్లా కార్యదర్శి పొదిలి జ్యోతి అశ్వరావుపేట నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షురాలు బూరుగుపల్లి పద్మశ్రీ అశ్వరావుపేట నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షరాలు సున్నం లక్ష్మి ములకలపల్లి మండల అధ్యక్షురాలు గుర్రం జయసుధ దమ్మపేట మండల అధ్యక్షురాలు బచ్చల పార్వతి దొడ్డి హైమావతి మద్దేటి జయ శెట్టి జయమ్మ తదితర మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు

## కొమరం భీమ్ కి నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ శుక్రవారం జోడేఘాట్ లోని ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ముందుగా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ , ఎఎస్పీ చిత్తరంజన్ లను ఆదివాసీ పెద్దలు పూల మొక్కలు అందించి, తలపాగా చుట్టి ఘన స్వాగతం పలికారు. ఆదివాసి నాయకులు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఆతర్వాత కొమురం భీమ్ మ్యూజియాన్ని సందర్శించి , గిరిజన ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. అత్యంత మారుమూల గిరిజన ప్రజలకు కూడా పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తామని అక్కడి పటేల్స్ తో అన్నారు. అనంతరం ఆదివాసీ పెద్దలు ఎస్పీ ని సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ ఏ.ఎస్.పి చిత్తరంజన్ ఐపిఎస్, వాంకిడి సీఐ సత్యనారాయణ, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, కేరమేరి ఎస్.ఐ మధుకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీ ను కలిసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):ఆసిఫాబాద్ జిల్లా నూతన ఎస్పీ గా గురువారం బాధ్యతలు చేపట్టిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ ను ఎమ్మెల్యే కోవ లక్ష్మి బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎస్పీ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం - రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ సుజాత




గజ్వేల్ ప్రతినిధి, జూన్ 07, (తెలంగాణ పత్రిక): భూ సమస్యలను పరిష్కరించడానికే భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చినట్టు కుకునూరుపల్లి తహసీల్దార్ సుజాత అన్నారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలంలోని ముద్దాపూర్ గ్రామంలో భూ భారతి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుజాత మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా చూడటం కోసమే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తామని ఆమె అన్నారు. దరఖాస్తు లో వచ్చిన భూ సమస్యల అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు, రైతులు అవగాహనా సదస్సులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఆర్ఐ సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన మట్టా దయానంద్



సత్తుపల్లి, జూన్ 06 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణం, వెంగళరావు నగర్ లోని 10,11, వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు శంకుస్థాపన, కాంగ్రెస్ పార్టీ జెండా ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ప్రజా శ్రామికుడు, అభివృద్ధి ప్రదాత, పేదోళ్ల ఆపద్బాంధవుడు, మనసున్న మహారాజు, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు..

## కాఫెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టేకుల శ్రీరాములు చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సాయం

వాజేడు తెలంగాణ పత్రిక. వాజేడు మండల కేంద్రంలో రాంపురం గ్రామంలో రాత్రి సుమారు 9 గంటలకు టేకుల శ్రీరాములు 62 సంవత్సరములు హఠాత్తుగా మరణించడం జరిగింది చనిపోయిన విషయం తెలుసుకొని ఆయా గ్రామాలు కాఫెడు సంస్థలో యానీమేటర్ కి పని చేస్తున్న కే ప్రసాదు కాపేడు స్వేచ్ఛను సంస్థ ఆధ్వర్యంలో కొంత ఖర్చుల నిమిత్తము హార్దిక సహాయం చేయడం జరిగింది.



## నిత్య యోగసాధన వల్ల ఎన్నో ఉపయోగాలు

మెదక్ జిల్లా చేగుంట మండల్ జూన్ 6 (తెలంగాణ పత్రిక)ఇబ్రహీంపూర్ లో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు చేగుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగా,ప్రాణాయామం చేయించడం జరిగిందని ఆయుష్ యోగా కోచ్ రాజా నాయక్ తెలిపారు.నెల రోజుల శిక్షణలో భాగంగా ఈ రోజు ఇబ్రహీంపూర్ గ్రామంలో యోగా,ప్రాణాయామం మరియు వాటిని ప్రతి రోజూ ఆచరించడం వాళ్ళ మానవ శరీరానికి కలిగే ఉపయోగాలు తెలియచేయడం జరిగిందన్నారు.వాటిలో ముఖ్యంగా ప్రతి రోజు యోగను ఆచరించడం వల్ల మానవ శరీరంలోని 600 కండరాలు,202 ఎముకలు,72 వేల నాడులతో పాటు శరీరంలోని ముఖ్యమైన అవయాలైన గుండె,మెదడు,కాలేయం, ఊపిరితిత్తులు, కిడ్నీలు,అన్నవాహిక,ప్రేగుల తో పాటు అన్ని అవయవాలు మెరుగుపడి ఆరోగ్యంగా ఉంటారని,ప్రాణాయామం వలన ముఖవర్చస్సు తో పాటు ఏకాగ్రత పెరిగి నిత్య యవ్వనంగా ఉంటారని తెలిపారు.ప్రతి రోజూ యోగా చేయడం వలన షుగర్,రక్తపోటు,గుండె జబ్బులు,ఆస్తమా,మెదడుకు సంబంధించిన వ్యాధులతో పాటు ప్రతి వ్యాధిని నియంత్రించ వచ్చని తెలిపారు.యోగా,ప్రాణాయామం వలన రోగులు మందులు వాడవలసి అవసరం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో







యోగా కోచ్ నాగభూషణం శ్రీనివాస్ యాదయ్య నరసింహులు మల్లేశం బాలరాజు ప్రవీణ్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు వెంటనే పూర్తి స్థాయి అక్రిడియేషన్ కార్డులను జారీ చేయ్యాలి

### టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య-రాష్ట్ర కార్యదర్శి ఇ.చంద్రశేఖర్,నాయకులు రఘు,జగదీష్, ప్రభాకర్



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ జూన్ 06 తెలంగాణ పత్రిక :రాష్ట్రంలోని జర్నలిస్టులకు వెంటనే పూర్తి స్థాయి అక్రిడియేషన్ కార్డులను జారీ చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ మేరకు శుక్రవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, కార్యదర్శి ఇ. చంద్రశేఖర్, నాయకులు రఘు,జగదీష్, ప్రభాకర్ తదితరులు సచివాలయం లో సమాచార శాఖ కమీషనర్ హరీష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.అక్రిడియేషన్ కార్డులపై స్టిక్కర్ విధానానికి స్వస్తి చెప్పాలని కోరారు.జర్నలిస్టుల సమస్యలను చర్చించడానికి వీలుగా జర్నలిస్టుల తో ఓ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో చేపడుతున్న జర్నలిస్టుల శిక్షణా తరగతులను ఐజేయు వాళ్ళకే కాకుండా జర్నలిస్టుల అందరికీ వర్తింప చేయాలని కోరారు.జర్నలిస్టుల సమస్యలపై రానున్న కాలంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య పేర్కొన్నారు..

## జోగులాంబ హాల్ట్ ను సందర్శించి బీజేపీ బృదం

### దేశం లో రైల్వే శరవేగంగా అభివృద్ధి చెందుతుంది రామచంద్రారెడ్డి

ఉండవెల్లి/తక్కశిల తెలంగాణ పత్రికజూన్, 06జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం తక్కశిల గ్రామంలో నరేంద్ర మోడీ 11ఏళ్ల పాలనలో అభివృద్ధి విజయాలపై భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పిడుగు వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి తర్వాత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి విశేషంగా వృద్ధి చెందిందని, బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆర్థిక, సామాజిక, సాంకేతిక విభాగాలు రెట్టింపు స్థాయిలో దూసుకెళ్తూ, దేశ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని, వీటికి సంబంధించిన పథకాల గురించి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు తెలిజేయాలని మండల నాయకులకు సూచించారు. అన్ని బూతుల్లో ప్రధాన కూడళ్లలో చర్చలు, రచ్చబండల దగ్గర పథకాలపై అవగాహన కల్పించాలని వారికి దిశా నిర్దేశం చేశారు అనంతరంజోగులాంబ రైల్వే హాల్ట్‌ను సందర్శించి వారు మాట్లాడుతూ దేశం లో రైల్వే శరవేగంగా అభివృద్ధి జరుగుతుంది అని రైల్వే డబ్లింగ్, విద్యుతీకరణ, వందేభారత్,నూతన రైల్వే మార్గాలు,



దేశం లో ఉన్న రైల్వేస్టేషన్స్ ఆధునికణ,ఉదాహరణకు మనరాష్ట్రలోఉన్న సికింద్రాబాద్, చర్ల పల్లి లాంటి స్టేషన్స్ అంతర్జాతీయ విమానాశ్రయం దిటుగా ఆధునికరణ అయినది అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ 2023. ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్ గోపాల్, నాగేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ శర్మ, ఉపేందర్,గోపి, సుంకన్న, రాజేశ్వర్ రెడ్డి,చందు, రాఘవేంద్ర,సూరి, రంగస్వామి తదితరులు పాలుగోన్నారు

## బీఆర్ఎస్ నాయకులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా కు దిగిన ఎమ్మెల్యే

### - ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు డిమాండ్ - కలెక్టరేట్ వద్ద ఉధృతం- ఆదివాసీ మహిళ ఎమ్మెల్యే చిన్నచూపు సరికాదు



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక): ప్రోటోకాల్ పాటించని అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎమ్మెల్యే ధర్నా చేపట్టారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల ఇస్తామని సీఎం చెప్పారు. కానీ సంబంధిత అధికారులు ఇండ్ల మంజూరు వివరాలను అడిగితే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తికాలేదని తనకు చెప్పారు. కానీ తనకు కనీసపు సమాచారం ఇవ్వకుండా మరోవైపు ఎలాంటి అర్హత లేని కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇందిరమ్మ లబ్ధిదారుల హక్కులు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాల్ని జిల్లా కలెక్టర్ కు తెలియకుండా జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఆదివాసీ మహిళ ఎమ్మెల్యే నైనా తనపై ఈ విధంగా చిన్నచూపు చూడటం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో తీవ్ర అవకతవకలు జరిగాయని. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా.. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంపిక చేశారని, ఈ విషయం కలెక్టర్ కు తెలిసిన పట్టనట్లు వ్యవహరి స్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ కలెక్టరేట్. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎలాంటి ఎన్నో అభివృద్ధి పనులు సాధించిన తనను ఈ విధంగా అవమానిస్తారా. అంటూ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కలెక్టరేట్ ఎదుట ఉన్న బారికేడ్లను తోసి కలెక్టర్ కార్యాలయం లో వెళ్లెందుకు యత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉధృత కలెక్టరేట్ వద్ద ఉధృత పరిస్థితి నెలకొంది. తర్వాత అక్కడే బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రోటోకాల్ పాటించని ఎంపీడీవో. హౌసింగ్ ఏఈ లతో గ్రామ కార్యదర్శుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన :-ఏఎంసీ చైర్మన్ భాగం

కల్లూరు జూన్ 06(తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మండల పరిధిలోని గోకవరం పంచాయతీ ఎర్రబంజర గ్రామంలో ఇందిరమ్మ కమిటీ నిర్వహించిన ఇళ్ల పట్టాల కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొనడం జరిగింది.ఎంపికైన 15 మంది లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా పట్టాలు అందించగా, ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలోఉన్న బీఆర్ఎస్పార్టీ ప్రభుత్వం నిరుపేదలకు ఒక్కఇల్లు కూడా మంజూరు చేయలేదనీ పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ భువన,మాజీ ఉప సర్పంచ్ గుమ్మడి రామారావు, మాజీ సర్పంచ్ నల్లగట్ల జమలయ్య, మాజీ వార్డ్ మెంబర్ మారుతి కృష్ణ, గుగులోత్ బుడ్డా, గుగులోత్ శ్రీనివాస్, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆళ్లకుంట నరసింహారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్.సి.పి ఎన్డీఏ కూటమి 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకి మద్దిశెట్టికి పిలుపు



సత్తుపల్లి జూన్ 06 (తెలంగాణ పత్రిక)ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ దాదా పవార్, తెలంగాణ రాష్ట్ర ఎన్.సి.పి. అధ్యక్షులు మద్దిశెట్టి సామెలు కి చరవాణి ద్వారా ఆహ్వానం పలికారు. ఈ సంభాషణలో భాగంగా, ఎన్.సి.పి. పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 10న తెలంగాణ రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం అజిత్ దాదా పవార్ మద్దిశెట్టి సామెలు ని ఆదేశించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేలా, పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను వివరిస్తూ కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ఎన్.సి.పి. శాఖ జూన్ 10న 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భారీ ఫ్లెక్సీలతో తోరణాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు బహిరంగ సభలు నిర్వహించడానికి రూపకల్పన చేస్తున్నట్లు త్వరలో కార్యక్రమాల వివరాలు వెల్లడిస్తామని ఎన్సిపి ఎన్ డి ఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు తెలియజేశారు.

## అంకుషాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను కాపాడాలి



హుజురాబాద్ జూన్ 06 (తెలంగాణ పత్రిక): జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో గల సర్వేనెంబర్ 570లో ప్రభుత్వ భూములను కాపాడాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వరులూరి కిషోర్ అన్నారు. జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డికి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో టిడిపి ప్రభుత్వం అప్పటి ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి చెందినటువంటి అందరికీ 180 గజాల చొప్పున ఇవ్వడం జరిగింది, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం అండదండలతో కొంతమంది వ్యక్తులు నాయకులు ఒక మూటగా ఏర్పడి ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారని అదేవిధంగా కొన్ని గుంటలలో అక్రమ కట్టడాలు కడుతున్నారని కావున జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి ప్రభుత్వవో ని కాపాడాలని లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయబడతామన్నారు.

## హుస్నాబాద్ లో నేడు కిసాన్ మేళా

నంగునూరు, జూన్ 6 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం(ఈనెల ఏడవ తేదీన) కిసాన్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి. గీత తెలిపారు. వ్యవసాయ మేళాలో కొత్త వంగడాలు, వ్యవసాయంలో ఆధునికత, వ్యవసాయ అనుబంధ శాఖల గురించి తెలియజేస్తారని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ సంబంధమైన 150 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. రైతులు పెద్ద ఎత్తున హాజరై ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కిసాన్ మేళాకు వెళ్లే రైతులకు ఉచిత బస్ సౌకర్యంతో పాటు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కిసాన్ మేళాకు వెళ్లడానికి ఆసక్తి గల రైతులు శనివారం ఉదయం 7.45 గంటలకు నంగునూరు లోని వివేకానంద విగ్రహ చౌరస్తా వద్దకు రావాలని కోరారు.

## ఆపదలో ఆపన్న హస్తం- టీవిటీ ఫౌండేషన్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 6:సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు.వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేక జయరాజు ఇటీవల హార్ట్ స్ట్రోక్ రావడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.సమాచారం మేరకు టీవిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి బాధితుని పరామర్శించి 10 వేలు రూ....ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అధైర్యపడొద్దు కుటుంబానికి అండగా టి.వి.టీ ఫౌండేషన్ ఉంటుందని అధినేత భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, ఉప సర్పంచ్ కోల సైదులు, మాజీ వార్డ్ నెంబర్ పెరుమాళ్ళ రమేష్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు కోల పెద్ద సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్దిన్నె గ్రామంలో ప్రవర్ధన్ ప్రముఖ కిసాన్ రైతులకు మ్యానువల్ సీడర్ ఉచిత పంపిణీ

వడ్డేపల్లి/కోహ్లీ దిన్నె తెలంగాణ పత్రిక జూన్, 06 జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని కోయిల్దిన్నె గ్రామంలో ప్రవర్ధన్ సీడ్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండిఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రవర్తన ప్రముఖ కిసాన్ రైతు అజీమ్ కు మాన్యువల్ సీడర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవర్ధన్ సీడ్స్ కంపెనీ సేల్స్ మేనేజర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ రైతులకు మిషన్ గురించి వివరిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుడు పొందేందుకు మాన్యువల్ సీడర్ ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయంలో శ్రమను తగ్గిస్తూ సమర్థవంతంగా విత్తనాలు నాటేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. సమస్త నుంచి అందించిన మాన్యువల్ సీడర్ ను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడుల ను సాధించాలని ఆయన తెలిపారు.